

JYOTI DECEMBER 72

సచిత్ర మాస పత్రిక

7 A. శివాజీ స్ట్రీట్

టి. నగర్, మద్రాసు-17.

. ఫోన్ : 442001

విడి ప్రతి వెల :

ఒక రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 10

డిశంబర్ 1972

సంచిక 12

సంస్థాపకులు :

కీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ :

శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

అసోసియేట్ ఎడిటర్:

వ్యాస్‌చంద్

Edited & Published by
V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street, Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, NageswaraRao Road, Madras-17
Associate Editor: Vyaschand



ముఖచిత్రం
మమతా ప్రొడక్షన్స్
"కాలం మారింది"

# తొలిమాట

ఖరమైతోఁచు కుటుంబరక్షణకుఁగాఁ బ్రాల్మాలి చింతన్ నిరం
తర తాళీదళ సంపుట ప్రకర కాంతారంబునందర్థపున్
దెరువాటుల్ దెగికొట్టి తద్జ్ఞపరిషద్విజ్ఞాత చౌర్యక్రియా
విరసుండై కొఱతన్ బడున్‌గుకవి పృథ్వీభృత్సమీపక్షితిన్.

భారమైపోయిన కుటుంబ సంరక్షణార్థం గ్రంథచౌర్యానికి పూని కొనిన కుకవి (దుష్కవి) ని రాజసన్నిధానమున కొఱత వేసెడివారు వెనకటి రోజుల్లో. ఈ విధంగా దొరకకవియొక్క నిజరూపం బయట పడేది. అంతవరకూ ఉన్న గౌరవ మర్యాదలు కోల్పోయేవాడు కుకవి.

పాపం అల్లసాని పెద్దనామాత్యుడులాంటివాడే "మనుచరిత్ర" రచనకు పూనుకొనే ముందు తన కావ్య భాగాలను ఏ కుకవీ దొంగిలించకుండా పీఠికలోనే వారిని గురించి చెప్పుకొని ముందు జాగ్రత్త తీసుకున్నారు. గ్రంథచౌర్యం అనేది అనాదిగా వస్తున్న ఆచారమే! ఈ ఆచారానికి అలవాటుపడ్డ మహా (దొంగ) కవులందరూ వెంటనే పట్టుబడిపోయేవారు. ఆనాడే దొంగకవులు దొరికిపోయేవారంటే నేడు అసంఖ్యాకంగా వున్న పాఠకులకు 'కాపీరైటర్లు' దొరకకమానరు. నాడు ప్రభువులు శిక్షించేవారు. నేటి ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు కనుక శిక్షించే హక్కు ప్రజలకుంది. పెద్దనామాత్యుడులానే ఆధునిక రచయితలుకూడా వారి రచనలకు ముందు ఒక గీతమో, వాక్యమో కాపీరైటర్ల గూర్చి వ్రాసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అక్టోబర్ "జ్యోతి" లో ప్రచురించిన శ్రీ పైడిపాలగారి "చిచ్చు రగిల్చిన చీకటి" కథ శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావుగారి "తల్లీ-పిల్లా" అనే కథకు అచ్చు "కాపీ" గా రూఢి అయింది. చదువు సంస్కారం ఉన్నా గ్రంథచౌర్యం మనకు అలవాటే కాని శ్రీ పైడిపాల గారు "ఉత్తరాలు" శీర్షికలో ప్రచురించిన రచయిత, పాఠకుల ఉత్తరాలకు సంజాయిషీ యిచ్చుకోవలసిందిగా కోరుతున్నాము.

ఒక పత్రికలో ప్రచురించబడిన కథను అదే రచయిత మరో పత్రిక్కి పంపడంకూడా శోచనీయమే! శ్రీ వల్లూరి విజయకుమార్ రచించిన "రామచిలుక" కథ ఈ కోవకు చెందినదే! మాకు బాగా తెలిసి వున్న వ్యక్తికూడా యిలా చేయడం ఆశ్చర్యంగా వుంది.

కాపీరైటర్ల విషయంలోగాని, ఒకే కథ పలుపత్రికల్లో ప్రచురించబడాలనే ఆకాంక్షగల రచయితల విషయంలోగాని సంపాదకులు కొంచం ఉదాసీనత చేసినా పాఠకులు ఊరుకోరు. సంజాయిషీ కోరినప్పుడు యివ్వవలసిన బాధ్యత వారికుండాలి. అది సభ్యత!

# ఉత్తరాలు

ఎడిటర్‌గార్కి—

'నవంబర్' జ్యోతి చాలా ఆకర్షణీయంగా ఉంది. యఱ్ఱంశెట్టిశాయిగారి "హనీమూన్" అయిపోయింది అనగానే చాలా బాధ వేసింది. అలహాబాద్‌లో జరిగే అన్యాయాలను గూర్చి ఉన్నదున్నట్లు రాసారు రచయిత. ఒక్కసారి త్రివేణీ సంగమం చూస్తే మళ్ళీ జన్మలో చూడకూడదనిపిస్తుంది. మేము ఇంత దూరంలో ఉన్నా మీ జ్యోతి చాలా ఆనందాన్నిస్తుంది. కె. రామలక్ష్మిగారి "మూడో మనిషి" ఈ నెల అంత బాగుండలేదు.

—డా॥ మోహనకుమార్ ప్రసాద్,
ఇజాత్ నగర్.

* * *

నవంబర్ మాసపు జ్యోతి ముఖచిత్రం మేము ఊహించిన దానికంటే ఎన్నోరెట్లు ఆకర్షణీయంగా ఉంది. మాకు బాగా నచ్చింది. యిందులో వల్లూరి విజయకుమార్‌గారి 'చలి-చీకటి-అబ్బాయి" కథ చాలా బాగుంది. 'హనీమూన్' కథచదువుతున్నా కొద్దీ ఇంకా చదవాలనిపించేలా ఉంటుంది. ముఖ్యంగా గణేష్‌పాత్రోగారి 'మరో ప్రేమ కథ' సీరియల్ ఈ సంచికకే హైలైట్. సరిక్రొత్త పోకడలతో, చాలా ఆసక్తి దాయకంగా సాగిపోతూంది. యిందుకు రచయితగార్కి మా ధన్యవాదాలు అందించండి. ఆ తర్వాత 'పతిత' మాధవీలతగారి రచన కూడా చదివి సంతోషించాము. యిందులో ప్రతిమాసం యిస్తున్న 'సరాగమాల' పాఠకులకు బాగా ఆకట్టుకుంది. జోక్స్ చాలా ఆనందాన్ని అందిస్తున్నాయి కూడా.

—యాలాల కాశీనాథ్,
వై. సుజాత,
కె. రమాదేవి,
యాదగిరిగుట్ట.

* * *

నవంబర్ నెల జ్యోతి నాకు బాగా నచ్చింది. యఱ్ఱంశెట్టి శాయిగారి పెద్ద కథ అయిపోయినందుకు చాలా బాధ అనిపించింది. చలసానిగారి కబుర్లు నాకు బాగా నచ్చాయి. ఈ నెల కార్టూన్లు అంత బాగాలేవు. ముద్రగడ సూర్యప్రకాశ రావుగారి 'అక్కరకు రావి' కథ చాలా బాగుంది. ఆ కథలో భాస్కరం లాంటి పాత్రలు నిత్యజీవితంలో చాల అరుదుగా ఆణిముత్యాలలా కనిపిస్తుంటాయి. రామలక్ష్మిగారి సీరియల్ రసవత్తరంగా ఉంది. ఇంత చక్కగా పత్రికను అలంకరింపచేస్తున్న మీరు ధన్యులు.

సుందర్రావు
విశాఖపట్నం.

* * *

ఈ నెల జ్యోతిలో పైడిపాలగారి కథ చదివిన తరువాత ఈ లేఖ రాయకుండా ఉండలేకుండా ఉండలేకపోతున్నాను. ప్రముఖ రచయిత కొమ్మూరి వేణుగోపాలరావుగారి కథల సంపుటిలో మొట్టమొదటి కథ "తల్లీ-పిల్లా" దీన్ని డైరెక్టుగా కాపీ చేసి "చీకటి రగిల్చినచిచ్చు" అని అర్థంలేని పేరుతో ప్రముఖ పత్రికలో ప్రచురించుకొన్న పైడిపాలగారి సాహసం మరువరానిది. పైడిపాలగారికి గ్రంధచౌర్యం క్రొత్తకాదు. నిజ జీవితంలో తిండిలేకో, మరేదో లేకో, తస్కరవిద్యకు అవుతవున్నవారు అంతటా వున్నారుకాని సాహిత్యాన్ని కూడా తస్కరించి రచయితలుగా చలామణి అయ్యే పైడిపాలవంటి ప్రబుద్ధులు అరుదనుకుంటాను. ఏమైనా ఈయనకు ఈ బుద్ధి సహజసిద్ధమో లేక అదీ గూడా చౌర్యమో తెలియదుగాని ఈయనలో బాగా నాటుకొంది. పైడిపాలగారి ఈ అనర్థరోగానికి చికిత్సచేసే వైద్యులున్నారోలేదో తెలియదుగాని ఈ రోగం మారి మారి కుష్టుగా అంటే కావ్యాలదాకా పరిణమిస్తుందేమోనని భయంగా ఉంది. ఇటువంటి భావకూన్యలు బ్రతికుండడం (సాహితీలోకంలో) ప్రతీ ఒక్కరికీ హానికరం. అందుచేత పైడిపాలగారి ప్రతీ ఆర్టికల్ పరిశీలించి ప్రచురించమని కోరుతున్నాను. వీళ్ళు పత్రికలక్కూడా చీడపురుగులు వంటి వారే. వీళ్ళ కోసం ప్రత్యేకమైన 'మందు' సాహితీ మేధావులు కనుగొంటే ఆరోగ్యకరంగా ఉంటుంది సాహిత్య వృక్షం.

శి. రా.

పెద్దాపురం.

* * *

మీ అక్టోబరు 'జ్యోతి' లో పైడిపాల అనే ఆయన రాసిన "చిచ్చు రగిల్చిన చీకటి" అనే కథ నా 'తల్లీ-పిల్లా" కథకు కాపీ. అది నా కథల సంపుటాల్లో వచ్చింది. ఇతర భాషల్లోకికూడా అనువదించబడింది. ఇటీవల నవభారత్ వారు ప్రచురించిన నా "కాంతి కిరణాలు" కథల సంపుటిలో వచ్చింది. ఈ సందర్భంలో 'పైడిపాల' అనే రచయితను సంజాయిషీ కోరుతున్నాను. ఈ విషయంలో మీరు action తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

—కొమ్మూరి వేణుగోపాలరావు.

* * *

నవంబర్ జ్యోతిలో "చలి-చీకటి—అబ్బాయి" నవ్వించిందిమరియునచ్చింది. శ్రీ వల్లూరి విజయకుమార్ చాలా చక్కగా వ్రాసినారు. ఈ కథను బట్టి నేగ్రహించింది "చదువుకున్నవానికంటే చాకలే మేలనిపిస్తుంది".

నందే రామమోహనరావు

సామర్లకోట

* * *

ఆగస్టు నెల "జ్యోతి" లో పడిన కథ "రామచిలుక" శ్రీ వల్లూరి విజయకుమార్‌గారు వ్రాసినదే అదే కథ. అనే పేరుతో 71 సం॥ జూలై నెల "సరస" అనే మాసపత్రికలో కూడ పడింది.

ఇలా ఒకమారు రెండు పత్రికలు ప్రచురించడం బాగులేదు. ఈ విషయం గమనించి ఇకముందు ముద్రించిన కథ అనే వెయ్యవద్దని ప్రార్థన.

పాకల సీత

భువనేశ్వర్

* * *

# అందము - ఆకలి

ఎర్రటి పెదవుపై సన్నటి కాటు వికసించింది

చక్కని చెక్కిలి నలుపు పులుముకొంది

జడలోని మల్లెలు ఒకటొకటే రాలిపోయి

దారం మిగిలింది

ప్రేమ లేదు

మనసు లేదు

రాత్రంతా తీయటి మాటలు పలికింది

నుదుటి మీది కుంకుమ నలుగురి ముఖాల పులుముకుంది

ఒకే చీర,

నాలుగు శరీరాలు మార్చింది

ఇష్టంలేని చేతులు

ఎన్నో శరీరాల పెనవేసుకొంది

ఇంతా చేసి

చిక్కు బడితే,


వీపు మీద నాలుగు కొరడా దెబ్బలు చెల్లుమన్నాయ్

ఐతే కానీ—

జీవితం నేలరాలనీ—

ఒక్క దినం ఆకలి తీరింది

—సి. హెచ్. మధు



# మనిషి చేసిన మేలు

(పెద్దకథ)

రచన
బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

పార్వతమ్మ కత్తిపీట ముందేసుకుని కూర తరుగుతూ కూర్చుంది. ఇవాళ లక్ష్మి పట్టిన దినం. బంగాళా దుంపల కూర చెయ్యమని చెప్పివెళ్ళింది. కూర. పులుసూ, కొబ్బరిపచ్చడి, పాయసమూ చెయ్యాలి. ఇవాళతో లక్ష్మికి ఇరవై ఏళ్ళు నిండేయి. లక్ష్మి ఎం ఏ. పాసయి. కాన్వొకేషన్‌కి వెళ్ళినప్పుడు తీసుకున్న ఫోటో గోడకు వేలాడుతోంది. పార్వతమ్మ తలెత్తి ఫొటోవేపు చూసింది. అచ్చు వాళ్ళ నాన్న మొహమే. యిరవై ఏళ్ళక్రితం చనిపోయిన సుందర్రావు మొహం పార్వతమ్మకు సూచాయగా జ్ఞాపకం ఉంది. లక్ష్మి విశాలమైన కళ్లు, చాకుతో చెక్కినట్టుగా వుండే చక్కని ముక్కు చూసినప్పుడు పార్వతమ్మకు ఎప్పుడయినా ఒకసారి సుందర్రావు జ్ఞాపకమొస్తాడు. కాని ఆ జ్ఞాపకం ఆవిడ మనసులో ఒక తృటికాలం మాత్రమే వుండి మాయమవుతుంది. అప్పుడయినా ఆమెకు ఎలాంటి మనోవేదన కలగదు. రెండేళ్ళు కాపరంచేసి చనిపోయిన సుందర్రావుమీద ఆమెకు గాఢమైన మమకారం ఏర్పడలేదు.

సుందర్రావు చచ్చినప్పుడు మాత్రం తానెంతో ఏడ్చింది. రెండురోజులుఅన్నం సయించలేదు. తన్నూ తన ఆర్నెల్ల పాప లక్ష్మినీ దిక్కులేని వాళ్ళను చేసి వెళ్ళిపోయినందుకే అంతగా ఏడ్చిందేమో ననిపించింది పార్వతమ్మకు. ఎందుకంటే పార్వతమ్మ భర్తను సంవత్సరం తిరక్కుండానే మరచిపోకలిగింది. ఔను మరి. బతికున్నవాళ్ళమీద మమకారం పెంచుకోవాలిగాని చనిపోయినవాళ్ళమీద కాదు.


ఈ ఇరవై ఏళ్ళ గతం ఆమె కళ్ళ ముందొక్కసారి మెదలింది. ఆ మెకు జ్ఞాపకమున్నది ఈ యిరవై ఏళ్ళ గతమే. అంతకు ముందుది ఆమె జ్ఞాపకముంచు దలచుకోలేదు. ఈ యిరవై ఏళ్ళ గతం ఎంతో ఫలప్రదమైనదిగా, తృప్తికరమైన దిగా ఆమె జ్ఞాపకముంచుకుంది.

సుందర్రావు చనిపోయిన నాలుగో రోజునే తన అన్న దూరప్రాంతంనుండి వచ్చి పరామర్శించి జరుగుబాటుకి డబ్బు పంపుతానని చెప్పి వెళ్ళిపోయాడు డబ్బు పంపలేదు సరిగదా ఉత్తరం ముక్క కూడా వ్రాయలేదు. ఇంట్లోవున్నబియ్యం ఉప్పూ పప్పూ వీటితో ఒక నెలరోజుల పాటు వండుకుని తిన్నది. తన దిక్కు లేని జీవితం తలచుకుంటే ఆమెకుభయం వేసేది. లక్ష్మిని పెంచి పెద్ద చేయాలి. అదెలా సాధ్యమా అని బెంగతో కుమిలి పోయేది. ఏదైనా పనిచేసుకుని తను బత కాలి. లక్ష్మిని పోషించాలి. మూడవ ఫారం వరకూ చదివిన తన కెవ్వరూ ఉద్యోగమివ్వరు. ఎప్పుడూ యింట్లోంచి బయటకెళ్ళే అలవాటు లేదు. కానివెళ్ళక తప్పదు. ఆ వీధిలోనే ఉన్న ఒక పంతు లుగారింట్లో పాచిపనికి కుదిరింది. వాళ్ళకి వంటచేసిపెట్టేది, గిన్నెలు తోమిపెట్టేది. వాళ్ళిచ్చిన అన్నం తెచ్చుకుని తినేది.

తామంటున్న గదికి అద్దె యెంతో తెలీదు. కాని రెండుమాసాలు గడిచినా ఇంటాయన అద్దెకోసం రాలేదు. ఇంటా యన ఎవరో తనకు తెలియదు. తామం టున్న యిల్లు మూడుగదుల భాగం. ఒక దర్జీపనివాడు అద్దెకు తీసుకున్నాడనీ అతనే ఒక గది వీళ్ళకిచ్చాడనీ సూచాయగా తెలుసు. ముందుగదిలో అతని కుట్టుమి షనూ దుకాణమూ వుండేది. రెండవ గదిలో అతను వండుకుని తిని అక్కడే కుక్కి మంచం మీద పడుకునే వాడు. రాత్రుళ్ళు హార్మోనియం వాయిస్తూ నాటకం రాగాలు పాడేవాడు. ఆ రెండు గదుల తరవాత ఒక నడవ తరవాత తన గది

మొదటి నెల పనిచేశాక పంతులు గారింట్లో పదిరూపాయలు జీతమిచ్చారు.ఆ రోజు తనకెంతో ఆత్మవిశ్వాసం ఏర్ప డింది. ఎంతో సంతోషమేసింది. కాని తను యింటి అద్దె యివ్వాలి. పసిపిల్లకి పాలుకొనాలి, తనకి నూనె సబ్బులు మొద లైన చిల్లర వస్తువులు కావాలి. ఈ పది రూపాయలెందుకు చాలుతాయి. మరో రెండిళ్ళల్లో పని దొరికితే తప్ప జరుగు బాటు కాదు.

ఇంటి అద్దెలేకుండా అక్కడుండడం మర్యాద కాదు. అయిదో ఆరో యిచ్చి మిగిలినది తరవాత యిస్తానని చెబితే ఒప్పు కోక పోతాడా? ఈ దర్జీ పనివాడు చాల మంచివాడిలాగనే కనిపిస్తున్నాడు. సుంద ర్రావు చనిపోయినప్పుడు అతనెంతో సాయం చేశాడు. అతనే ఆ వీదిలోవున్న




బ్రాహ్మణ కుటుంబాల వాళ్ళనందరినీ పిలుచుకొచ్చి అంత్యక్రియలు జరిపించాడు అప్పుడే పంతులుగారి భార్యతో తనకు పరిచయమైంది. ఆవిడా, ఈ దర్జీ ఆయనా లేకపోతే తనగతే మయేదో.

ఆ రోజే తను తొలిసారిగా వీరా స్వామితో మాట్లాడడం. ఆయన వీధి గదిలో బట్టలు కుడుతున్నాడు. నేల మీద ఒక పదేళ్ళ కుర్రవాడు కూర్చుని చొక్కా లకు బొత్తాయిలు కుడుతున్నాడు. ఆ రోజే తను అతన్ని స్పష్టంగా చూసింది. పొడుగ్గా వామన చాయగా వున్నాడు. ముఖం మీద అక్కడక్కడ స్ఫోటకపు మచ్చలున్నప్ప టికీ వికారంగా లేదు. ఆ రోజుల్లో నాట కపు వేషధారులకుండే పెద్దజుత్తు, కాలరు లేని చొక్కా, పైజమా వేసుకున్నాడు. తాను వీధివేపు వెళ్ళి గుండీలు కుట్టే కుర్ర వాడ్ని పిలిచింది.

''గురువుగారూ. పక్కింటి అమ్మగా రెందుకో పిలుస్తున్నారు. వెళ్ళి కనుక్కు రమ్మంటారా?'' అని వీరాస్వామి అను మతికోసం నిలబడ్డాడు వాడు.

''వెళ్ళరా. ఏటి కావాలో అడిగిరా?''

కుర్రవాడు మెట్లమీంచి కిందికి ఒక

దూకు దూకి "ఏం కావాలమ్మగారూ" అన్నాడు.

"ఇవాళ పంతులు గారింట్లో పది రూపాయలు జీతమిచ్చారు. అందులో ఇంటద్దెకింద యిప్పుడో అయిదు రూపాయ లిస్తాను. మిగిలినదెంతో చెబితే తరవాత యిచ్చుకుంటాను. ఈ సంగతి మీ అయ్య గారితో చెప్పు" అన్నాది తను

"ఏం చెప్పమంటారు, ఇప్పుడు మీ కాడ డబ్బు లేదని చెప్ప మంటారా?"

"అవును."

కుర్రవాడు వెళ్ళి వీరాస్వామితో "గురువుగారూ ఆ యమ్మ కాడిప్పుడు డబ్బు లేదట" అన్నాడు.

"డబ్బే మిట్రా ఎధవా, ఆవిడేం చెప్పారు. నువ్వేటి విన్నావు?"

"అదే గురువుగారూ."

"నీ మొహం. ఒరే, మొద్దు ఎదవా, నువ్వెందుకూ పనికిరావురా', అంటూ వీరాస్వామి మిషనాపి వీధిలో కొచ్చాడు. "ఏంటమ్మగారూ ఏం కావాలి?' అన్నాడు.

"ఇవాళ నాకు పంతులుగారింట్లో పది రూపాయలు జీతమిచ్చారు. అందులో యిదుగో ఈ అయిదూ మీరు అద్దెకింద తీసుకోండి. మిగిలినదెంతో చెపితే తర వాతిచ్చుకుంటాను.' అన్నది తను.

"అదేంటమ్మగారూ. పది రూపా యల్లో వగం నాకిస్తే ఇంక మీరేటి తింటారు. చంటిపిల్లకి పాలేటికొంటారు. ఇప్పుడక్కర్లేదు ఉంచండి మీ దగ్గరున్న ప్పుడే యిద్దురుగాని లెండి" అన్నాడు వీరాస్వామి.

"నా దగ్గరుండడమనేది ఎప్పుడవు తుంది నాయనా? బాకీ పెరిగేకొద్దీ నే తీర్చుకోలేను. తీసుకోండిబాబూ"


"మీ దగ్గర అయిదురూపాయలు తీసు కోకపోతే నేను దరిద్రుడి నయిపోతానా చెప్పండీ యింటంతటికీ పాతిక రూపా యలద్దె. ఆ గది నాకెలానూ వాడుక లేదు."

"నువ్వు మాత్రం లక్షాధికారివా బాబూ. తీసుకో ఫరవాలేదు" అంటూ అయిదు రూపాయలనోటు అతని చేతికం దించింది.

వీరాస్వామి నోటందుకుని జేబులో పెట్టుకుంటూ "లక్షాధికారిని కాదుగానీ. మీరు కష్టంలో వున్నారు గదా అని" అన్నాడు.

"ఈ అయిదూ వుంచుకుంటే మాత్రం నా కష్టాలు గట్టెక్కుతాయా బాబూ. వెళ్ళొస్తాను. నా పనికి వేళయింది" అంటూ తను పంతులుగారింటికి వెళ్ళింది.

తరువాత మరొకింట్లో సాయంకాలం పూట పాత్రలు తోమిపెట్టేది. వాళ్ళొక అయిదు రూపాయలిచ్చేవారు. ఇలా ఒక ఆరు మాసాలు గడిచాయి. ఈ ఆరు మాసాలలోనూ తాను వీరాస్వామితో



మాట్లాడలేదు. వీధిలో నిలబడి కుర్రవాడిని పిలిచి అద్దె అయిదు రూపాయలు యిచ్చేది.

కాని ఒకరోజు సాయంత్రం లక్ష్మికి జ్వరం తగిలింది. అదేపోతుందిలే అని ఊరుకుంది. కాని రాత్రి పదకొండుగంట

లకి జ్వరం బాగా తీవ్రమైంది. ఒళ్ళు కాలిపోతూంది. పిల్ల ఊపిరి తియ్యలేక బాధపడుతూంది. పలకరిస్తే పలకడం లేదు. కళ్ళెత్తలేకపోతూంది తనకెంతో భయం వేసింది. తనకి దుఃఖం ముంచు కొచ్చింది. దేవుడికి దండం పెట్టుకుంది. "భగవంతుడా. నా పాపను కాపాడు తండ్రీ! దీన్ని పెంచి పెద్దదాన్ని చెయ్యటానికే నేనెన్ని కష్టాలయినాపడి బతుకు తున్నాను ప్రభూ! రక్షించు తండ్రీ" అంటూ రెండుచేతులూ జోడించి నమస్కరించింది. బయట చీకటిగా వుంది. గదిలో మినుకు మినుకుమంటూ పొగబారిన లాంతరు వెలుగుతూంది. తన ఒడిలో లక్ష్మి జ్వరంతో ఒళ్ళు తెలియకుండా మూలుగుతూంది. "ఈ రాత్రి గడుస్తుందా? భగవంతుడా నే నెవరికీ అన్యాయం చెయ్యలేదే. ఏ పాపమూ చెయ్యలేదే మరి నా కెందుకీ కష్టాలుతెచ్చి పెట్టావు తండ్రీ" అనుకుంటూ కళ్ళనీళ్ళు తుడుచుకుంది. వీధిలోంచి గాలి తెర ఒక్కఊపుగా లోపలి కొచ్చింది. దానితో దీపం ఆరిపోయింది. తనకు మరింత భయం వేసింది. మెల్లగా పిల్లను చాపమీద పడుకోబెట్టి. లేచి అగ్గిపెట్టికోసం వెదికింది. అగ్గిపుల్ల రాసి మళ్ళీ దీపం వెలిగించింది. పిల్ల పరిస్థితి ఏమీ బాగులేదు. ఈ రాత్రి గడిచేటట్టుగా లేదు. ఎవరైనా వైద్యుడి దగ్గరకు తీసుకుపోవాలి. కాని ఈ రాత్రప్పుడు. ఈ చీకట్లో తాను ఎలా వెళ్ళగలదు.

ధైర్యంచేసి గదిలోంచి బయటి కొచ్చి పీరాస్వామి పడుకునే గది కిటికీ దగ్గరగా వెళ్ళి "బాబుగారూ" అని పిలిచింది. పీరాస్వామి హార్మోనియం వాయిద్యంలో లీనమై వున్నాడు. తను గట్టిగా రెండు సార్లు పిలిచేసరికి హార్మోనియం ఆగిపోయింది. పీరాస్వామి ఒంటి మీద తువ్వాలేసుకుని గదిలోంచి బయటి కొచ్చాడు. "ఏమిటి. మీరా అమ్మగారూ. ఏటిలా వొచ్చారు. ఏటయిందీ?" అన్నాడు.

"పాపకు చాలా జ్వరంగా వుంది బాబూ. ఊపిరి తియ్యలేక పోతూంది. ఎవరైనా డాక్టరు దగ్గరకు తీసుకు వెళ్ళాలి" అన్నది.

"అయ్యో. అలాగా. వస్తున్నానుండండి." అంటూ లోపలికెళ్ళిచొక్కా వేసుకుని వచ్చాడు. తన గదిలోకి వచ్చి పాపను ఎత్తుకుని "యీ వీధి చివరిలోనే డాక్టరున్నాడు. తీసుకెళ్తాను" అన్నాడు.

"పద బాబూ నేనూ వస్తాను"అంటూ తను కూడా బయలుదేరింది.

అదృష్ట వశాత్తు డాక్టరింకా నిద్రపోలేదు. పాపని పరీక్షించి ఒక ఇంజక్షన్ ఇచ్చాడు. మరేం భయం లేదనీ మర్నాడు పొద్దున్న తీసుకురమ్మనీ చెప్పేడు

మరో గంటసేపటికి పిల్ల కళ్ళు తెరిచింది. కొంచెం పాలుపడితే తాగింది. తనకు ప్రాణం తేలికయింది.

''మరేం భయంలేదు, తగ్గిపోతుందని చెప్పారమ్మా డాక్టరుగారు. గాలి జల్లిందట. ఒక రెండు రోజుల్లో నయమయిపోతుంది. నే వెళ్ళి పడుకుంటాను. అవసరమయితే ఆ కిటికీ దగ్గరకొచ్చి పిలవండి.'' అని చెప్పి వీరాస్వామి వెళ్ళిపోయాడు.

మర్నాడు పొద్దున్నే వీరాస్వామి పాప కెలా వుందని అడిగాడు. చాలా నయంగా వుంది. తను డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్తానని చెప్పింది.

''ఛ, తప్పమ్మా. గాలి జల్లితే పాపని వీధిలోకి తీసుకెళ్ళ కూడదు. మీరుండండి నే వెళ్ళి ఆయన్ని పిలుచుకొస్తాను" అంటూ వెళ్ళి ఒక అరగంటలో డాక్టర్ని తీసుకొచ్చాడు. డాక్టరు పాపని పరీక్షించి, ఏదో మందు రాసిచ్చాడు. మరేం భయం లేదు రెండు రోజుల్లో ఆదే పోతుందని చెప్పి వెళ్ళిపోయాడు. తన దగ్గర ఒక నాలుగు రూపాయలుంటే వీరాస్వామి కిచ్చింది.

''ఫరవాలేదు వుంచండమ్మా. నా దగ్గరుంది లెండి'' అన్నాడు. వీరాస్వామే వైద్యానికయిన ఖర్చంతా పెట్టేడు రెండు రోజుల్లో పాపకు పూర్తి ఆరోగ్యం చేకూరింది.

తరవాత వీరాస్వామి వొచ్చి పాపనెత్తుకునివెళ్లి తన కొట్లో కూర్చోబెట్టుకునేవాడు. దానికి దానికీ గిలకా, ప్లాస్టిక్ బొమ్మ కొనితెచ్చాడు. ''మీరు పనికెళ్ళండమ్మా! మేం చూసుకుంటాం పాపని'' అనేవాడు. పాపకికూడా వీరాస్వామి దగ్గర బాగా చనువయింది. అతను బట్టలు కుట్టుకుంటూ వుంటే. కత్తిరించిన గుడ్డ పీలికలతో ఆడుకునేది పాప. వంటిపిల్ల అప్పు డప్పుడు నేల పాడుచేసేది. వీరాస్వామే చింకిగుడ్డ తెచ్చి శుభ్రంచేసేవాడు. పనిలేనప్పుడు పాపతో ఆడుకునేవాడు. రాత్రి ఎనిమిది గంటలయినా పాప అక్కడే వుండేది. తనకు వీరాస్వామిని చూస్తే అసూయకలిగేది. తన బిడ్డను తనకు కాకుండా చెస్తాడేమోనని భయం వేసేది. పాపకు తనే అన్నం పెట్టేవాడు. తనే బట్టలుకుట్టి తొడిగేవాడు. వీరాస్వామి దగ్గరనుండి పాపను ఎలా తప్పించడమా అని తను ఆలోచించేది. పనిలోంచితిరిగి వచ్చాక పాపలేకపోతే తనకేం తోచేది కాదు. పాప తన్ను మర్చిపోతే తనకేం దారి? పాపలేకుండా తాను ఒంటరిజీవితం భరించగలదా? అయినా సాయంకాలం తను యింటికొచ్చాక వీరాస్వామి పాపను తనకెందుకప్పజెప్పడు. అతనిమీద తన కెంతో కోపం వచ్చింది.

ఒకరోజు సాయంత్రం పనిలోంచి యింటికి వచ్చి పాపను తెచ్చుకోవడం కోసం దర్జీకొట్టు దగ్గిరకు వెళ్ళింది. పాప రాకపోతే వీరాస్వామి మొహంమీదే నాలుగుమాటలూ అనేద్దామనుకుంది.

వీరాస్వామి మిషను నడుపుతూ "అల్లుడా రమ్మని ఆదరమ్మున బిలువ" అంటూ గయోపాఖ్యానంలోని పద్యం రాగవరసని చదువుతున్నాడు. పని కుర్ర వాడు షర్టుకి కాజాలు కుట్టి వీరాస్వామికి చూపించాడు. వీరాస్వామి షర్టు కాజాలు పరీక్షించి శిష్యుడికి గురూపదేశం మొదలెట్టాడు. "ఒరే ఎదవా! ఆ బ్రహ్మ దేవుడు చేసిన మిస్టేక్ ఏటంటే నీ తల కాయలో మట్టిపెట్టి మూతేశాడు. లేక పోతే కాజాలిలాగ్రా కుడతావ్. ఈషర్టు ఎవరిదనుకున్నావురా కుర్ర ఎదవా. మన ప్లీడరు శివయ్యగారి తమ్ముడిది. ఆయన ఫారిన్ ఎళ్లొచ్చారు తెలుసా? ఆయనీషర్టు చూస్తే ఏటనుకుంటాడు. ఈ ఆ డీ వి టైలరు మనకెక్కడ దొరికాడ్రా దేవుడా అనుకుంటాడు. ఈ వీరాస్వామంటే ఏటనుకున్నావురా కుర్ర ఎదవా! హోల్ మొత్తం పట్నానికే ఛాలెంజి టెయిలర్ తెలుసా. మన పేరు సెడగొడతావేట్రా ఎదవా? ఇన్నాళ్లయింది కాజాలుకుట్టడం తెలియనోడివి కోటు కత్తిరి చదమొచ్చే సరికి ముసిలాడివయిపోతావు ముసలాడికి కళ్ళు కనబడవు. అడికెవరిస్తారు బట్టలు అంటారప్పుడు ఇక నీ బతుకు కాజాలతో తెల్లారిపోవలసిందేర్రా. టైలరింగంటే తమాషాలనుకున్నావా? షర్టు కుట్టామంటే సూడగానే ఇది ఫలానా టైలరేనా కుట్టేడూ అని అడగాల తెలిసిందా? పనొచ్చినోడికే డబ్బుల్లేవురా ఈ రోజుల్లో పనిరానోడు యిక అడుక్కు తినవలసిందే తెలుసా? చ. బుద్ధి తక్కువ ఎదవా. రా ఇలారా. బుర్రొంచు" అన్నాడు వీరాస్వామి. కుర్ర వాడు బుర్ర వొంచితే వీరాస్వామి వాడి బుర్రమీదొక జెల్లకొట్టి "ఫో వెధవా. కాజాలన్నీ విప్పు. మళ్ళీ తెల్లదారంతో నీటుగా కుట్టు. మళ్ళీ యిలాంటి కత్తీపని చేశావంటేఎముక లిరగొడతాను తెలుసా" అని మళ్ళీ తన మిషను తొక్కడం మొదలెట్టేడు.

తనకు నవ్వొచ్చింది. ఈ భావి టైలరుకు మంచి తర్ఫీదే యిస్తున్నాడనుకుంది. "ఒరే అబ్బాయి, పాపనిలా ఇయ్యరా" అని కేకవేసింది. శిష్యుడు నేల ఆడుకుంటున్న పాపని తీశాడు. "అయ్యో, గురువుగారూ పాప ఒకటి కెళ్ళిందండీ" అన్నాడు. "అరెరె వుండుండు నే తీస్తాలే" అంటూ తను దుకాణంలోకి వెళ్ళింది. "ఫరవాలేదమ్మా ఒరే పొట్టీ, గుడ్డపట్టుకురారా. ఎర్రి మొగమేసుకు చూస్తావేటి?" అన్నాడు వీరాస్వామి.

"కూర్చోండమ్మా. అడు తీస్తాడు లెండి"

కుర్రవాడు గుడ్డ తెచ్చి నేల తుడిచాడు. "అమ్మగారూ చిన్న పాప. రంగయ్య బాబు చొక్కా గుడ్డ తడిపేసింది" అన్నాడు కుర్రవాడు నవ్వుతూ.

"అయ్యయ్యో మీ బట్టలన్నీ పాడవుతాయి బాబూ. మీకు మాటొస్తుందో ఏమిటో" అంటూ పాపను తీసుకుంది.

"ఏటీ లేదమ్మా. చంటిపిల్లదానికేం తెలుసు. బట్టలు మనం జాగ్రత్తగా వుంచుకుంటే సరి" అన్నాడు వీరాస్వామి.




"అయినా మీరు పనిచేసుకునే చోట యీ చంటి పిల్లెందుకూ. రేపట్నించి నేను తీసుకుపోతాను" అన్నది తను కొంచెం విసుగ్గా.

"ఎక్కడికి?"

"ఎక్కడి కేమిటి? నాతోబాటు పంతులు గారింటి కొస్తుంది. అక్కడది వసారాలో కూర్చుంటే నేను పని చేసుకుంటాను. సాయంత్రం నాలుగ్గంటలకి యింటికే వొచ్చేస్తాను."

"సాయంత్రం కూడా పనిలోకి వెళ్తారుగా"

"లేదు. వెళ్ళడం లేదు."

"ఏం మానేశారా?"

"వాళ్ళే మాన్పించేశారు. పాపకు జరమొచ్చినప్పుడు ఓ రెండు రోజులు వెళ్ళలేదని పని తీసేశారు."

"ఏటీ. రెండు రోజులు పనిలోకెళ్ళక పోతే తీసేసమే ఆ గుమాస్తా అలా అఫీ సెగ్గదుతునే వుంటాడు. ఆయన్ని తీసేశారా? ఏం అన్యాయమమ్మా - నాతో చెప్పేరుగాదు ఆళ్ళ మొహం మీదే గట్టిగా అడిగేద్దును" అన్నాడు వీరాస్వామి.

"అయినా మీ కెందుకు లెండి బాబూ. మీకూ ఆవిడికీ ఏం సంబంధం అని అడుగుతారు."

వీరాస్వామి తలొంచుకున్నాడు "అదీ నిజమే నమ్మకోండి" అంటూ నసిగేడు.

తాను పాపనెత్తుకుని లేచి నిలబడింది.


(సశేషం

# సొనెట్

అందాల రాసుల అభివృద్ధి కోరెదము
సౌందర్యసుమమెపుడు వాడిపోరాదని
కాలగతి గతియించు పరిపక్వ జీవనము
లలిత సంతతి యతని స్మృతిని ధరియించునని
నీ భాస్వంత నయనాల కంకితమైపోయి
ఆ దీప జ్వాలకే ఆత్మతైలముచేసి
శిక్షించుకుంటావు నీకు నీవే అరివి
అక్షయంలోనైన క్షామాన్ని సృజియించి
జగతికి నీవిపుడు నవాలంకారమవు
మత్తమధుమాసైక దౌవారికుడవీవు
లోభాన హరియించు మృదు జానపదుడవీవు
నిన్ను నీవే మొగ్గలో పూడ్చుకుంటావు
    కరుణించు జగతిని—కాదేని యీవృకుడు
    ధరపాలు భక్షింప—నిను జేరెదడు కాదు

—యం. రామకోటి.

(మూలం: షేక్స్‌పియర్)



## గణేష్ పాత్రో

(గత సంచిక తరువాయి)

**10**

"శ్యామలం కోసం పెళ్ళి సంబంధం చూస్తున్నా నన్నయ్యా!" భోజనాల దగ్గిర చెప్పింది తిరుపతమ్మ రంగారావు గారితో.

"వెరీగుడ్, శుభం!" అన్నాడు కళ్ళెగరేసి కొడుకు వైపు చూసి రంగారావు. గానీ హఠాత్తుగా ఈ వార్త శ్యామలరావుకి అయోమయంగా వుంది.

'ఏమిటి, నాకా?' అని తెల్లబోయి అడిగాడు

"మరి కాకపోతే నాకా—ఏం, ఎవరినైనా ప్రేమించావా?" తిరుపతమ్మకి లోకం బాగా తెలుసు. దేశంలోని కథాసాహిత్యమంతా ఆవిడ ఆ పోశనం పట్టేసింది!

"ఏం వోయ్, 'ఈజిట్?' చేపల పులుసు పుళిసెలో పోసుకుని జుర్రుతూన్నవాడల్లా ఆగిపోయి మరీ అడిగాడు రంగారావు.

"అదికాదు. నాకు పెళ్ళి ప్రయత్నాలంటే....మరి నాతో చెప్పకుండా...." నసిగాడు అయిష్టంగా.

"అదా!" నవ్వింది తిరుపతమ్మ

సీరియల్

తెలుస్తుంది. తప్పకా తెలుస్తుందయ్యా నీ పెళ్ళి సంబంధం చూస్తున్నాం మేము. అంతే! పుస్తె గట్టేది నువ్వేలే. అప్పుడు తెలియక చస్తుందా' అంది.

''ఔను. అప్పుడు తెలుస్తుంది'' ఇంకా తిండి ధ్యాసలోనే వున్నాడు రంగారావు. శ్యామలరావుకి ఇదేం నచ్చలేదు తాను పిల్లని చూసుకోవాలి. తనకి కావలసిన లక్షణాలుగల పిల్లని చూసుకోవాలి మధ్య ఈ తిరపతమ్మ పెత్తనం ఎవడిక్కావాలి,

''మొహాం మొట మొట లాడి పోతుందేం? చూశావా తమ్ముడూ! ఎప్పుడూ ఇలాగాడి వరసే యింత. ఎలా నన్ను తినేసేట్టు చూస్తున్నాడో. చూడు! మాడు మరీ....'' రెట్టించింది. తిరపతమ్మ.

చూశాడు రంగారావు. ''నేను చూస్తున్నాడు చూస్తున్నావేం వోయ్! తినేయ్ తిండి తినేయ్' అన్నాడు తాను కోడి గుడ్డు ముక్క చిదిమి తింటూ.

''నేను పిల్లని చూడాలి'' కచ్చితంగా తిరపతమ్మ వైపు చూస్తూ అన్నాడు శ్యామలరావు. ''మీరు నిశ్చయం చేసి ముహూర్తం పెట్టించేస్తే మొద్దు వెధవ లాగా వచ్చి ముడి వేసేసేంత చవటని కాను.''

తిరపతమ్మ తెల్లబోయింది.

'ఔను. చవట కాదు' అనుకున్నాడు రంగారావు పైకి అనేవాడే గానీ నోట్లో కోడివేపుడు ముక్కల రుచి అడ్డేసింది.

శ్యామలరావు పిల్లని చూస్తే ఎలాగ? వీలుపడదు. తిరపతమ్మ బ్రహ్మాండమైన పథకంతో వుంది. ఆ పధకానికి భంగం జరుగుతుంది. గట్టిగా అన్నతో పెళ్ళి సంబంధం ఖాయపరచుకు రావాలనుకుంది. ఇప్పుడు శ్యామలరావు గొడవ పెట్టి బోయేట్టు కనిపిస్తున్నాడు.

''నువ్వు రావడానికి వీలు పడదు'' చెప్పింది.

''ఎంచేత?''

''ఎంచేతేంటి? ఇది పెద్ద వాళ్ళ వ్యవహారం. నీలకంఠశాస్త్రిగారితో చెప్పి హరిపురంలో ఒక సంబంధాన్ని స్థిరపరిచాను. ఇంక వాళ్ళతో మాటామంతీ ముహూర్తం నిర్ణయించడ మొక్కటే తరువు ఇలాం టప్పుడు కొత్తగా నువ్వు చూస్తాను. చేస్తానని పేచీ పెడితే ఎలాగ'' గట్టిగా గదమాయించింది.

''ఔను. మాట యిచ్చి. మానేయడం మర్యాదకాదు ...అది మన వంశంలోనే లేదు'' రంగారావు వంతపాడాడు.

''ఐతే చేసుకోండి!'' శ్యామలరావుకి చిరాకేసింది. గబగబా చెయ్యి కడుక్కున్నాడు. ''మాటిచ్చింది మీరుగదా? మీరే చేసుకోండి! మీరు వచ్చి గిజాముని గింజుకున్నా ఆ సంబంధం నేను చేసుకోను. ఎంత గొప్ప సంబధం ఎంత మంచి సంబంధమైనా నాకు అక్కర్లేదు. నా పెళ్ళి నేనే చేసుకుంటాను. అంతవరకూ మీరు

నా పెళ్ళి పూసెత్తకండి.'' అనేసి గబ గబా వెళ్ళిపోయాడు.

''అయ్యో....అయ్యో....'' అని గుండెలు బాదుకుంటున్న తిరుపతమ్మ. శ్యామలరావు మీద కోపం అన్న మీద గుమ్మరించింది. ''అసలిదంతా వీడికి నువ్విస్తున్న చనువే. లేకపోతే ఎన్నడైనా ఈ యింట్లో నా మాటకి ఎదురు చెప్పడం వుందా? వాడు చూడు. 'వచ్చి గిజామని గింజుకోమంటున్నాడు నన్ను. నీ మొహం చూసి పూరుకున్నాను గానీ లేకపోతే వాడ్నే వచ్చి గిజామని గింజుకున్న దాకా తిండి తిప్పలు లేకుండా ఎండ గట్టేసుండే దాన్ని.'' ఆవిడ హోదా, దర్జా అవమానింపబడిన అహంకారంతో బుసలు కొడుతున్నాయి.

''లేదు లేవమ్మా. నేను చెప్తానుగా? కొంచెం మొండి మనిషి నీలాగే. కాస్త మంచిగా చెప్తే వింటాడువాడు.'' నెమ్మదిగా అన్నాడు రంగారావు.

"నా లాగ కాదు. వాళ్ళమ్మలాగ! ఆ మహాతల్లి కెంత పొగరో నీకు గుర్తుంది కదూ? మూగదై పోయింది. బతికిపోయాం గానీ లేకపోతే దాన్ని పట్టగలిగే వాళ్ళమా?'' సాగదీసింది తిరుపతమ్మ.

# జరిగిన కథ

శ్యామలరావు కృష్ణమోహన్ స్నేహితులు. లాస్టూడెంట్లు. శ్యామలరావు ఆశయంగొప్పది కారణం తనతల్లి మూగది. ఆమె తనేక బాధలకులోనై చనిపోయింది. మానసికంగా బాధపడే అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలనే తన నిర్ణయాన్ని తెలుపుతాడు స్నేహితుడు మోహన్‌కు సెలవులకు వెళ్ళిపోతున్న రోజున. మోహన్‌తల్లి కామాక్షమ్మ కొడుకు విషయంలో అమిత ప్రేమ చూపుతుంది. కానీ మోహన్ సరోజ వివాహ విషయంలో మాత్రం విముఖత కనబరిచింది. కారణం సరోజకు ఫిట్స్ జబ్బు. శ్యామలరావు స్నానానికి వెళ్ళినప్పుడు చౌదరాణి విచిత్రంగా కలిసింది. స్నేహితుడు సాహూ శ్యామలరావు రాకను చూసి ఆనంద పడిపోయాడు. చౌధరాణి భర్త తిరిగి వచ్చాడు. సరోజినికి వేరే పెళ్ళి సంబంధము గురించి సన్నాహాలు జరుగుతున్నాయి. శ్యామలరావు చౌధరాణి భర్తను చూడవచ్చేందుకు సాహూ యింటికి వెళ్ళాడు. సరోజినికి వేరే పెళ్ళి సంబంధం చూస్తున్నారు.

పాపం ఆవిడ మూగదై పోయింది గనక బ్రతికిపోయింది తిరపతమ్మా. లేకపోతే తన చిన్నప్పటి పోకిరీ తిరుగుళ్ళు ఇంత గుప్తంగా వుండేవా? ఈ పాటికి తన బతుకు బట్టబయలై పోయేది. ఈ చండశాసనుడు. రంగారావు ఈ పాటికి తన్ని తగిలేసి వుండేవాడు - ఈవిడగారి ప్రతాపం భార్యవల్ల వినగలిగే వుంచే. ఈ

పాటికి ఈవిడ ఏ భోగం కొంపల్లోనో కాపరం చేస్తూ గడిపేది!

మూగదై పోయిందని సంతోషించక, చచ్చిపోయిన మూగదాని మీద పగ సాధించ దలుచుకుంది తిరుపతమ్మ 'కార ణము లేని పగవారు....''

రంగారావు భోజనం పూర్తయింది. లేచి తన గదిలోకి వెళ్ళాడు. అప్పటికే అక్కడ శ్యామలరావు కూర్చునివుండడం చూసి ఆశ్చర్యపోయాడు! చాలా అవసర మైతేనేగానీ తన గదిలోకి రాడు శ్యామల రావు.

''ఇక్కడున్నావా? భోజనం సగంలో లేచిపోయావు.'' పలకరించాడు రంగా రావు. వెళ్ళి తన మంచం మీద వారబడి, పాందానలో వక్కలు తీసుకుని నమల సాగాడు.

''చిన్నమాట మీతో చెప్పాలనొచ్చా నాన్నా'' అన్నాడు శ్యామలరావు.

''ఏఁవిటి, పెళ్ళి గురించేనా? నీ కిష్టం లేకపోతే చేసుకోకు. అంతేగదా?''

"అంతే కాదు. ఇందాక అత్తయ్యతో అన్న మాటలు మీతో కూడా మరోమారు చెప్పాలనొచ్చాను. మీకు నచ్చి, మీరు ఎంచుకొనే పిల్లని నేను చేసుకోను. ఈ రొంపిలో అమ్మ ఎన్ని బాధలు పడిందో నేనింకా మరిచిపోలేదు. మీకు నచ్చని పిల్లని మీరు అసహ్యించుకొనే పిల్లని చేసుకుని, మీనుంచి తనని దూరం చేసేస్తే గానీ ఆమె కాపురానికి భద్రత వుండదు. నా కోసం నేవుడు కేటాయించిన నా సొత్తు. ఈ సుడిగుండంలో పడిపోవడం నా కిష్టం లేదు." మాటల్ని ఎంచుకుని ఉపయోగిస్తూ మనసులోని విషయాన్ని తండ్రికి తెలియజేశాడు.

రంగారావుకి కష్టం అనిపించింది. కోపం రావలసిందే గానీ తప్పు తనది గనక నోరెత్తలేకపోయాడు. భార్య గుర్తు కొచ్చింది తనకి.

''నా పెళ్ళి నేనే చేసుకుంటాను.'' మరోమారు నొక్కి చెప్పాడు శ్యామల రావు.

''అలాగే. నాదేం అభ్యంతరంలేదు. గానీ మీ అత్త పెళ్ళి చూపుల కొస్తామని మాటిచ్చేసిందట గదా?"

"ఓ. ఇవ్వనునంది! చూపుల వరకే గదా? నేను కూడా మీతో వస్తాను. నాకు ఇష్ట పడితే ముహూర్తం కూడా పెట్టిం చేయ మనండి గానీ నా తరపున మరె వరో వ్యవహరించడం నా కిష్టం లేదు. ముఖ్యంగా అత్తయ్య వ్యవహరించడం బొత్తిగా ఇష్టంలేదు."

"సరే అలాగే కానీ! నువ్వు కూడారా.''

"నేను రావడమంటే సంబంధం అంగీకరించేసినట్టు మాత్రం కాదు ఆ మాట ఆవిడతో చెప్పండి. అక్కడేదో పెళ్ళి సంబంధముంది అన్నారు గదా. నేను



చూస్తాను. మీ రెవరూ రాకపోయినా చూస్తాను.''

పులి గుండెల్లో తుపాకులు పేల్చే రంగారావు. కొడుకు యెదుట పిల్లిలాగా

ఒదిగిపోయాడు. భార్యపట్ల తాను అప్పుడు చూపిన ఉపేక్ష తలచుకొని తలొంచు కున్నాడు. ఇప్పుడు కొడుకు మీదగల అపే క్షతో కూడా తలొంచుకున్నాడు.

అలా తలొంచుకోవడాన్ని అంగీ కారంగా తీసుకుని శ్యామ్రలావు మాటాడ కుండా లేచి వెళ్ళాడు. మనసు తేలిగ్గా వుంది. ఏదో ప్రమాదాన్నుంచి తప్పించు కున్నంత హాయిగా వుంది.

ఏం తోచక తోటవైపు బయలుదేరాడు. ఎండ కాస్తున్నంత సేపూ తోటలో కూచుంటే ప్రాణం లేచొస్తుంది.

పరీక్ష ఫలితాలు కొద్దిరోజులో ఒచ్చె స్తాయి. తాను పాసౌతాడు. కృష్ణమోహన్ కూడా పాసౌతాడు. ఇద్దరూ కలిసి హైదరా బాదులో ప్రాక్టీసు పెడితే ఎలా వుంటుంది చాలా బావుంటుంది. గానీ మోహన్ తన వూరొది లొస్తాడా? అదే సొంత వూరు. అదే అత్తారి వూరు గదా? హరిపురం!

ఇందాక మాటల్లో తిరుపతమ్మ హరి పురం అనడం గుర్తొచ్చింది. శ్యామల రావుకి, తనకీ సంబంధం చూస్తున్నది అక్కడే అంది గదూ? బాగుంది. తను పెళ్ళి కూతుర్ని చూపినా, మానినా కృష్ణ మోహన్ని చూస్తాడు. సరదాగా ఆ రోజంతా గడిచిపోతుంది. అంతే కాదు. వాడి కాబోయే శ్రీమతిని కూడా చూడొ చ్చును.

నల్ల మామిడి చెట్టెక్కాడు. అది సొంత తోట. ఆ తోటకి తను చక్రవర్తి తోట కాపుకాపే అప్పన్నవి గంజి తాగ డానికి పొమ్మన్నాడు. తాగి, సుషుగా ఎండంతసేపూ నిద్రపోయి. సాయం కాలం రమ్మన్నాడు. అంత వరకూ తానె లాగా ఇక్కడే వుంటాడు.

మామిడి మాను కొమ్మలాగా చీలేచోట తన స్థావరం ఏర్పరచుకున్నాడు. అక్కడ దట్టంగా నీడ పడుతుంది. అక్కడికి మామిడి పిందెలు సుబువుగా అందు తుంటాయి కూడా.

ఇక్కడొక ట్రాన్సిస్టరు వుంటే ఎలా వుంటుంది? వాతావరణం పొల్యూట్ ఐపో తుందేమోగానీ. బా వుం టుం ది గానీ కోయిల కూస్తేనో? అది బావుంటుంది గానీ కవిత్వంలాగా వుంటుంది. చేతి కందిన మామిడి పిందె అందుకుని కొరు కుతూ 'ఏరకుమీ కసుగాయలు' పద్యం జ్ఞాపకం చేసుకున్నాడు

దూరంగా తోటవైపు నడుచుకొస్తున్న కుముదిని చూడగానే, ఇది మాత్రం ఏదో కథలోలాగే వుందనుకున్నాడు.

కుముదిని తోటవైపు, ఈ వేళప్పుడు ఎందుకొస్తుంది? జాగ్రత్తగా చూశాడు. ఔను. అలానడవగలిగేది ఆ వూళ్లో కుముదిని తప్ప మరొకరు లేరు.

గబగబా నాలుగు మామిడి పిందెలు కోసుకుని జేబులో వేసుకుని చెట్టు మీద నుంచి దిగాడు శ్యామ్రలావు.

తోటలో కొచ్చిన కుముదిని శ్యామల రావుని చూడగానే ఆశ్చర్య పోయింది. అతన్ని చూసినప్పుడంతా ఆవిడ కేదో కంగారు గుండెల్లో గుబగుబ లాడుతూనే వుంటుంది.

"గోపాల్ చౌదరి బాగున్నారా?" పల కరించాడు శ్యామలరావు.

"బాగున్నారు" జవాబు చెప్పింది. ఏం మాటాడాలో ఇద్దరికీ తోచ లేదు. దిక్కులు చూస్తూ చాలాసేపు నిల్చున్నా రిద్దరూనూ.

"ఇంతవేళప్పుడు తోటలో కెందుకొ చ్చావు?" మామూలుగా అడిగాడు. అత నివేపు తిరిగింది కుముదిని. అతని కళ్ళ లోకి చూసింది అలా క్షణంసేపు రెప్ప లార్పకుండా చూసింది. పెదాలు తొందరగా వణికాయి. జాలిగా, అసహాయంగా, అతి దీనంగా అలా అలా చూస్తూ భోరున ఏడవసాగి

పసిపిల్లలా వెక్కి వెక్కి ఏడ్చింది.

సన్నని గొంతుతో విలపించసాగింది కుముదిని

శ్యామలరావుకేం అర్థం కాలేదు. "కుముదినీ! ఎందుకేడుస్తావ్? ఏం జరిగింది? మీ ఆయనకి బాగుందా? ఊరుకో మరి...." అని శాయశక్తులా ఊరడించ బోయాడు. ఏడుస్తూన్న ఆడవాళ్ళని ఓదార్చడం అతనికి రాదు. ఇరకాటంలో పడి పోయాడు

కుముదినికి సిగ్గేస్తోంది అలా ఏడవటం. పరాయి మగవాడి ఎదుట ఒళ్ళు తెలియకుండా ఏడవటం అనాగరికం అనిపిస్తునే వుందిగాని ఆపుకోలేకపోయింది దుఃఖాన్ని. కరువుదీరా ఏడిచింది.

"మీ ఆయన బాగున్నారా?" మళ్ళా అడిగాడు శ్యామలరావు.

ఠక్కుమని తలెత్తింది. "బాగున్నారు. ఆయనకేం? చాలా బావున్నారు" పులిలాగా అరిచింది. "బాగానే వున్నారు" అంటూ ఏడవసాగింది కుముదిని.

"మరి దేనికేడుస్తావ్? ఏం జరిగిం దని? అసలు నువ్విప్పుడిక్కడికెందుకొ చ్చావో కూడా చెప్పావు కావు?" అన్నాడు జాలిగా.

"చావడానికి" ఏడుస్తూనే జవాబు చెప్పింది.

"కుముదినీ!" ఆశ్చర్య పోయాడు. కుముదినికి ఎదురుగా కూర్చున్నాడతను. ఆ జవాబుతో అతనికి భయం వేసింది. నిజంగానే చచ్చిపోవాలని వచ్చిందేమో! అయినా కావచ్చును. గోపాల్ చౌదరి సాధింపుల గురించి ఎప్పటికప్పుడు సాహూ చెపుతూనే వున్నాడు. ఒక పక్క రోగిష్టి మొగుడికింద పడింది బాలిక. సాధింపులు కూడా భరించడమంటే సామాన్యమా? ఐతే ఈ నిట్ట మధ్యాహ్నం, మనుషులు మసలని వేళ, ఏ చెట్టుకొమ్మకో ఉరిపోసుకు ప్రాణాలు తీసుకోవాలనొ

చ్చిందా కుముదినీ! ఎంత పెద్ద దారుణం జరగబోయేది తానిక్కడికి రాకపోతే? కుముదినివైపు రెప్పలార్పకుండా చూడసాగాడు. "మీరు ఆ రోజు వెళ్ళిపోయిన నాటినుండీ ఒకటే సణుగుడు. మీ కూ నాకూ ఏదో ఉండుంటాదాయన, ప్రతి క్షణం అదే ఊసు. అదే ధ్యాస! నేనేం మాట్లాడినా విపరీతార్థాలుతీసి నా ప్రాణాలు కొరుక్కుతింటుంటే ఎంతకని భరించను? పది నిమిషాలు నేను కనిపించకపోయే సరికి 'శ్యామలరావొచ్చాడా?' అని అడుగుతారు. స్నానంచేసి తెల్లని బట్టకట్టుకుంటే 'శ్యామలరావు వస్తానన్నాడా?' అంటారు. ఎంతకాలం నుండీ తెలుసనీ, మన మధ్య ఏమేం జరిగాయనీ, ఎన్నిమార్లు కలిశారనీ.... నోటికొచ్చినట్లు మాటాడుతుంటే చావటకాక, మరొక గతేముంది నాకు. దీనికితోడు చాలనట్టు, నన్ను ఆదెక్కడికో తీసుకుపోతానంటున్నాడు. రేపే ప్రయాణమట. ఎంతకాలం మహా పతివ్రతనై అతను పెట్టే బాధలు భరించడం? నాకు తెలుసు. మీరు నన్ను అసహ్యించుకుంటారు. మొగుడు ఎన్ని బాధలు పెట్టినా మరో మగాడితో ఆ బాధలు చెప్పుకోటం చాలా ఘోరమైన తప్పు. గానీ క్షమించండి! మీరు మగవారు. ఆడవారనికాదు. నా కష్టాలు తీరుబడిగా వినే మనిషి దొరికారని చెప్పేస్తున్నాను. అతనితో నేను కాపురం చెయ్యలేను".

"అందుకని చచ్చిపోతావా?" కటువుగా అడిగాడు శ్యామలరావు.

"మరేం చెయ్యగలను గనుక?"

"ఏం చెయ్యలేవు? నువ్వే అంటున్నావుగదా, పతివ్రతగా బతకటం అసాధ్యమైపోతుందని? ఇలా మొగుడి బాధలు పడలేక ఆత్మహత్యలకి పూనుకునేవాళ్ళు పతివ్రతలే! మంచివాళ్ళు ఇలాంటి వెర్రి వెధవపన్లు చెయ్యరు. చూడు. హాయిగా నువ్వుకూడా ఎదురు తిరుగు. దబాయించు. దెబ్బలాడు. నువ్వు నోరు మూసుకున్నన్నాళ్ళూ ఇలాగే జరుగుతుంది. గానీ నువ్వే అతన్ని నోరుమూసుకోమను. అతగాడు ఎలాగా అనుమానిస్తూనే వున్నాడు గదా? నాతో వొద్దుగానీ ...నీ కిష్టమైతే అతనన్నట్టే ఎవరితోనైనా సంబంధం పెట్టుకో. ఈ మొగుడు పనికిరాడు. ఆ సంగతి దేవుడికి తెలుసు నీ ముక్కు కోసేసుడు దేవుడు. గనక జీవితంలో సుఖపడు. నోరెత్తితే మూతి పళ్ళురాల గొడతానని చెప్పు నీ మొగుడితో. పో. ఎక్కడికి తీసుకెళతాడో తీసుకెళ్ళమను! నీకు భయమెందుకు? అతని గుండెలకొక గుదిబండలాగా తయారుకా! అప్పుడు నిన్ను పతివ్రత అని ఎవరైనా ఎందుకనరో నన్నడుగు? అంతేగానీ ఇలాగ పతివ్రతలాగా ఉరిబోసుకు చస్తానని బయలుదేరితే అతగాడు వేసిన నిందలన్నీ నిజాలై పోతాయి. అనవసరంగా కులటవై పోతావు లోకుల నోళ్ళలో. నా మాటవిను నవ్వుతూ ఇంటికెళ్ళి ఈ రోజే ప్రారంభించు. 'ఎక్కడి

# శతమానం భవతి

"శతమానం భవతి" అంటూ కాళ్ళకు నమస్కరిస్తున్న తన కూతుర్నీ, అల్లుడ్నీ మనసార దీవిస్తున్నాడు కన్న తండ్రి. ముచ్చటగా పెండ్లి చేశాడు. అల్లుడా? అన్ని విధాల యోగ్యుడు! తన కూతురు చక్కగా సుఖపడుతుంది అత్తవారింట్లో. తన బాధ్యతను చక్కగా నెరవేర్చగలిగాననే సంతోషం ఆ తండ్రి హృదయంలో పెల్లుబుకుతున్నది. అందుకే ఆనందబాష్పాలు రాలుస్తున్నాడు. సరిగా 18 సంవత్సరాల పూర్వం ఆడపిల్ల కలిగినపుడు, ఈ తండ్రి హృదయంలో రాయిపడింది. పిల్ల పెద్దదై, పెండ్లి రోజు వచ్చేసరికి తన పరిస్థితి ఎలా వుంటుందో, యోగ్యుడైన అల్లుడు దొరుకుతాడో లేదో ఆనాటికి తాను పెండ్లిని ముచ్చటగా చేయగలిగిన ఆర్థిక స్థితిలో ఉంటానో లేదో అని బెంగపడ్డాడు. కండ్లల్లో నీళ్లు తిరిగినయి.

బాధ్యత నెరిగిన తండ్రి గనుక, దూరాలోచనతో, వెంటనే పెండ్లి ఎండోమెంటు భీమా పట్టా తీసుకున్నాడు. నిర్విచారంగా ఆనాటి కన్నీటిని ఈనాడు ఆనంద బాష్పాలుగా మార్చుకున్నాడు

పెండ్లి ఎండోమెంటు భీమాకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి, మీకు దగ్గరలోగల భీమా కార్యాలయానికి దయచేయండి

జీవిత భీమాను
మించినది మరియొకటి ఏదియు లేదు.



కెళ్ళావని' అడిగితే. 'శ్యామలరావుతో కబుర్లు చెప్పుకొంటున్నా'నని చెప్పు...."

శ్యామలరావు ఆవేశంగా చెప్పుకు పోతూంటే అంత బాధలో కూడా కుముదినికి నవ్వొచ్చింది

"ఏం నవ్వుతావేం?"

"కథల్లో మాటాడినట్టు మాటాడు తున్నారు" అంది.

"ఔను. కథల్లో ఒచ్చినట్టే నవ్వొచ్చావు నువ్వొస్తుండడం చూసినప్పుడే అనుకున్నాను. కథలాగా వుందని. గానీ కథంటే ఏంవిటనుకున్నావు? ఇదే! ఇలాంటి నిజాలే కథలు! కాబట్టి నీ బ్రతుకొక కథ చెయ్యి- నీతి కథ చెయ్యి" మనస్ఫూర్తిగానే మాటాడుతున్నాడు శ్యామలరావు.

"నా వల్లకాదు. అలా ఎదురు తిరిగి నా బ్రతుకును పందేనికి ఒడ్డగల ధైర్యం లేదు నాకు. అంతకంటే చావడమే చాలా సులువు"

"ఐతే చావు." విసుగ్గా లేచి నిల్చున్నాడు గానీ తనకే అనిపించింది ఈ పరిస్థితిలో ఈ దేశంలో ఎక్కువ శాతం ఆడవాళ్ళు ఇలాంటి పరిష్కారానికే గుర్తైపోతుంటారు. అంతకంటే మరో గత్యంతరం లేదు వాళ్ళకి ఇలాంటి వాళ్ళ స్టేటిస్టిక్స్ తీసి, వీళ్ళని ఏ అమెరికాకో ఎగుమతి చేసే స్తేనేగానీ ఈ సమస్యకి మంచి పరిష్కారం వుండదు.

చెట్టుకి చేరబడి ఆలోచనల్లో పడిపోయాడు శ్యామలరావు. కుముదిని మౌనంగా కూర్చుని వుంది.

అలా చాలా సేపు గడిచిపోయింది.

"గొప్పధైర్యంగా ఒచ్చేశావు ఇంత వరకూ!" అన్నాడు శ్యామలరావు.


"చావబోయేదానికి భయమేంవిటి?" అంది కుముదిని.

"సర్లే. ఇప్పుడు మరి ఇంటికెలా వెళ్తావు? ఇంకా చావబోవడమేం లేదు గదా!" అన్నాడు నవ్వుతూ.

కుముదిని బాధగా తలవంచుకుంది

"కష్టాలొచ్చినప్పుడు భయపడి పోకూడదు కుముదినీ! కొంతకాలం వాటి సంగతేంవిటో చూడాలి మరీ కొనదాకా అవి అంటి పెట్టుకుంటామని గొడవ చేసినప్పుడు గదా, విసిగిపోయి బాధపడేది? ఏది ఇంకా నీకు పద్దెనిమిదేళ్ళు నిండలేదు. అప్పుడే చావుదాకా పరిగెత్తడం అనవసరం." కుముదిని చెంగుతో మొహం మీది చెమట తుడుచుకుంది. చూస్తుండగానే సాయంత్రం అయిదు కావస్తోంది. గానీ ఎండ ప్రచండంగానే వుంది అలా కాలవకెళ్ళి స్నానం చేసుకుని ఇంటికి పోవడానికి నిశ్చయించుకున్నాడు. కాలవ జ్ఞాపకం రాగానే కుముదిని వైపు చూశాడు. నవ్వొచ్చి నవ్వాడు.

ఎందుకో తెలియకుండా కుముదిని కూడా నవ్వింది.




"ఎందుకు నవ్వావు."

"ఏం లేదు మీరు నవ్వారని."

"నాకేదో గుర్తొచ్చి నవ్వాను."

"ఏంటి?"

"ఉక్కపోస్తోంది, కాలవకెళ్ళి స్నానం చెయ్యాలనిపించింది, ఆ రోజు మలుపులో నువ్వు కనిపించడం జ్ఞాపక మొచ్చింది నవ్వొచ్చింది."

కుముదనికి సిగ్గుతో ఒళ్ళు వచ్చి పోయింది. కంగారు కూడా వేసింది. ఉన్న పళంగా ఇంటికి పరుగెత్తి పోవాలని పించింది.

"నే నింటి కెళ్తాను." లేచి నిల్చుంది కుముదిని.

"పద నేనూ అంతవరకూ వచ్చి దిగ బెడతాను."

"మరి కాలవకెళ్ళరూ!"

"అక్కడ్నుంచి నేనలా పోతాను."

ఐతే మరోగడియసేపు కూచుంటేనే బావుండుననిపించింది కుముదినికి. గానీ అప్పటికే లేచినిల్చుంది. మళ్ళీ కూచోవడం బాగోదని బయలుదేరింది.

ఇద్దరూ వూరి వైపున నడుస్తూ మాటాడుకో సాగారు.

"ఏం చెయ్యడానికి నిశ్చయించుకున్నావు?" అడిగాడు శ్యామలరావు. నావు ప్రయత్నం విరమించుకుంది. తాను చెప్పినట్టుగా ఎదురు తిరగడానికి భయపడుతూంది. అంటే తిరిగి ఆ కొలిమిలో పడిపోవడానికే బయల్దేరిందా?

"అతనితో వెళ్ళిపోతాను. కొన్నాళ్ళపాటు మీ గూర్చి సణగడమైనా తప్పుతుంది. అన్యాయంగా మిమ్మల్ని అతని నోట్లోకి ఈడ్వడం నా కిష్టంలేదు." తలొంచుకుని జవాబు చెప్పింది.

గానీ శ్యామలరావుకి, తన మటుకు తనకు ఎందుకో అది బావుంది. కుముదిని జీవిత కథలో అనుకోకుండా తనూ ఒక పాత్ర కావడం! దుష్పరిణామాలు కలిగించే దుష్టపాత్రేగానీ—చాలా ముఖ్యమైన పాత్ర.

కృష్ణమోహన్‌తో కలిపి, తానొక నాటకంలో వెయ్యడం గుర్తొచ్చింది. అదేదో దుష్టపాత్రే. ఆ నాటకం రాసినాయన ప్రతిపాత్రనీ చాలా గొప్పగా ఒక బొక్సా పీసు ఫ్రేములో ఇరికించాడు. హీరో అంటే సాక్షాత్తూ హరిశ్చంద్రుడు! వాడు మనిషిలాగా మాట్లాడడు ప్రవర్తించడు. కథానాయిక ఆవిడ మరొక బెంగాలీదేవత. ఆవిడకి ఎక్కడ్లేని కష్టాలూ, కుముదిని కొచ్చినట్టు ఒచ్చి పడిపోతుంటాయ్ గానీ కుముదినిలాగా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోదు. కనీసం ఈ చచ్చిపోయే ప్రయత్నం కూడా చెయ్యకుండా 'పతివద సేవయే వారణాశి' అని మొత్తుకుంటుంది. మరివారణాశిగదా మొత్తుకోవడ మెందుకో 'చిఱునవ్వుతో కష్టాల్ని ఎదుర్కొంటుంది' అని ఒక వృద్ధ పాత్ర అనేస్తాడు. గానీ ఆవిడ ఎప్పుడు చూసినా ఏడుపు మొహమే! ఇక హాస్యపాత్ర. వాడొక టిపికల్ బఫూన్ సర్కసుల్లో బఫూనరీలన్నీ చెయ్యడమే వాడిపని. సాధ్యమైనన్ని మార్గాల్లో— ప్రేక్షకుల్ని నవ్వించాలి సమయం. సందర్భం అక్కర్లేదు. సన్నివేశంలోంచి నవ్వు పుట్టించే ప్రయత్నం ఆ రచనలో ఎక్కడాలేదు. ఇక విలన్! దుష్టుడు! హహ్హా! వాడికి ఇంకోపనిలేదు. స్టేజి మీద కనిపించే ఏ పాత్రనైనా అపశంగా ఒడిసి పట్టుకుని తంతాడు. తిడతాడు ఆడదైతే బలాత్కరిస్తాడు కోర చూపులు చూసి విషపు నవ్వులు నవ్వి. తూలుతూ పేలుతూంటాడు. చివరికి హీరో చేతుల్లో చిత్తైపోయినప్పుడు "హుం" అని పాములాగా బుసగొట్టి వెళ్ళిపోతాడు. శుభమ్!

(సశేషం)

# పతిత - అంటే ఎవరూ?

(గతసంచిక తరువాయి)

"ఏమయింది?" బాధగా అన్నాను.

"ఆయన మరో పెళ్ళి చేసుకున్నారు. అదేమని అడిగితే నన్ను నానాహింస పెట్టి కొట్టారు. ఇక నాకు దిక్కెవరు. నా జీవితం ఏమిటి? నా బిడ్డలకు తండ్రెవరని నలుగురూ అడిగితే ఏం చెప్పను? లోకం మాట అలా వుంచండి బుద్ధి తెల్సినప్పటి నుంచి తండ్రితో పెరిగిన నా బిడ్డలే రేపు మా నాన్న ఏరని అడిగితే ఏం చెప్పను? సంఘంలో నేను పతితనేనా. చెప్పండి ఇందిరమ్మగారూ? నేను పతితనేనా? అసలు లోకంలో ఎవరూ అయ్యో పాపం అని అనరు, అనకూడదు కూడా. ఒకసారి ప్రేమ అనే వెర్రిలోపడి మగవాడిని అంత గుడ్డిగా నమ్మి, ఆరాధించి హద్దులు మీరి ప్రవర్తించినందుకు భగవంతుడు నాకు తగిన శిక్షే యిచ్చాడు.

కానీ ఎప్పటికైనా నా బిడ్డలకి తండ్రి తనేనని యీ గుడ్డి లోకానికి చెప్తే అదే నాకు చాలు. ఆ మాత్రం అదృష్టమన్నా నాకు భగవంతుడియ్యడా చెప్పండి? నేను అంత పాపం చేశానా? నేను అతనికేం అపకారం చేశానని నన్ను సర్వనాశనం చేశాడు? నన్ను పతితన్నాడే! అసలు పతిత అంటే సరైన అర్థం ఏమిటంటే? పతిత అంటే ఎవరండీ!

మానాన్ని ముడుపుగా పెట్టి వేరేగత్యంతరం లేక జీవనోపాధి వెళ్ళదీసేది పతితా? లేక ధనవ్యామోహంతో శ్రీమంతులని పూలరంగళ్ళగా మార్చి ధనార్జన చేసేవాళ్ళు పతితలా? లేక కేవలం పడుపు వృత్తే జీవనంగా వించి శరీరాన్ని లెఖలేని విటులకమ్మేవారు పతితలా? లేక జీవితంలో అన్ని హంగులూ వుంచి ఏదో అసంతృప్తితో పరపురుషు సంపర్కముండే వారు పతితలా? సొసైటీ లేడీలంటూ వన్నెల విసన కర్రల్లాగా అందిన చోటల్లా ఆనందించేవారు పతితలా?

"లేదు అభం శుభం తెలియని కన్నె వయసులో ప్రేమలోపడి మగవాడి మాయలకి ఎరై సర్వస్వాన్నీ ధారపోసి అతనిచే వంచింపబడి. మూడు పువ్వులూ ఆరు కాయలూ కాయవల్సిన జీవితాన్ని. కాలమంతా కన్నీటి ధారలకి ఆహుతి చేసిన మగువ పతితా చెప్పండి ప్లీజ్. చెప్పండి."

హుం ఏ పరిస్థిల్లో ఆడది కాలుజారినా అధోగతే దాని జీవితం. ఎటువంటి పరిస్థితుల్లో ఆడది కాలుజారిందో ఆలోచించక పతిత అని ముద్రవేయడమే తప్ప జాలి తలవదీ గుడ్డిలోకం. లోకం నన్నేమన్నా నా బిడ్డలు అర్థం చేసుకుని నిండు హృదయంతో నన్ను అభిమానంతో ప్రేమిస్తే చాలండి నా కదే చాలండి." అంటూ

ఆర్. మాధవీలత




పదేళ్ళ నాడు ఆక్రోశించిన రోస్ ఆర్తనాదం జాలిగాధ మళ్ళీ జ్ఞాపక మొచ్చి చలించి పోయ్యాను.

ఆధునిక యుగంలో మనమెంత నాగరీకులమనుకున్నా తరచి చూస్తే విద్యావంతులై సంస్కారీకులై నాగరికులైన వారే సంఘంలో చాలావరకూ అవినీతి పరులై చీడపురుగుల్లావున్నారు. యౌవనాకర్షణలో పడి ప్రేమ అనే పదంవాడి నీతినియమాలను వర్జించి ఆ మూణ్ణాళ్ళ ముచ్చట తీరగానే, నమిలేసిన చెరుకు పిప్పిలా ఆ పదాన్ని విసిరేసి, పెద్దవారి ముందు నోరెత్తలేకో, ధనానికాసించో లక్షలూ వేలూ కట్నాలతో సలక్షణంగా పెళ్ళిచేసుకుని, ఘరానా మనుషులుగా సంఘంలో చలామణి అవుతున్నారు.


కానీ ఆ వంచించబడ్డ ఆడదో సంఘములో చీడపురుగ్గా చూడబడ్డమేకాక, 'పతిత' అనే బిరుదుతో పతనమవుతున్నది. మనవళ్లెత్తిన తాతయ్యలకూ్కడా చాటు మాటుగా వీళ్ళను వంచుకుందామనే ఆశ. స్త్రీని ఆటబొమ్మగా ఉపయోగించే మనుష్యుల్నేమనాలి? నిజంగా గోపీవరకే చూస్తే ఏమీ ఎరగని నివురుగప్పిన నిప్పులాగా ఎంతపని చేశాడు,

ఓ ఆడదాన్ని ఆకర్షించి కామాని

దాసుడై బిడ్డల్నికూడా కనీ. మళ్ళీ ఇటు తండ్రికి విధేయుడుగావుండి సంఘంలో పెద్దమనిషిగా చలామణై. ధనానికి. అంత స్త్రీకీ వ్యామోహపడి. నమ్మిన ఆడదాని జీవితాన్ని అధోగతిపాలు చేశాడే. జీవితంలో దేనికీ తక్కువలేకపోయినా. నమ్మినవాడిచేత వంచింపబడి. ధైర్యంగా తనబిడ్డలకి తండ్రి ఫలానావాడని లోకానికి చెప్పలేక కించపడే రోసీ నిజంగా వేదనామూర్తియే.

ఛీ! గోపికి పుట్టగతులుంటయ్యా? రోసీ అన్నట్టు పురాణ యుగాల నుంచీ ఆధునిక యుగందాకా ఆడదే అన్నివిధాల అనర్థాలు అనుభవిస్తోంది. ఎటువంటి బలవత్తర పరిస్థితుల్లో కాలుజారి పతనమవుతుందో ఆలోచించక పదిమందీ పదిరకాలుగా చెప్పుకునేది విని 'పతిత' అనే బిరుదిచ్చి వెలేస్తోంది వెర్రి లోకం. ఎంత నాగరీకం వచ్చినప్పటికీ మనిషి నైజం మారడం అంత సులభంకాదేమో నిజమే పతిత అంటే ఎవరు? ఇది చాలా క్లిష్టమైన ప్రశ్నే. అని ఎక్కడోలీనమైన నా మనసు తడిసి ముద్దయిపోయి స్కూలునుంచొచ్చిన పిల్లల 'అమ్మా' అనే పిలుపుతో ఈ లోకంలో పడ్డా.

(సమాప్తం)



# పెళ్ళిచీర

ఎ.వి. సీతారామమూర్తి

"ఏరా దగ్గర డబ్బులుండకపోతే నన్నెందుకు బజారుకు రమ్మంటారు?"

—అంతే అంది సుశీల. అంతే ఐతే మాత్రం! దాని వెనక ఎంత అర్థాన్ని

యిమిడ్చి పెద్దకళ్ళను మరింత పెద్దవి చేసి తిప్పుతూ అడిగింది.

అంటే మూడురోజులనుండీ డబ్బులు లేవని చెబుతున్నదంతా ఉత్త నాటకమని రుజువుచేసేందుకేగదా! అయినా అంత అనుమానం ఉండికూడదు మనిషికి. ఫస్టొచ్చేసరికల్లా జీతం డబ్బులు మూడొందలూ సుశీల చేతికే యిస్తున్నాడు. తనక్కావలసిన పదో పరకో తిరిగి ఆమే యిస్తుంది. జీతానికి మించి పై ఆదాయం తనకులేదని అందరితో బాటు సుశీలకూ తెల్సు

పోనీ యేదైనా మందుల బిల్లు మధ్యలో వచ్చిందనుకున్నా పెట్టిన ఆర్నెల్లకు గాని చేతికిరావి మందుల బిల్లుల సంగతికూడా ఆమెకు తెల్సు.

పోయిన నెల కొన్న పాతిక రూపాయల మందులూ అప్పుడే అయిపోయాయి. ఆ డబ్బును గురించి మాత్రం ఆర్నెల్లూ కళ్ళు కాయలు కాచేట్టు ఎదురు చూడక తప్పదు.

ఇకపోతే- పెళ్ళయిన మరుసటి నెల నుండే యింటికీ, పెట్టెకీ ఒకటే తాళం కావడంతో, దాన్నిగూడ ఎప్పుడోగాని ఉపయోగించకపోవడంతో తాళాలు వప్పజెప్పే పరిస్థితి ఏర్పడకపోయినా, జీతం మాత్రం వప్పజెప్పేవాడు! అప్పట్నుంచీ నెయ్యిమొదలు ఉప్పువరకూ, ఇంటిదెమొదలు తోటకూరవిస్కకీయిలాసిన గాకే వరకూ అన్నీ ఆమే చూసుకుని ఖర్చు చేసేది.

"ఖర్చుపెట్టగానే సరిగాదూ. లెక్కలు కూడా రాయాలిసుమా!'' అని తనన్నప్పుడు సుశీలకు కోపం వచ్చింది. వచ్చినా మరుసటి నెలనుంచీ అణా పైసలతో లెఖ్ఖలు రాసి చూపించేది!

కానీ అవన్నీ తనకెందుకు? లెక్క చూచుకోకపోతే అన్నిట్లోనూ ఎక్కడేనా ఎవరికేనా ఎక్కులియ్యవచ్చు. ఒక్కొక్కప్పుడు ఖర్చుచేసిన పైకం లెక్కకు తేలక పోనూవచ్చు. అందుకే రాయమన్నది కూడ! అంతమాత్రందానికి ఆ దేదో ఆమెను నమ్మనట్లు భావిస్తే ఇంకెందులో పడ్డం?

మొన్నటికి మొన్నా అలాగే. జీతాలందుకున్న ఐదోరోజు ''యేవండీ. అందరికీ యిచ్చెయ్యగా నా దగ్గర ఇరవై మిగిలింది. బియ్యం తప్ప ఇంట్లోకేం తెప్పించలేదు" అంది. ఆ మాట విన్నప్పుడు తనగుండె ఎలా కొట్టుకుందనీ! మిగలక పోతే తనుమాత్రం ఎక్కడనుండి తెస్తాడు! అప్పుచేదామన్నా నెలాఖరుకాదు. అయిదో తారీఖునే అప్పడిగితే మొఖంమీదకాదు నోట్లో వుమ్మేస్తారు. ఉమ్మితా అప్పిస్తారా అంటే అదీ వుండదు.

''ఏంచేశావదంతా. ఇలా ఖర్చుపెడితే నా వల్లకాదు. రేపు ఫను జీతం అందుకుని ఎక్కడికన్నాపోతాను. దాంతో మీకు డబ్బు విలువ, నా విలువా కూడా తెలిసొస్తుంది" అంతే! అదేమాట తనన్నది. మూడొందలు తెచ్చుకుంటున్నవాడు ఆ

మాత్రం అనకూడదా యేం? ఆ మూడొం దల కోసమే ఆఫీసులో ఎన్ని తిట్లుతినాలో ఎందర్ని కాకాపట్టాలో పనెక్కువైతే ఎన్నిరాత్రులు ఓటీ లేకుండాపనిచెయ్యాలో యివన్నీ ఆమెకేం తెలుస్తాయి;

పొద్దున్న పోయి అర్ధరాత్రొస్తారు. ఓటీ ఎక్కువే వుంటుందంటారు అంతా. అది పట్టుకుని గదమాయించేస్తే నేనేం చెప్పను?

"ఆ మాటే మా ఆఫీసర్నడుగు" ఇది పిడికి. ఇదీ మిగిలింది. ఎలాగం మరి?" అంటే ఎలావుండేది. పాపం తనుమాత్రం యేం చెయ్యగలదని న పెట్టుకుని నాలుగు రాళ్ళు పుట్టించవచ్చు

అలా చెప్పిందేకాకుండా మరి మూడ రోజులవరకూ మాటామంతీలేదు. పైగ కూరన్నా లేకుండా వడ్డన.

మూడోరోజు తెగించి యేం అని అ గితే 'కూరలెలా మండిపోతున్నాయె మీకేం తెల్సు? రోజూ కూరైతే యెల

---

మనిషి కోర్కెల పుట్ట!

కానీ కనీసపు కోర్కెలు తీరని మనుష్యులు కూడా వున్నార పవిత్ర భారతం అనే ఈ దేశంలో!

---

అనాలనిపిస్తుంది. అంతకంటే తనుమాత్ర మేం చెయ్యగలదు? ఆ కష్టనష్టాలన్నీ ఆమెకెలా చెప్పుకోడం. యింతకీ తప్పై మేదీ?

"మీరలా ప్రతిదానికీ ఖర్చడిగితే నే చెప్పలేను బాబూ అంతకంటే మీరే దగ్గ రుంచుకొని ఖర్చుపెట్టండి తెలుస్తుంది. అంతేగాని తగలేశావ్ అని నన్నంటే నే పడను" అంది విసురుగా. ఆయినా అదా పరస? అలాగ చెప్పేది?

"యేవండీ! ఇదుగో మీరిచ్చింది. ఇ ది బియ్యానికి. ఇది పాలవాళ్ళకి ఇది పాడికి. జరుగుతుంది సంసారం? ఆ కూరలదా దగ్గర అరువు పుచ్చుకుని దాంతో నేనర లేనుబాబూ! అంతకంటే చారునీళ్ళ పోసుకుతింటే సరి!' అంది. బా గా అంది. అలా అంటే తనుమాత్రం కాద టాడా? రోజుకు దగ్గరదగ్గర రూపాయవ తుంది కూర ఖర్చు. ఎలా చూసినా నెలకు పాతిక- ఎక్కడ మిగిలేదిసింది?

రెండురోజులు రాజీపడ్డ తర్వాత మళ్ళీ గొడవ-

"మీ చాకలి వెధవా నెలకో రేవు పెడ తాడు. నాకా వున్నవి ఆరు చీరలు. ఈ

రేవుకో మూడు. ఆ రేవుకో మూ డు. అందులో రోజూ మావాడి ఉచ్చతో ఊరేవి రెండు- నేనెలా చావను? ఈ నెల నాకు మరో నాలుగు చీరలన్నా కొనకపోతే కుద రదు. అందులోనూ వచ్చేది చలికాలం- గడుపుకోలేను-'' ఇదీ వరస- నిజమే! ఆమె చెప్పిందంతా క ర క్టే! రాత్రులు చంటాడి ఉచ్చతో తడిపిన చీరలతోనేగడి పేస్తోంది. చలికాలం మరీ ఇబ్బందేమరి! తనకీ ఆలోచన ఎప్పుడో వ చ్చిం ది. కొనాలి. తప్పదు. కానీ డబ్బో! ఆ మందుల బిల్లు వచ్చినా బాగుణ్ణు- బోనసు రావడానికి యింకా రెండు నెలలు పై ముంది. ఈలోగా ఎన్ని దుప్పట్లు చిరుగు తాయో-ఎన్ని తువ్వాళ్ళు మాయమౌతాయో ఎన్ని చొక్కాలు తనువులు చాలిస్తాయో యేమో! అంత ముందుచూపున్నా కష్టమే మరి!

''మీకంటే నాలుగు చొక్కాలేవున్నా ఇంటికొచ్చిన వెంటనే ఒంకీకి తగిలిస్తారు. మళ్ళీ బయటికెళ్ళేప్పుడు భుజాన్నేసుకుం టారు. మా కలా కుదుర్తుందా? యీతడీ, ఈ రొచ్చూ. రోజుకు రెండుసార్లు తడి పితే చివికిపోకేమౌతాయి? ఇంతకీమాట్లా డరేం? పోనీ పెళ్ళికి కొన్న ఆ రెండు టెరికాటన్ చీరలు కట్టేసుకోనా? మళ్ళీ బయటికెక్కడికన్నా కట్టుకు వెళ్ళాలంటే మరేంవుండవు. ఆ పైన మీ యిష్టం!'' సుశీల అభిప్రాయం మంచిదే కావచ్చు. కానీ అడిగే తీరులో ఆ దండింపేమిటి? యేమన్నా అంటే వస్తుంది పేచీ-


''సరేలే- రేపు ఫస్టుకెలాగో ఒక చీర కొంటాలే'' అంటే పోనీ తను వంతో షించాలా- ''ఒక్కటి నాకేం అక్కర్లా. కొత్తదొచ్చేసరికి ఒక పాతది పోతూంటే నాకేం సుఖం? కొంటే నాలుగు కొనండి. లేకపోతే మానెయ్యండి'' అంటుంది. యింకేమనడం?

మౌనంతోనే సుశీలనిగెలవాలి. రెండు రోజులుగా మనసులు బాగోలేవుగదా. పోనీ కూరల.మార్కెట్టుకు కల్సివెడితే కొంత హాయిగా వుంటుంది. ఎలానూ తనదగ్గర మొన్న వాళ్ళన్నయ్య ఇచ్చిన పది వుందిగదా అప్పుతీసుకోవచ్చు అను కుంటే చీరతీసికట్టుకోబోతున్నదల్లా 'మీ దగ్గిర డబ్బులుండకపోతే వన్నెందుకు బయల్దేరమంటారూ?' అంటుందా? ''అది కాదు సుశీలా! నిజం! నీ దగ్గరే అప్పు

---

※ N. C. C. ఆఫీసర్:- ఏమోయ్ రాజూ నీవు N. C. C. లో ఎందుకు చేరదలుచు కున్నావ్?

రాజు: ''టిఫిన్ కోసం''




పుచ్చుకోవాలనుకున్నా! రేపు ఫస్టుకి యిస్తాలే'' అంటే నమ్మాలా!

''పోదురూ మీ అబద్ధాలూ మీరూను'' అంటూ విసురుగా వెళ్ళిపోయింది.

''చివరకి సంసారం నాన్నా పురీ రవుతుంది. నాదగ్గర లేవన్నా నమ్మవేం! ంటే నీలా నాకు దాచుకోడం చేతకాదు. ఈ మాటలు కొంచెం కోపంగానే వచ్చాయి.

చీరకట్టుకు వచ్చినదల్లా తన కోపం ాటోలు క్షణంలో వెళ్ళి చీర మార్చేసు ని పుస్తకం పట్టుకుపోయి పెరట్లో ూర్చుంది.

సుబ్బారావు ఆలోచనల్లోంచి తేరుకు న్నాడు. గదంతా చీకటితో నిండివుంది. ైటు వేసుకుందామనుకుంటూనే, పోనీ యిలాగైనా కొంత ఆదా అనుకుని ఆ పనినుండి విరమించుకుని ఆలోచనల్లో మునిగిపోయాడు.

నాలుగేళ్ళకు పూర్వం సుశీలను తనకు తెలియదు. తను సుశీలకు తెలీదు. పెద్దల ద్వారా పెళ్ళికారణంగా యిద్దరూ కలిశారు సంబంధం బావుందనుకున్నారు యిరు పక్షాలవారూ.

''ఎర్రగా సన్నగా బావుంది'' అనుకున్నాడు సుబ్బారావు.

''అబ్బాయి అర్భకమైనా బాగానే వున్నాడు అనుకుందామె.

''జంట బావుంది'' అన్నారందరూ పెళ్ళయాక.

పెళ్ళవటంతోనే తమ తమ గూళ్ళ

లోంచి ఎగిరి వేరే అద్దె గూటిలోకి మరో కూళ్ళో ప్రవేశించారు దంపతులు.

అలాగే కొత్తకాపరంలోకి అడుగు పెట్టారు సుబ్బారావూ సుశీలా. యేడాది తిరిగేసరికల్లా సుపుత్రుడు!

గదిలో లైటు వెలిగించి వంటింట్లోకి వెళ్ళిపోయింది సుశీల. కంచాలూగిన్నెలూ పెద్దపెద్దశబ్దంతో సుబ్బారావుని ఈ లోకం లోకి తెచ్చాయి.

కడుపులో ఆకలి కావ్‌మంది. ఎక్కువ ఆకలేస్తే సుబ్బారావుకి తేన్పువస్తుంది. ఆటువంటి సమయాల్లో "భోజనం యిప్పుడే అయినట్లుంది" అన్నవాడూ లేకపోలేదు. కానీ అప్పుడు సుబ్బారావుకి ఆకలికంటే కోపం ఎక్కువౌతుంది.

"అన్నంపెట్టాను" సుశీల మాటలు వంటింటి గుమ్మందగ్గరమండి వినిపించాయి. దగ్గరకొచ్చి పిలిస్తే వెళ్ళనుష్టుగా తినే ఆకలి వుంది. కానీ ఆమె మాట తీరును చూస్తే తినకపోతేనేం అనుకొని ఊరుకున్నాడు. సుశీలకూడా అప్పుడంతే కన్నా ఏమనలేదు. అయిదు నిముషాలు పోయాక "పిలిస్తే మిమ్మల్నికాదూ. ఎన్నిసార్లరవాలి? అంది. పుండు మీద కారం జల్లినట్లయింది సుబ్బారావుకి. కానీ తగువేసుకుంటే నష్టపోయేది తనే. కడుపులో యిప్పటికే పేగులు చుట్టుకుపోతున్నాయి. సుశీలతో వాదిస్తే యిక పస్తే. తను తినొచ్చి పడుకుని 'పిలిస్తే వచ్చారు గాదు. పైగా తగువేశారు. మీ అన్నం మీకు పెట్టడానికీ పెట్టకపోవడానికీ మధ్య నేనెవర్ని" అంటుంది మర్నాడు.

అందుకే సుబ్బారావు అటువంటి పరిస్థితిని కల్పించదలచుకోలేదు. రాజీకిరావాలనే ప్రయత్నంతో మాటల్ని హాస్య ధోరణిలోకి మార్చేశాడు.

నవ్వేనూ. ఆనందాన్ని ఆపుకోలేని మనిషి సుశీల అది అతనికి బాగా తెల్సు.

"అన్నంపెట్టానూ అంటే ఎవరికని? ఎవర్ని ఉద్దేశించి అనుకోవాలి?"

"ఇంకెవరితో అంటాను ఈ ఇంట్లో "పసినాగన్న ఉన్నాడా?"

"బాగుంది వరస- చూస్తుంటే ఆకలిగా వున్నటు లేదు- ఆఫీసులో ఎవరో ఆర్పు యేదో పార్టీ కొట్టేవుంటారు, నేనాకలితో మాడిపోతున్నాబాబూ!"

సుశీల మాటలనదను చేసుకున్నాడు సుబ్బారావు.

"పోనీ నన్ను వుద్దేశించే అన్నావనుకో అన్నం పెట్టాను రండీ అనొచ్చుగా—"

ఈ సారి సుశీల లేచింది—

'రండీ అంటే నన్ను 'రండీ' అంటావా? అది తిట్టు అని అంటిరి. పైగానే నలాపిలవలేదని వింటెందుకు?"

సుశీల మాటకు నవ్వొచ్చింది సుబ్బారావుకి—

సుబ్బారావు తూర్పువాడు సుశీల పడమటి పిల్ల వాళ్ళ మాటలలో ఎంతో తేడా వుంది.

యే మైతేనేం సుబ్బారావు లేచి కాళ్ళు కడుక్కొని పీట మీద కూర్చొని అన్ని గిన్నెల వంకా చూశాడు. కూర చేసిన జాడ ఎక్కడా లేదు.

"రేపు పేపర్లో వేయిస్తే బాగుణ్ను" లోపల అనుకోవలసింది విట్టుగా పైకే అన్నాడు.

'యెది ఈ 'రంపి' గురించా లేక నా చీర గురించా" అంది సుశీల అదే ధోరణిలో.

'కూరగిన్నె కనబడక పోతేనూ....' నశిగాడు సుబ్బారావు 'అదెందుకు మధ్య? కూరల కెళ్దామని తగువేసుకున్నారుగా ఈ రోజు కంది పొడుమే మరి."

"పొడుమేమిటి పొడుం ముక్కుపొడుం లాగ నాకు మాత్రం కంది గుండ వెయ్యి" సుశీల మాటను ఎత్తిపొడిచాడు.

'గుండో ముండో నాకదేం తెలీదు నే చేసి దబ్బుకెత్తింది కంది పొడుం మాత్రమే కావలిస్తే వేస్తా పట్టండి"

సుబ్బారావుకి మరో పాయింటు దొరికింది దాంతో తన ధోరణి నాప దల్చుకో లేదు.

"పొడిట పొడి ఉంగరంలో వేసుకునే పొడిలా"

సుశీల క్షణంపేపు మాట్లాడక పోయేసరికి సుబ్బారావు కాలరెత్త బోయాడు. సమయావికా కాలరు తాలూకా చొక్కా వంటి మీద లేకపోయింది గాని అంత పనీ చేసేవాడే।

"అతి తెలివికి సంతోషించాం గాని ఉంగరంలో వేసుకునేది పొడిగాదు దాన్ని రాయంటారు కావలిస్తే ఎవర్నన్నా అడిగి రండి"

సుశీల పుంజుకుంది దెబ్బకు దొరక్కుండా.

'రాయంటే తెలీదూ రోడ్డేయించటానికి మున్సిపాలిటీ వాళ్ళు ఎన్నికల ముందు మన సందు మొదట్లో పోయించలా ఆవీ రాళ్ళంటే ఇంకా అక్కడే వున్నాయి కావలిస్తే చూడు అవెక్కడా ఉంగరాల్లో పేయించుకోరు' సుబ్బారావు యింకా గొంతు మూయనే లేదు సుశీల అందుకొంది.

'రాళ్ళూరత్నాలూ' అంటూ రెవరన్నా పౌళ్ళూ రత్నాలూ అనరు. కావలిస్తే బంగారపు షాపాయన్ని కనుక్కోండి ఎలాగూ నగలూ, గాజులూ చేయించేది లేదు ఈ విధంగా నన్నా బంగారపు షాపులోకి వెళ్తారు" అంది సుశీల

ఆ దెబ్బతో కూలి పోయాడు సుబ్బారావు కూలి పోయి ఓటమిని మౌనంగా అంగీకరించి కంది పొడుమే వేసుకు తిని లేచాడు.

వారం రోజులు గడిచాయి.

సుబ్బారావు, సుశీల మధ్య చిన్న చిన్న తుంపర లేగాని పెద్ద తుఫాను చెలరేగ లేదు.

ఉన్నట్టుండి ఓ రోజు సుబ్బారావుకో సంతోష వార్త తెలిసింది. దాంతో తనా శ్చర్య పోయి. కొయ్య బారి పోవోయి తమాయించుకు వూరుకున్నాడు.

సుశీల తనమాట కెదురు చెప్పక, కోరిక దాంపత్యం సాగించినా; చిన్నప్పుడు కాలేజీలో తను ప్రేమించిన ఫలానా వసుంధర యిప్పుడొచ్చి పెళ్ళి చేసుకోమ్మన్నా తను ఓవర్ టైం పని చేసిం దానికి ఆఫీసు వాళ్ళు ఎలవెన్సు యిస్తామన్నా, తన సీటు మారుస్తున్నా రన్నా. ప్రభుత్వం జీతాలు హెచ్చించి ధరలు తగ్గిస్తోందన్నా. రూపాయకు కిలో బియ్యం క్యూలో కాకుండా విడిగా దొరుకుతున్నాయన్నా హర్యానా లాట్రీలో ఫస్టు ప్రయిజొచ్చిందన్నా, ఎప్పుడో పోయిన తాత మళ్ళీ కళ్ళముందు కన్పించి అతను పేకాటలో పోగొట్టుకున్న ఆస్థిని తనకు యిస్తానన్నా సుబ్బారావంత ఆశ్చర్య పడే వాడుకాదు.

కానీ వీటన్నిటి కంటే ఆశ్చర్యమైన విషయం అర్నెల్ల వరకూ రాదనుకున్న మందులకొన్న డబ్బు వచ్చిందనడం ప్యూను యీ సంగతి చెప్పగానే ప్యూన్ నీ తన చెవులనీ నమ్మకుండా కళ్ళమీద నమ్మకాన్నంతా పోగు చేసి స్వయంగా

---

* (ఒకడు వంకర మెడ వ్యక్తితో ఇలా ప్రశ్నించాడు)

ఏ రోయ్ నీవు కూడ "దేవానంద్" వయ్యావన్నమాట!

వంకర మెడ వ్యక్తి:- కాదురా బాబు "మెడ నరం" పట్టిపస్తున్నా.




వెళ్ళి మెడికల్ బిల్‌లో వున్నది తన పేరో కాదోనని చూశాడు తనదే ఇంకేం! వెంటనే సంతకం చేసి పాతికా తీసుకొని పొద్దున్న ఖర్చుకోసం అప్పారావు దగ్గర అప్పు తీసుకున్న పది పైసలూ ప్యూన్ చేతిలో పడేశాడు.

సీటుకొచ్చి కూర్చున్నాడన్న మాటే గాని సుబ్బారావుకి పనేం చేయ బుద్ధి కాలేదు, ఇంత తొందరలో యీ డబ్బెలా తన చేతి కొచ్చిందో ఆలోచించి దర్యాప్తు జరిపితే తేలిన సంగతేమిటంటే అంతకు ముందు పాతుకు పోయిన చిత్ర గుప్తుడు నెల్లాళ్ళ సెలవుతో వెళ్ళాడని. అతని స్థానంలో ఓ 'దుర్మార్గుడు' వచ్చి అతని సీట్లో పేరుకు పోయిన బిల్సు అన్నిటినీ చెల్లా చెదరు చేసి, రెడ్ టిక్కులు కొట్టి పంపివేసి హాయిగా బీడీ కాలుస్తూ కూర్చున్నాడని. విదితమైంది.

'మహానుభావా నీలాంటి వాడా సీట్లో వుంటే ఎన్ని రోగాలొచ్చినా సంతోషంతో స్వీకరించగలం' అనుకున్నాడు సుబ్బారావు. పోనీ ఆ కొత్తాయనకి శుభ సందర్భంలో ఓ కాఫీ పోయిద్దామనే ఆలోచనొచ్చినా యేమో చెప్పలేం అసలే దుర్మార్గుడు ఇటు వంటి చిన్న రకం కాకాలకి లొంగక పోవచ్చు లొంగినా ఫలానా బ్రాండ్ బీరు గాని విస్కీగాని పోయించు గురో అంటే! అందుకే చప్పున ఆ ఆలోచన నుండి పారి పోయాడు (పైన 'దుర్మార్గుడు' అని ఎందుకన్నామూ అంటే ఎప్పటి పని అప్పుడు చేసుకుని టైం ప్రకారం మాత్రమే వస్తూపోతూ సీటును అప్ డేటు చేసుకునే వారిని చూస్తే చాల మంది 'బరువు'ల ఆశించే వారికీ చిటాలు కదల్చని చిత్ర గుప్తులకి. నచ్చడు అటు వంటివాడు ప్రభుత్వానికి మంచి చేసిన

కొద్దీ వీరి దృష్టిలో పరమ దుర్మార్గుడి కింద లెక్క.

ఈ విధమైన ఆలోచనల అనంతరం ప్యూన్‌చేత ఓ స్ప్రింగ్ టీ తెప్పించు కొని తాగి ఓ సిగరెటు కాల్చి కూర్చు న్నాడు సుబ్బారావు.

సుశీలను తల్చుకుంటే జాలేసింది- పెళ్ళయిన చాలారోజులకుగాని తన కోరిక లను బయటపెట్టని అమాయకురాలు- పెళ్ళి చేయబట్టి పిల్లలతల్లయిందిగాని లేకుంటే చిన్నపిల్లే.

ఏమైనాసరే ఈ పాతికలో ఓ యిరవై పెట్టన్నా ఆమెకో చీర కొనాలి. అంద మైన అంచుకల తెల్లచీర- యింటికి వెళ్ళి వెళ్ళగానే ఆశ్చర్యపడేట్లు ప్రయాణం కట్టించి ఆమెకు నచ్చిన చీరనే కొనిపించి అక్కడనుంచలా ఓ మాంచి పిక్చర్‌కి తీసుకుపోవాలి.

వెధవది ఎప్పుడూ ఉండేదే ఈ డబ్బు సమస్య. సుశీల చెప్పినట్లు ఈ వేడిపో యాక ఈ వయస్సు ఈసరదాలు రమ్మంటే వస్తాయా? వచ్చినా తీర్చుకోబుద్ధవుతుందా?

ఆలోచనలతో సుబ్బారావు బుర్ర భూ గోళంలా తయారయింది.

ఎప్పుడూలేనిది నాలుగున్నరవగానే లేచి బయలుదేరాడు, మూర్తి, మిగతా వాళ్ళు ఒకటే విట్లూ గోలా- ఆఫీసు తాళాలు తనకందించి వెళ్ళిపోబోతున్న ప్యూన్‌కూడ ఆశ్చర్యబోయి "అమ్మ గారు పుట్టింటికెళ్ళేరేటి బా బు గా రూ? అంటూ విస్టేశాడు.

ఎందరేమన్నా చలించలేదు సుబ్బా రావు. బ్రేకులు సరిగా పట్టడం లేదనే విషయంకూడ మర్చిపోయి తొందరగా సైకిలు తొక్కుకుని యిల్లు చేరాడు.

గుమ్మంలో అడుగుపెట్టేడో లేదో యిల్లెగిరిపోయేట్లు కేకలు వినిపించాయి.

"అదేటండమ్మగోరూ! కితం నెల యియ్యాల్సిన బాకీ యియ్యకపోతే ఎలా గండీ! గేదిని తోలుకొచ్చి పోసినంత కాలం పోయిందనుకున్నారు. మానిపించే సిందిగాక డబ్బులుగూడ మా మొగాన్నె య్యకపోతే ఎలా సస్తావనుకున్నారు ఇదేటియాపారమనుకున్నారా మరోటఅను కున్నారా - తిండిగింజల్లాగే గడ్డిపరకలు కూడ కరవై పోయినాయి. మీ పేనాని ఉసూరుమని నోరులేని గొడ్డు సస్తాది. యియ్యాల బాబునడిగి నా డబ్బు నాకాదే శారా సరేసరి- నేపోతే అనక పరువు దక్కదు!"

పాలమనిషి అరుపుకు సుబ్బారావు గుండె అరంగుళం కిందికి జారింది. ఆ పాళాన పౌరుషంకూడ ముందుకొచ్చింది. ఆలగాజనం! డబ్బిచ్చినంతకాలం మం చిగా దేవుడంటారు. ఏ మాత్రం అటూ యిటూ అయిందా పరువుతీసి బజార్లో పెడతారు.

స్థంబానికానుకుని దానికి సర్ది చెప్పలేక సతమతమయ్యే సుశీలను చూస్తే జాలేసింది. పాపం! తనకంటే ఆమె దే ఎక్కువ కష్టం. ఇందర్ని సమర్ధించుకు రావాలి. అందులోనూ మధ్య తరగతి కుటుంబమంటే మాటలా?

పాలబాకీ నెలనెలా పెరిగిపోతోందని, ఉన్నదాంతోనే సరిపెట్టుకుంటానని చెప్పి ఒక పాలవాడిక మాన్పించేసింది సుశీల. పాలంటే తీసుకోడం మానేసిందిగాని దానికివ్వాల్సిన బాకీ ఒక్కసారి ఎక్కడ తేవడం?

పాపం సుశీల ఒక్కతే అటు వాళ్లకి యిటు తనకి మధ్య నలిగి పోతోంది. సుబ్బారావులో సుశీలపట్ల ఎనలేని జాలి పుట్టుకొచ్చింది.

యేమైనా సరే దాని బాకీ దానికి తీర్చేస్తే గొడవ వొదిలి పోతుంది అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా సైకిల్‌కి స్టాండు వేసి వచ్చి 'ఎంతవ్వాలేమిటి' అనడిగాడు.

'అయమ్మనడుగు తెల్దేటి" దాని మాట, వాటం చూస్తుంటే ఆఫీసర్ని కూడ నువ్వు అనేట్టు వుంది అనుకున్నాడు సుబ్బారావు తనకు ఆఫీసరి మీదుండే భయభక్తులను పునస్కరించుకుని

సుబ్బారావు అడక్కుండానే "పావలా తక్కువ ఎనిమిది" అంది సుశీల సుబ్బారావు గుండె మరో అంగుళం కిందికి జారింది. తిరిగి దాన్ని యధాస్థానంలోకి లాక్కుని ఓటుకోసం డబ్బు పంచే త్యాగిలా ముఖం పెట్టి "ఇంతోటి దానికి అంతంత మాట లెందుకూ యింక—" అంటూ ఎనిమిదీ తీసి దాని మీదకు విసిరాడు.

అది మాత్రం తక్కువ తిందా? మొలనున్న పావలా బయటకు తీసి "ఇంతోటిదీ అప్పుడే యిచ్చెయ్య లేక పోనావూ" అంటూ అర చేతిలో ఓ మొట్టు పెట్టి యిచ్చింది.

తను వూహించుకు వచ్చిన ప్రోగ్రాం యిలా పాడైనందుకు సుబ్బారావు కొంచెం విచారించక పోలేదు. అయినా మించి పోయిందే మీలేదు. ఉన్న దానిలోనే ఓ చీర కొనొచ్చునని మనసులోనే సరి పెట్టుకున్నాడు.

స్నానం చేసి కాఫీ తాగుతూ అడిగాడు సుశీలని 'నీ కెన్ని తెల్ల చీర లున్నాయీ అని.

'ఇంకెన్ని? చిరిగినవి నాలుగు చాకలికి పడ్డది ఒకటి—"

"ఇంతేనా పద పద తయారవు చవకలో ఓ తెల్ల చీర కొనుక్కుందాం" అన్నాడు.

యే కళ నుందో సుశీల పేచీ పెట్టలేదు.

"మీకూ నాకూ కలిపా యేఁవిటి ఖర్మ" విస్తుపోయింది. సుబ్బారావుకి నవ్వాగలేదు. ఆగేసరికి వీధి తలుపు చప్పుడైంది

వెళ్ళి తలుపుతీసింది సుశీల. ఓ పెయ్యి లాంటి మూటతో అరసున్నాలా వంగి లోపలికొచ్చాడు చాకలి. సుశీల సంతోషానికి అవధుల్లేవు.

"నిన్ను బతికుండగా చూడగలిగాను రా చాకలీ" అంది.

"మీరా నేనా" అన్నాడు విటు తెలియని చాకలి

కొత్తమాట లెవరివా అనుకుంటూ వీధిలోకి వచ్చి చాకలిని చూసి గతుక్కుమన్నాడు సుబ్బారావు. ఫస్టు వెళ్ళిన వారంలో తెస్తానన్న చాకలి యిప్పుడు తేవటం చూస్తే కోపమొచ్చింది. బట్టలన్నీ లెక్కచూసుకుని పెట్టెలో సర్దింది సుశీల.

మాసిన బట్టలు మూటగట్టాక 'డబ్బు బాబయ్యా' అన్నాడు చాకలి. సుబ్బారావులోని కోపం విజృంభించింది.

"ఇప్పుడట్రా తేవడం? నెల కెన్ని రోజులు?"

"ఆదేటండీ బాబయ్యా ముప్పయ్యి"

"రోజులుకాదు. రేవులు."

చాకలి తలొంచుకున్నాడు.

"నెలకో రేవు పెట్టడమే కాకుండా నెల మధ్యలో డబ్బెలా వస్తయ్యనుకున్నావ్?" సుబ్బారావు రెచ్చిపోయాడు.

"నేనేటి సెయ్యను బాబయ్యా! ఎండగాస్తేనా? వూఁ వర్సం- ఎదవ్వాన ఒగ్గితేనా? నాకు మాత్తరం డబ్బు సేదేటి?" చాకలి మాటలింకా పూర్తికాలేదు.

"పోన్లెండి పాపం- యింకా వచ్చేడు నయం-" అంది సుశీల లోపలినుండే.

"డబ్బు ఫస్టుకే" సుబ్బారావు అక్కడినుంచి కదిలాడు.

"అలాగనకండి బాబయ్యా! చాకలి కారంకూడా అప్పుదెచ్చినాం. మీకు డబ్బియ్యకపోతే యింటికాడ పెళ్ళాం పిల్లలు వస్తే—"

చివరిమాట విని లొంగిపోయాడు సుబ్బారావు దానికర్థం చాలా మందికి తెలియకపోయినా తను అనుభవ పూర్వకంగా తెల్సుకున్నాడు. బట్టలు లెక్కచూసి వాడి కివ్వాల్సిన పది రూపాయల చిల్లరా వాడికిచ్చి పంపి కుర్చీలో కూలబడ్డాడు.

"సమయానికి తెల్లచీరకూడా రేవు నుండి వచ్చింది. నేను రెడీ" అంటూ వీటుగా తయారై వచ్చిన సుశీలను చూసి అర్థంలేని నవ్వు నవ్వాడు సుబ్బారావు.

---

❋ ఉపాధ్యాయుడు: "షేక్ స్పియర్" అంటే ఏవర్రా?

విద్యార్థి: మహావీరుడండీ.

ఉపాధ్యాయుడు: ఛ! వెదవ మంచి "సోషలిస్టురా!

# రుక్మిణి మొగుడు

రుక్మిణి అంటే పరంధామయ్య గారి పుత్రికా రత్నం.

అందంలో రత్నం. చదువులో వజ్రం.

ఆ పిల్లకి ఒక అన్న. ఒక తమ్ముడు.

ఇద్దరూ చదువులో చట్టుబండలు.

ప్రయోజకత్వంలో పేడసుద్దలు.

రుక్మిణి ఎదిగింది.

పెళ్ళీడుదాకా ఎదిగింది.

ఎదిగి, ప్రశ్నార్థకంలా "నా సంగతేమిటన్నట్లు" ఆ నట్టింట్లో నిలబడింది.

నివ్వెరబోయారు తల్లిదండ్రులు.

బుర్రలు గోక్కున్నారు అన్నలు.

వాడలో పేరంటాళ్ళు "పెళ్ళెప్పుడని" కనగ్గింజలు షోకుగా నముల్తూ పదే. పదే అడిగేరు. "మాకు పప్పన్నం ఎప్పుడయ్యా పరంధామయ్యా" అని పెద్దలడుగుతుంటే. ఆయనకి పెదవులు విడలేదు.

ఉన్నవాళ్ళందరికీ కొండమీద కోతులు చదవక దిగివస్తాయి.

లేనివాడికి ప్రశ్నే లేదు.

మధ్యవాళ్ళు మాల కాకులకోసం వెతుకుతున్నా. దొరకటం మహా దుర్లభం. పరంధామయ్య పరిస్థితి అలాగే అయింది.

"నా చెల్లెలికి డాక్టరుని తీసుకొస్తాను" అని సొరకాయలు కోస్తాడు అన్న.

"కాదు, ఇంజనీరుని తెస్తాను" అని బీరకాయలు కోస్తాడు తమ్ముడు.

రుక్మిణికి మాత్రం అనుమానం. "అసలు వీళ్ళు పెళ్ళికొడుకు అనేవాణ్ణి తెస్తారా" అని. తల్లిదండ్రులు వ్యర్థ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశలు పెరుగుతున్నాయేగానీ, అవకాశాలు దొరకటం లేదు. వచ్చేవాడికి పిల్లకన్నా ముందు పైసా కనిపించాలి, కంటికింపుగా కనిపించి. పెద్దమొత్తం వీనుల విందుగా కనిపించాలి.

పెద్దవాడు చేసిన ప్రయత్నమూ లేదు.

చిన్నవాడు పడిన కష్టమూ లేదు.

రుక్మిణికి మొగుడు రాలేదు.

ఆలోగా పెద్దవాడికో సంబంధం వొచ్చింది.

తమ్ముడితో వాదించడం మానేసి పెళ్ళి చేసుకున్నాడు.

రెండోవాడు ఎవరితో వాదించాలో తెలియక నోరు మూసుకున్నాడు తల్లిదండ్రులు గుండెలమీద కుంపటిని మోస్తున్నారు.

రుక్మిణి ఎదుగుతోంది.

ఆ అమ్మాయి తోటి ఆడపిల్లల పెళ్ళిళ్లు

---

కాటూరు రవీంద్ర-త్రివిక్రమ్

---

అయినాయి. కాపురాలు చేసుకుంటు న్నారు పిల్లల్ని కంటున్నారు. రుక్మిణి ఆశల మాదిరే చెట్లు చిగురుస్తున్నాయి. ఆకులు రాలుస్తున్నాయి. మోడు వారుస్తు న్నాయి.

చిన్నవాడికి కూడా పెళ్ళి అయిపో యింది.

చెల్లెల్ని గురించి మాట్లాడటం పూర్వమే మానేశాడు.

ఇప్పుడు ఆలోచించటంకూడా మానే శాడు.

కొత్తకాపురం కొత్త కోరికలు. గుబాళింపులు. అతని జీవితాన్ని నింపి వేస్తున్నాయి.

అన్నకిప్పుడు ఒక ఆడపిల్ల.

ఆ పిల్లతో ఆ స్తమానం ఆడుకుం టాడు.

నీళ్లు పోస్తాడు. తల దువ్వుతాడు. పూలు పెడతాడు. గొంతెత్తి కఠోరస్వర ముతో. అపస్వరాలతో లాలి పాటలూ. జోలపాటలూ పాడి అలసిపోతుంటాడు.

రుక్మిణి ఎదుగుతోంది.

వసంతాలను లెక్కిస్తూ ఎదుగుతోంది.

పున్నమికి సముద్రంలా ఉంటుం దామె వయసు మళ్ళని మనసు.

అమావాస్యకి. ఆరిపోలేని దీపంలా మినుకు మినుకుమంటూ ఉంటుందామె ఆశ.


వెలుగు - చీకటి.

ఎండ. వాన.

---

ఫస్టు తారీఖు జీతం అందుకున్న హుషారులో క్లబ్బులో స్నేహితులతో అర్ధరాత్రి వరకూ పేకాడుతూ ఉండి పోయాడు. రమణయ్య ఆట రస వత్తరంగా సాగుతోంది. అప్పటికే రమణయ్య చాలా డబ్బు పోగొట్టు కున్నాడు. ఇంతలో ఓ స్నేహితుడు పడుతూ లేస్తూ వచ్చి "రమ ణయ్యా! పారిపో! నీ భార్య వచ్చేస్తుంది" అన్నాడు కంగారుగా వణు కుతూ. రమణయ్య గుండెల్లో డప్పులు మ్రోగాయి అదిరిపడి లేచి పరుగెత్తసాగాడు వెంట పడింది రమణయ్య భార్య కాంతమ్మ. అనేక వీధుల్లో రేసు గుఱ్ఱంలా పరుగెత్తాడు రమణయ్య. అయినా వదల్లేదు కాంతమ్మ. చివరకు ఒక సర్కస్ కంపెనీ దగ్గరకు వచ్చి ఆగాడు రమణయ్య గేటు దూకి లోనికి పారిపోయాడు. కాంతమ్మ కసిగా రాత్రంతా బయట కాపలా కాసింది. తెల్లవారింది. కాంతమ్మ రమణయ్యను వెదుక్కుంటూ సర్కస్ కంపెనీ లోపలకు వెళ్ళింది. అక్కడ రమణయ్య ఒక బోనులో సింహం కడుపుపై తలపెట్టుకుని నిశ్చింతంగా నిద్ర పోతున్నాడు ఆ సన్నివేశం చూసిన కాంతమ్మ ఉడికి పోతూ "ఛీ! పట్టి పిరికి మనిషి!" అని తిట్టుకుంటూ వెళ్ళిపోయింది.

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.




వెన్నెలలో తాపం.

చీకటిలో తపన.

ఎండలో ఉత్సాహం.

వానలో దిగులు.

అంతలో ఆశనిపాతంలా తండ్రి మరణం.

తల్లి జీవచ్ఛవంలా అయిపోయింది.

రుక్మిణి తల్లి గుండెల్లో తలదాచుకుంది.

రాలే ఆకులకోసం కాలం ఆగుతుందా?

ఆగని కాలం ఆశల్ని నెరవేరుస్తుందా?

రుక్మిణి ఎదుగుతోంది.

ఆమె అందం మెల్లగా తరుగుతోంది.

చిన్నవాడు ఉన్నదాన్ని పంచుకొని విడిపోయాడు.

విడిపోయేముందు తల్లి చెల్లెళ్ళ బాధ్యత చెరొకరు పంచుకోవాలని పట్టుపట్టాడు అన్న.

పెద్దలముందు నిలబెట్టి ఆ మాటలే చెప్పాడు తమ్ముడికి.

తమ్ముడు తీవ్రంగా ఆలోచించి "అయితే అమ్మని తీసుకెళతా" నన్నాడు.

"ఈ ముసల్ది ఎన్నాళ్ల బ్రతుకుతుం ఓలే" అన్న భరోసా.

పెద్దవాడికి చాలా సంతోషం కలిగింది.

"ముసల్ది ఎలాగూ పనిపాటలు చెయ్యదు. రుక్మిణి ఉంటే యిల్లంతా చక్కదిదుతుంది. తిండి దండగలేదు" అని ఆనందం.

రుక్మిణి ఎదగడం మానేసి, ఆలోచించటం మొదలెట్టింది.

దొడ్లో మామిడిచెట్టుంది.

ఆ చెట్టుని బలంగాపట్టుకుని మాధవీ లతఉంది. నీళ్ళుపోస్తూ అనుకుంది రుక్మిణి.

"ఈ చెట్టుకి ఈ మాధవీలతను ఎవరు పాతించారు?"

ఆ లతను అక్కడ పుట్టడం చూసింది తను ఎవ్వరూ నాకించకుండానే. ధృఢంగా పెనవేసుకుపోయిందని.

ఇన్నాళ్ళకు రుక్మిణికి మొగుడు దొరికేడు.



# డబ్బున విత్ ది గాన్ స్టవ్

-హాస్యరూపకం

పురాణం సుబ్రహ్మణ్య శర్మ

సూర్యా : అబ్బ వర్షమే- తువ్వాలందుకో- ఏదీ యిలారా ఈ చొక్కా వూడి రావటం లేదు. కొంచెం సాయం చెయ్యి. హె హె హె - ఉహూ

హూ (పళ్ళు బిగపట్టి మూలుగుతాడు)

సుం : (పట్రువ చొక్కా-చిరిగినదప్పుడు) చూశారా నేనంటున్నాను కొంచం నెమ్మదిగా తీయండని- పట్రువ చొక్కా చిరిగింది. పది రూపాయల చొక్కా.

సూ : నా బొంద - నిన్ను సాయం రమ్మనడ వేఁటి? చొక్కా చింపావు. ఆ క్రిందపడ్డ పెన్నూ కాగితాలూ పర్సూ, తాళంచెవులు అందుకో. అవీ తడిపిచచ్చాయా?

సుం : ఏవిటండీ ఈ ఉత్తరం? ఎన్నాళ్ళయిందొచ్చి—

సూ : ఏవిటా మూతితిప్పడం నువ్వూను గ్యాస్‌స్టవ్ డబ్బుకట్టి తీసికెళ్ళండని వచ్చింది కార్డు అనగా శుభలేఖ.

సుం : మరి ఏవిటి ఆలస్యం? ఎందుకు చెప్పలేదు నాకు?

సూ : మా ఆఫీసులో కామేశ్వరిగారని ఒక ఆడ ఆఫీసరుంది. హైదరాబాద్ నుంచొచ్చింది. ఆవిడకి గ్యాస్‌స్టవ్ అర్జంటుగా కావాలట. మనదావిడకిచ్చి ఆవిడది మనం తీసుకొందాం తర్వాత.

సుం : మనదావిడకిచ్చి ఆవిడది మనం తీసుకుందాం (వెక్కిరిస్తుంది) ఆవిడ ఉద్యోగంకూడా మీ కిచ్చిందేమో కనుక్కోండి. (కోపంగా అంటుంది)

సూ : అంత కోపం దేనికి త్రిపురసుందరీ! యిప్పుడు మూడు వందలు కావాలి. రడీగా మనదగ్గర లేదు. డిఫిషిట్ ఫైనాన్స్.

సుం : మనదగ్గిర ఎప్పుడుంది ఏడిపించిందెండి డబ్బు. మనవి వెధవ మొహాలు. ఓ ముద్దూ ముచ్చట కూడానా?

సూ : మనవి వెధవ మొహాలంటున్నావు నాదికూడానా? మీ వాళ్ళవేనా?

సుం : గ్యాస్‌స్టవ్వో గ్యాస్‌స్టవ్వో అని నేను కలవరిస్తూంటే. ఇన్నాళ్ళకి వస్తే దాన్ని మరొకరికిచ్చేస్తే, నా మనస్సెంత కష్టపడుతుందనైనా ఆలోచించారు కాదు. ఎవరండీ ఆ కామేశ్వరి? కిరగలి దిమ్మకు కన్నాలు కొట్టినట్లు మొహమూ, పిప్పళ్ళబస్తాలా వొళ్ళూ కాళ్ళలా ధన్ ధన్ మనిపిస్తూ నడుస్తుంది ఆవిడేనా?

సూ : ఛా- ఊరుకో- ఆవిడ సన్నగా పొడుగ్గా, తెల్లగా- కోమలంగా.

సుం : ఓహో! షోకుపిల్లి ఆ కామేశ్వరా? దానికి నా మొగుడే లోకువగా దొరికాడా, నా గ్యాస్‌పొయ్యే కావలసొచ్చిందా? (ఆవేశంగా)

డబ్బులేకపోతే నా గాజుల జతయినా అమ్మి గ్యాస్ పొయ్యి కొంటామనగాని ఈ ఛాన్సు నేనొదులుకోను. ఈ అవమానం నేను సహించను.

సూ ; గ్యాస్ పొయ్యి కోసం మంగళ సూత్రాలయినా అమ్మేలాగున్నావ్. ఈ రోజుల్లో నీలాటి అమ్మతల్లులు స్టెయిన్‌లెస్ స్టీలుసామాను కోసం, ప్రెషరు కుక్కరు, సోఫా సెట్టు కోసం. గ్యాస్ పొయ్యికోసం కట్టుకున్న వాణ్ణయినాసరే నడివీధిలో నిలబెట్టి అమ్మేసేలాగున్నారు.

సుం : (నవ్వుతూ-వేళాకోళంగా) మిమ్మల్నెవరు కొంటారండీ - నేనంటే తెలివి తక్కువగా కట్టుకున్నాను గానీ—

సూ ; అందుకే చౌక్కా చింపావుగా- అది సరేగాని గ్యాస్‌స్టవ్ ఎక్కడ పెడదామని నీ ఉద్దేశ్యం?

సుం : ఇప్పుడు దేవుడు గూడుంది చూశారూ. అందులో మీరు నేనూ కూర్చోవచ్చు అంత పెద్దది. దేవుడి సింహాసనాన్ని అక్కడించి తీసేసి, ఇదివరకు కిరసనాయిలు డబ్బా పెట్టే గూట్లో దేవుణ్ణి పెడతాను. ఆ పెద గూట్లో సిలెండరూ గ్యాస్ పొయ్యీ చక్కాపడతాయి.

సూర్యా : బావుంది అయిడియా కాని దేవుణ్ణి కదిపితే ఏమన్నా కీడు తగుల్తుందేమో ఆలోచించు.

సుం : దేవుడెక్కడ లేడు. మీలో లేడా నాలో లేడా గ్యాస్ పొయ్యిలోనూ దేవుడున్నాడు దేవుడంత మీలాగా ఆలోచిస్తాడంటారా. మనం ఆ గూట్లో గ్యాస్ పొయ్యి పెడితే

సూర్యా : ఆ దేవుడే కామేశ్వరి గారిలో దూరి మన గ్యాస్ పొయ్యి అడిగించాడేమోనే కొంచెం ఆలోచించు.

సుం : ఇహ ఆలోచన్లు అనవసరం

---

● చాలా నెమ్మదిగా వెళుతున్న రైలును చూసి, విసుగెత్తిన ఒక ప్రయాణీకుడు ఇంజన్ డ్రైవర్ దగ్గరకు వెళ్ళి "మీరు ఇంతకంటె వేగంగా వెళ్ళ లేరా? అని అడిగాడు.

"వెళ్ళగలను కానీ నేను డ్రైవర్ని కదూ? రైలుతో పాటు ఉండాలి!" అని సమాధాన మిచ్చాడు డ్రైవరు.

—రంకిరెడ్డి రాము. కాకినాడ-3'




మండీ మీకు కామేశ్వరి గారి ఫేవర్ కావాలో నేమ కావాలో ఆలోచించు కోండి గాజులమ్మ యినా గ్యాస్‌స్టవ్వూ ప్రెషర్ కుక్కరూ. రొట్లపళ్లెం. ఎల క్ట్రిక్ రుబ్బురోలూ కావి. తీరా ల్సిందే. సోఫా సెట్టూ గాద్రెజ్ బీరువా. డన్‌లప్ పరుపులూ. డబల్ బెడ్ కాట్స్, కర్టెన్‌లూ. ఉపురికార్దరూ లేకుండా సంసారం వేమిటి?

సూ : చిన్న బంగళా. బుల్లికారూ. టెలి ఫోన్ కూడా అడుగు మర్చిపో యావే. "నేను అప్పర్ డివిజన్ క్లర్క్‌ననుకుంటున్నావా అప్పర్ క్లాస్ అరిస్టో క్రేటు" ననుకొంటు న్నావా? మనకున్నదేదో వున్నది లేనిదేదో లేదు. డబ్బులేనివారికి కోరిక లెక్కువని మనకెందుకు ఇవన్నీ 'లక్షాధికారైన లవణమ న్నమెకాని మెరుగు బంగారంబు మింగబోరు' తెలుసా? 'పరిపూర్ణ సుఖమ్ము అధికబాధలకొరకే'— యివన్నీ వున్నాక యిక మొగుడే విటి. డాన్ క్విగ్జోజెలాగ- నా నెర్వస్ వీణ్ణికూడా మార్చెయ్యా లనిపించవచ్చు. అహం, అనా

నవికాదు. నువ్వు బాగా ఆలో చించు. ఇప్పుడీ గ్యాసుస్టవ్ వ్యవహారమే వుందనుకో- దీని వెనకాతల ఎంత అన్‌టోల్డు మిజరీ వుంటుందో నీకేం తెలుసు? సుఖం వెంటే దుఃఖం. దుఃఖం వెంటే సుఖం అన్నారు పెద్దలు. చౌక్కాచింపావు. ఇంకా ఏం చేస్తావో నని దడగా వుంది నా మట్టుకు నాకు.

సుం : అవును.

సూ : ఇక దీన్ని ధరించకపోవటంసుఖం కాదా. ఈ దిక్కుమాలినచౌక్కాతో పనుండదు. ఆలోచిస్తే యిది సుఖమే-

సుంద : మరి గ్యాసు పొయ్యి కొనడం మానేస్తే?

సూ : నీ చేతి బంగారుగజులు నీ దగ్గరే వుంటాయి. అదిగాకుండా పెళ్లాం చేత గాజులమ్మించాడు వెధవ అని లోకం అనుకోకుండా వుంటుంది. నాకూ నీకూ క్రెడిటూ-

సుం : అంతేగాని మీ ఆఫీసరు కామేశ్వరి ప్లీజయిపోతుందని మీత్యాగానికి- అ మాట చెప్పరు? గప్పు తనమంటే మీదే-

సూ : ఆవిడ ప్లీజయితే ఎవరికొవాలి. కాకపోతే ఎవరికొవాలి? ఆవిడే మన్నా నా మేనత్తకూతురా? నా పెళ్ళావా- ప్రేయసా?

సుం : మరి ఆవిడకి నా గ్యాసు పొయ్యికి కార్డు వచ్చిందని ఎలా తెలిసిందో?

సూ : ఆవిడే కబురంపించింది 'ఫలానా స్టేటు మెంటు పూర్తయిందా' అంటూ- తలపట్టుకుని వెళ్ళాను. తలనొప్పి అడ్వర్‌టైజు మేంటులా వున్న నన్ను చూసి ఏవిటలాగున్నారని పరామర్శ చేసింది. గ్యాసు పొయ్యికి కార్డొచ్చింది ఇప్పుడు దగ్గిర డబ్బులేదు. ఇంట్లో మా ఆవిడ నెలతప్పింది వుంది. దీనికీ దానికీ వో అయిదువందలు అప్పు కావాలి అందువల్ల స్టేటుమెంటు ప్రక్కన పెట్టి అప్పుగురించి ఆలోచిస్తున్నాను అన్నాను.

సుం : నాకు నెలతప్పిందాయని చెప్పారా? ఇదేం న్యాయం- నేను మామూలుగానే వున్నాను గా?

సూ : ఊరికే డ్రమెటిక్ ఎఫెక్టుకోసం. ఆ స్టేటుమెంటు ఎందుకు చేయలేదని తిడుతుందేమోనని అలా చెప్పాను. అంతమాత్రం చేత ఆవిడ నీకేమీ సూడిదలు పట్టుకు రాదులే- భయపడకు.

సుం : ఏమండీ. చెట్టంత మగాడ్ని పట్టుకుని తిడుతుండటండి ఆ ది. ఎంత ఆఫీసరయితే మట్టుకు-

సూ : నువ్వు చౌకా్కా ఉంపగా లేపిది. ఆవిడ ఊడితే సిగ్గా మాకు. నవు కరీ అంతే ఇలమ్ముకున్నాక మాటలు పడక తప్పదు. ఏదో దులిపేసుకు తిరుగుతాం. ఎవ్విరి రోజ్ ఫిల్ హేపిట్సు థ్యాక్స్. లైఫ్ ఈజ్ లైక్ దట్ మైడియర్ సుందరీ—

సుం : పూల్, గల్ అనికూడా అంటుంటుండీ ఆవిడకో్కపంపస్తే?

సూ : ఛఛ- అలా అనదు. మీకు బుద్ధి లేదేవండీ? ఇంత తెలివి తక్కువగా రాస్తారా? ఏ కాలేజీలో చదువుకొన్నారు? ఎప్పుడూ ఈ ఉద్యోగంలోనే వుండిపోదామనివుందా మీకు అవి సాధిస్తుంది.

సుం : నాలాగే అన్నమాట-

సూ : నువ్వు సూపర్ బాస్‌వి

సుం : ఆవిడ పెళ్ళిచేసుకోలేదా?

సూ : ఏదో అప విన్నాను.

సుం : అలా చెప్పండి అందుకే మీరు దకి గ్యాసుపొయ్యి యిచ్చి మంచి చేసుకోవాలనుకొంటున్నారు అప్పనా? నా దగ్గర దచకండి.

సూ : అనుమానానికియిది అంతస్తూ అదీ చూడాలి. ఆవిడ పరమ పతివ్రత విత్ గిల్ట్ లెటర్స్.

సుం : మొగుడు లేడంటున్నారు? మరి పతివ్రతెలాగవుతుందండీ?

సూ : వాళ్లే నీ వేళాకోళం- మనం గ్యాస పొయ్యి యివ్వకపోతే మరిక అ దకి గ్యాసుపొయ్యి దొరకవా ఆఫీసరు- యిలా పోసు చేస్తే అల సడిచుకుంటూ వస్తుం వస్తువు గు ద్రాతికి కాళ్ళుపచ్చి గుచ గు నడివెన్ అన్నట్లు.

సుం : అయితే మీరు మాట్లాడక పూర కోండి చల్లగా గ్యాస్ పొయి కొన్నాక ఉప్పు సత్యనారాయణ వ్రతం వేంకటేశ్వర దీపారాధన చేసుకుందాం.

సూ : ఎందుకూ మీ వాళ్లు బట్టలు పెడ తారా పీటలమీదకూచుంటే.

సుంద : మీకు తెలీదు. పేడ పొయ్యికి కూడా పూజచేస్తారు. యంత్రం అంటే శక్తి. శక్తిని తెచ్చిఇంట్లో పెట్టుకున్నాక కీడు జరక్కుండా శాంతికి చిన్నచిన్న పూజలు జర పాలి. అది ఆడవాళ్ళ ఆచారం. ఆ జికూ్క. మరి మాట్లాడకండి

సూ : (డ్రమెటిక్‌గా) కొనడం ఖాయం అన్నమాట ప్రేయసీ!

సుం : నాధా! విరయంబైన విబద్ధమైన ధరణీ విర్మూలనంబైన. దుర్మర ణంబైన, కృతాంతమైన విజముగా రానిమ్ము కానిమ్ము పో హరియైన కహరుండైన నీరజభవుండభాగ్య తుండిన- పో తిరుగన్ నేరదు నాదు జిహ్వ విను మాధీచర్య వేయే టికిన్.

సూ : అహ్వో- వన్స్‌మోర్! బలిచక్ర వర్తే బలిచక్రవర్తి, మాసుందరే సుందరి.

* *

సుం : (బిగ్గరగా) ఇదిగో ఈ గ్యాసు పొయ్యి ఆరి వచ్చింది.

సూ : మనదగ్గర గ్యాసు ఉంది గావి. దానితో పొయ్యి వెలగదు. పైగా ఆదివారం. నెలచివర, అప్పుడే నీ గ్యాసుపొయ్యికి నెలతప్పిందా?

సుం : ఫోన్‌చెయ్యండి అలా వీధిలో!
వెళ్ళి-

సూ : ఇప్పుడు దీనిమొహాన్ని ఇరవై
మూడు రూపాయలు తగలెయ్యాలి
బిళ్ళకుడుముల్లా.

సుం : నెమ్మదిగా మాట్లాడండి, చుట్టా
లకు వినపడగలదు. కాఫీ నీళ్ళ
యిలా పెట్టానో లేదో అలా ఆ
తగలడింది పగబట్టినట్లు కొంచ
సిలిండర్‌ని కదపండి, వానరాక
గ్యాసు పోకడ తెలియదన్నారు.

సూ : ఏవిటి ఆ సిలిండర్ని అటూ ఇటూ
కదిపి డోలు వాయించమంటావా
విన్నావుకాదు. కిరసనాయిలు స్టవ్
వాలే మనకి- ఒక కాయ కిరస
నాయిలుతో రెండుగోజుల వంట
కాఫీలు, టిఫిన్లు అయిపోయే
మనకి. నాటి రోజులిక రావి
నెచ్చెలా (నిట్టూరుస్తూ) యి
వచ్చాక స్నానానికికూడా కాగుతే
నీళ్ళు దానిమీదే పెట్టి గ్యాసు అ
గొట్టేశావు. వద్దంటే విన్నావ
కాదు,

సుం : పోనీ గ్యాసు అప్పుడుగుదామవా
అంటే అదేవన్నా బొగ్గు
అప్పించ్చుకున్నట్లుకాదే- యింట
నిండా చుట్టాలు రైల్వేజంక్షనల్లే.
వంటంతా ఎలా అవుతుంది? ఏ
దారి? రావే ఈశ్వరా, కావవేవర
సంరక్షించు భద్రాత్మకా!

సూ : నేన్చెప్పినట్టు చెయ్యి. మూడు ఇటుకరాళ్లుపెట్టి, పాత మడత మంచం విరగ్గొట్టి పొయ్యిలో పెడితే, ఈ రోజుకీ, రేపటికీ కూడా కానీ ఖర్చులేకుండా వంట యిపోతుంది. గొడ్డలి పట్రా. మంచం విరగకొడతా- మడత మంచం కల్చర్ నశించాలి

సుం : మడతమంచం పొయ్యిలో పెడతారా? ఇల్లంతా పొగయిపోతుంది. పైగా పనిమనిషికూడా గ్యాసు పొయ్యి అంటయితే తోముతానం దిగాని, పొయ్యిమీద వండేగిన్నెలు మాడిస్తే అది తోమదు. లేబరు ట్రబులు.

సూ : మా తమ్ముడి పెళ్ళానికి యిచ్చేశాను మేం వాడటంలేదంటూ?

సూ : అయితే యిప్పుడు వంటచెయ్యడానికి యింట్లో అగ్గిపెట్టె మాత్రం వుందంటావ్?

సుం : ఏదో ఉపాయం చెప్పండి. నాకు కాళ్ళూ ఆడటం లేదు యింకా కాఫీయేనా కాలేదు. వాళ్లు నిద్రపోతున్నారు.

సూ : గ్యాసయిపోయిందని చెప్పేద్దాం. వాళ్ళే వెళ్ళిపోతారు.

సుం : పురుషప్రయత్నంచేసి సిలిండరు తెప్పించలేరా?

సూ : అదేదో నువ్వేచేద్దూ

సుం : అయితే ఓ పని చెయ్యండి షర్టు వేసుకుని లాంతరు స్థంభం దగ్గర కెళ్ళి కాస్సేపు నిలబడండి. గ్యాసు సిలిండర్లు వేసుకొని వాన్ వెడుతుంటే దాన్ని ఆపుచేసి వాడిదగ్గర బిల్లులుంటాయి యిల్లు మారాం అవి చెప్పేస్తే ఎవరిదేనా మనకి యిస్తాడు. వాణ్ణి బోల్తాకొట్టించటం మీ వంతు. ఆపదలందు ధైర్యగుణం-

సూ : మరి డబ్బో- మనదగ్గర యిాడ్చి తంతే కానీలేదు మరో వారం దాకా జీతాలు రావు పూర్వజన్మకృత పాపం, గ్యాసు రూపేణ పీడిశం-

సుం : ఈ వెధవ సిలిండరు పీడ లాగ డబ్బులు లేనప్పుడొచ్చిన చుట్టాలున్నప్పుడే అయిపోయి కూచుంటుంది వెధవ పరీక్ష. అగ్నిపరీక్షలాగ ఆదివారం దుర్ముహూర్తం చూసుకొని మరీ అరిపోతుంది.

సూ : నేం చెప్తాను. గ్యాసు పొయ్యిని నమ్ముకోవి. ఉన్న కుంపట్లనీ, కిరసనాయిలు స్టవ్వులనీ దానం చెయ్యొద్దని. విన్నావుకాదు. స్త్రీ బుద్ధిః ప్రళయాంతకం అన్నారు ధర్మశాస్త్రంలో.

సుం : వాళ్ళంతా లేస్తే బాగుండదు ఏ గాడిద కాళ్ళయినా పట్టుకోండి.

వెళ్ళండి. సిలిండర్ల వేనకి అడ్డం వెళ్ళి వాళ్ళని మవింటికీడ్చుకు రండి.

సూ : నువ్వోపనిచెయ్యి. మీ బావగారి షర్టు నా షర్టు ప్రక్కన దండెకి వ్రేల్లాడుతోంది. అది తెచ్చి నా కిచ్చెయ్. అది తొడుక్కుని నేను వీధిలోకి వెళతాను. కామిడీ ఆఫ్ ఎర్రర్స్ ఈ ఆదివారం పూట మీ అక్క మొగుడు బావ తప్ప మరో గాడిదకొడుకు కనబడ్డం లేదు. పాపం క్షమించుగాక.

సుం : తండ్రీ ఏడుకొండలవాడా క్షమించు గ్యాసు పొయ్యి కోసం నా గాజులమ్మేశాను సిలిండరు ఖర్చు కోసం చెయ్యరాని పనులు చేస్తున్నాం. ఇది నువ్వే మా చేత చేయిస్తున్నావు. నువ్వే కర్తవి. మేం కర్మలం.

సూ : అవును. గ్యాసుపొయ్యిలో భగవంతుడున్నాడు కానీ వెలగడు. మీ బావగారి షర్టులోనూ భగవంతుడున్నాడు చప్పున కళ్ళు మూసుకొని తెచ్చి— చూడకుండా నిద్ర కళ్ళని తొడుక్కుని అలా వీధిలో కెళ్ళాననీ. నాకిలాంటి మందమతితనం వుందని నువ్వు ఘట్టిగా వాదించు. నన్ను బూతులు తిట్టు నేను కిక్కురుమనను.

సుం : ఇదిగో షర్టు వెళ్ళిరండి.

సూ : నువ్వు ఎదురుగా రావే- శకునం మంచిదయితే రోజల్లా వేయి శుభములు కలుగుగావుత. అ అ లా! అలలా! లలలా!

(విరామం)

సూ : అదిగో వేన్ వస్తోంది. అపాదేమో అడ్డంగా వెళతాను.

(వేన్ వచ్చి సడన్ గా ఆగుతుంది)

వేన్ లోంచి

ఏయ్ కళ్ళు కనడటంలేదా- వొళ్ళు కొవ్వెక్కిందా? కాస్తుంటే కాలో చెయ్యో విరిగేది.

సూ : గుడ్ మోర్నింగ్ సార్. గజచర్మాంబరధరరావుగారికి సిలిండరు పంపిస్తున్నామని మూడురోజుల క్రిందట

---

✻ డాక్టర్: "మీరు పంపిన చెక్ బ్యాంక్ నుండి తిరిగి వచ్చేసింది"

పేషంట్: "మీరు నయం చేసిన రోగంకూడా అలాగే తిరిగి వచ్చేసింది"

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.

చెప్పారు వాళ్ళ ఇల్లు మారారు. నన్ను యిక్కడ నిలబడి మీ పేమ్న అపుచేసి తీసుకు రమ్మన్నారు.

వేన్ లోంచి-

గజచర్మాంబరధరరావు గారిది బిల్లు లేదండీ! ఆదివరాహ నారాయణస్వామి పేరవుంది. గంగాబాయమ్మగారి పేర వుంది కనాకాంబరధరరావుగారి పేర వుంది

సూ : ఆ కనకాంబరధరరావు గారిదేనండీ వెధవ మతిమరుపు. అంత పొడుగాటి పేరు జ్ఞాపకముండి చావదు, యిల్లు మారారు. ఆ సిలిండరిక్కడ తగలెయ్యండి. వెధవ పోలీసాఫీసరు జులుం. ఆ బిల్లు నా మొహాన కొట్టండి డబ్బు నేనిచ్చుకుంటాను! ఆ మేడ మాటాలో బాలాత్రిపురసుందరి అని ఒకావిడ సిలిండర్ కోసం చూస్తుంటుంది. ఆవిడకిచ్చి వచ్చేయండి. ఇదిగో సొమ్ము.

వేన్ లోంచి-

అలాగే సార్! పోలీసాఫీసరు కనకాంబరధరరావుగారు. అలాగే జాగ్రత్తగ యిస్తాం సార్! ఆలస్యమైనందుకు మామీద కోపంచేసుకోవద్దని చెప్పండి సార్! గ్యాసు కోటా ఆలస్యమైంది.

సూ : నే చెప్తాలేవయ్యా ఆయన స్పెషల్ సి. ఐ. డి. ఆఫీసర్. (గ్యాసు)

వేన్ లోంచి-

జాగ్రత్తగా యిస్తాంసార్. యిదుగో రశీదు.

సూ : ఆల్ రైట్. సిలిండరు సమస్య తీరింది. శకునం మంచిదే కాని- ఈ చొక్కా నాదికాదు. ఈ జేబు నాదికాదు. ఈ పర్సు బరువుగా వుంది సాయంత్రందాకా యింటికెళ్ళకపోతేనే మంచిది ఈలోగా యీ పర్సులోంచి తీసిన పాతిక రూపాయలు ఎవరికాళ్ళో పట్టుకుని పంపేసినట్లయినా, నా పరువు దక్కుతుంది పొరపాటునమీ షర్టు వేసుకు వెళ్ళాను అన్నగారూ క్షమించండి, ఇందులో మీ పర్సు గూడా వున్నట్లుంది సారీ ఫర్ది ఇన్కన్వీనియన్స్ యే మనీ ఇన్ కంటాక్స్ పెళ్ళికూతురిలా చెక్కు చెదరకుండా వుంది అని చెప్తాను. అప్పుడు సుందరి మీ మతిమరుపూ మీరూనూ- అని కోప్పడుతుంది. కాని ఈ రోజల్లా పాతిక రూపాయలకోసం వేటాడాలి. వెధవ గ్యాసు స్టవ్వు. నా సంతానమే కాదు. నా మునిమనుమల్లో కూడా ఎవ్వరూ భవిష్యత్తులో గ్యాసుస్టవ్వు వాడకూడదని వీలునామా రాసేస్తా. డవున్ విత్ ది గ్యాస్ స్టవ్...

# గురువును మించిన శిష్యుడు

"నిన్న ఓ సంగతి అడగాలని చానాళ్ళ బట్టి అనుకుంటున్నా. ఏమీ అనుకోరు కదూ గురూజీ" అన్నాడు వైకుంఠం.

"నా కలాంటి అనుకోవడాలు ఇంటా వంటా లేవు నిర్భయంగా అడుగుతేస్కో" అన్నాడు వజ్రపాణి

కొంత సందేహిస్తూ "అప్పుడప్పుడు కొత్త కొత్త అమ్మాయిలతో కనిపిస్తూ వుంటావు. ఈ ప్రియురాళ్లు నీ కెక్కడ చిక్కుతారు. వాళ్ళని ఎలా బుట్టలో వేస్తావు ఆ కిటుకేదో నాకూ చెప్పి పుణ్యం కట్టుకోండి గురూజీ" అన్నాడు వైకుంఠం.

గతుక్కుమని ఫీలౌతూ "అయితే నీ కంట్లో పడ్డానన్నమాట. అయినా నీకప్పుడే ఎందుకు వాళ్ళ జోలి. జీవితం కొన్నాళ్ళు సాగనీవోయ్ ఈ మధ్యనే గదా లాగులు విడిచి ప్యాంట్లు వేస్తున్నావు" అన్నాడు వజ్రపాణి బెట్టుగా.

"అమ్మ....మ్మ మీరలా అంటే ఉరి పోసుకు ఛస్తా. కొత్త కొత్త అనుభవాలకై, అనుభూతులకై ఆరాటపడుతున్నది వయస్సు. అగడం చేస్తున్నది మనస్సు. మీ దారిలో నడచి మీ ప్రతిభా విశేషాల్ని నిలబెట్టి మీ శిష్యకోటిలో పేరు తెచ్చుకుందామని ఉబలాటంగా వుంది గురూ" అన్నాడు వైకుంఠం.

"అమ్మాయిల అభిమానం సంపాదించాలంటే మాటలటోయ్. చెట్టు నున్న కాయా కోసుకోవడానికి. ఎంతో నేర్పూ ఓర్పూ వుండాలబ్బాయ్. దిగితేకాని లోతు తెలియదులే. ముందసలు గురుదక్షిణ ఏమిస్తావో చెప్పు?" అన్నాడు వజ్రపాణి సిగరెట్ కోసం జేబు తడుముకుంటూ.

వైకుంఠం తన జేబులోంచి సిగరెట్ తీసి గురువుగారి నోటికి అందించి వెలిగించాడు.

"అడ్వాన్స్‌గా 'క్వాలిటీ' లో విందు ఆ పైన మీరేవి అడిగితే అదీ. మీ కు అడ్డం ఏముంది గురువుగారూ" అన్నాడు వైకుంఠం.

రైలింజనులా సిగరెట్ పొగ వదలి "మన నగరంలో షటిల్ సర్వీసున్నట్లు నీకు తెలిసే వుంటుంది" అన్నాడు వజ్రపాణి.

"సికింద్రాబాద్ నుండి షంషాబాద్ వరకూ వుందికదా. అయినా మన బిజినెస్‌కి దానికీ ఏంటి లంకె? గోకులాష్టమికీ షేక్ హుసేన్‌కి ఉన్నట్టు?" అన్నాడు వైకుంఠం.

"తొందరపడుతున్నావు శిష్యా! నే చెప్పేది చెవిఒగ్గి విను! పదిగంటల తరువాత రాత్రిపూట డబీర్‌పురా రైల్వే స్టేషనుకు వెళ్లు. ఆఖరుబండికి కొందరమ్మాయిలు దిగుతూ వుంటారు. వాళ్ళనింటికి తీసుకెళ్ళడానికి ఏ మొగుళ్లో, మొద్దులో వస్తుంటారు అలాంటివాళ్లు కొందరికి ఒక్కోసారి రారు. టైంకి మిస్ అవుతుంటారు. బిక్కు బిక్కుమంటూ ఒంటరిగా నిలబడి నేలచూపులు చూస్తూ మగసహాయంకోసం చూస్తూవుంటారు. నువ్వు నెమ్మదిగా అలా అలా వెళ్ళి నోట్లో వేలుపెట్టుకుని చీక్కునే బుజ్జిబాబులా ప్రపంచంలోని అమాయకత అంతా నీ మొహంలోకి తెచ్చిపెట్టుకొని వాటికి నమ్మకం కలిగించి తోడుగా వెళ్ళి యింటిదగ్గర దిగబెడుతూ వుండు. ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒకరు కళ్లెత్తి చూడకపోరు. కత్తు కలపకపోరు. పొత్తుకివ్వకపోరు" అన్నాడు వజ్రపాణి వేదమంత్రం ఉపదేశిస్తున్నట్లు పోజు పెడుతూ.

"ఓహో! తిరకాసు తెలిసింది" అన్నాడు తేలిగ్గా.

"అనుకున్నంత తేలిక్కాదోయ్ వెర్రి వెంగళప్పా! వ్యవహారం బెడిసి కొట్టకుండా చూసుకోవాలి. పీపుసాపు కాకుండా కాపాడుకోవాలి. అందుకే అనుభవం ఉండాలంటాను. పెద్దంలేటి పిల్లల్ని ఓ కంట కనిపెడుతూ ఉండు. తొందరపడితే రసాభాసా అవుతుంది. ఏ నాసిరకందాన్నో చూస్తే దోకొచ్చేదాన్నో ముందు కాస్త కదిపి చూస్తూ మెలమెల్లగ గ్రేడ్ పెంచాలి తెలిసిందా! కుర్రకుంకలకేం తెలుసు ఈ సాధకబాధకాలు. అమ్మాయి నవ్వితే చాలు వాళ్ళో పడిందనుకుంటారు! ఇదేమన్నా క్వాలిటీలో కోడికాలుతిన్నట్లు అనుకున్నావా?" అన్నాడు వజ్రపాణి.

"చూసోద్దాం గురూ నా తడాఖా! వజ్రపాణి శిష్యుడంటే ఏమిటో నీకే తెలుస్తుంది. రేపీపాటికి ఏ పిట్టనో పట్టి నా మజాకా చూపిస్తా! ఓ....కె.... క్వాలిటీకి పద" అన్నాడు వైకుంఠం.

ఆ రాత్రే వైకుంఠం అమ్మాయిల వేటకై కొత్త పెళ్ళికొడుకులా ముస్తాబయ్యాడు. వాళ్ళ నాన్న పెళ్ళికోటు తీసి దుమ్ము దులిపి ఇస్త్రీ చేయించి వేసుకొన్నాడు. ఆ కోటు విలువ దారలతో కొట్టొచ్చేట్టుగా ఉండటమే దానికి కారణం. కాలినడకన బయలుదేరాడు. దారిలో యాకత్‌పురా స్టేషను కనబడింది. టైము చూసుకొంటే పదిదాటింది. డబీర్‌పురాలో దిగేవాళ్ళుంటే ఇక్కడ మాత్రం దిగకుండా వుంటారా ఏంటి. ఈ వాల్టికి ఇక్కడే బోణీకొడదామనుకొని గబగబా స్టేషన్‌లోకి జొరబడ్డాడు.

కొల్లుకుదురు రాజశేఖరరెడ్డి

మరో అయిదు నిముషాల్లో రైల్లో చ్చింది. వైకుంఠం తల దువ్వుకొని కోటు సరిచేసుకొని అమాయకుడిలా మొహంపెట్టుకొని ప్లాట్‌ఫారంపై నిలబడి తనకు రాసిపెట్టివున్న రమణికోసం చూస్తూవున్నాడు బోలెడంతమంది అమ్మాయిలు దిగారు అయితే రక్షకభటుల్లా మొగుళ్ళు కామోసు వాళ్లను చుట్టేసుకొని బయటకు నడిచారు తన రాత సున్నా అయినందుకు హతోస్మి అనుకొంటూ వైకుంఠం ప్లాట్‌ఫారం అంతా సెర్చి చేశాడు ఓ మూల బిక్కుబిక్కుమంటూ నేలచూపులు చూస్తూ నిలబడివుంది ఒక అమ్మాయి. మధ్య మధ్యలో తల ఎత్తి ఎవరికోసమో తెగ ఎదురుచూస్తుంది. గాభరా పడుతున్నట్లు వైకుంఠం పసికట్టి తూనీగలా రివ్వున అటుకేసి పోయాడు.

గురువుగారి హితబోధ గుర్తుచేసుకొని బాణం విసిరాడు లేచిన వేళా విశేష ప్రభావం. వైకుంఠం ఆ అమ్మాయికి నమ్మకం కలిగించాడు. నక్కను తొక్కినట్లు మురిసిపోతూ ఉబ్బిపోయాడు. ఎలాగైతేనేం ఆ అమ్మాయిని వెంటబెట్టుకుని బయటకు నడిచాడు. భూమ్మీద నడుస్తున్నట్లుగాలేదు ఆకాశంమీద ఎగురుతున్నట్లుగా వుంది వైకుంఠానికి. కారణమేమిటంటే ఆ అమ్మాయి అందగత్తె. పెద్దింటి ఆడపడచులావుంది. ఇక ఆ అమ్మాయితో ముందు ముందు చేయబోయే శ్రీకృష్ణలీలలూ. సినిమాహాళ్ళూ, హోటళ్ళూ అన్నీ వైకుంఠంలో గిర్రున తిరిగాయి.

"తలనొప్పితో చస్తున్నానండీ! ఆ కనబడే ఇరానీ హోటల్లో ఒక చాయ్ తాగొస్తాను. అభ్యంతరంలేకపోతే మీరూ రండి" అన్నాడు వినయంగా.

"సరే పదండి" అంది అమ్మాయి తప్పించుకోలేక.

టీ తాగి యిద్దరూ బైటకొచ్చారు. కొంతదూరంపోయాక అదావుడిగా ఒకాయన ఎవరినో వెతుక్కుంటూ వస్తూ వుండటం చూశారు. ఆ అమ్మాయి కళ్ళు మెరిశాయి. అతడు దగ్గరకు రాగానే "ఈ అబ్బాయి లేకపోతే నా గతి ఏమయ్యేదో! సమయానికి తోడు దొరికాడు. లేకపోతే ఆ తుప్పల్లోంచి ఒంటరిగా యింటికి రావల్సివచ్చేది. మీ రెప్పుడూ యింతే అనుకొన్న టైంకి రారు" అంది కోపంగా చూస్తూ.

ఆతగాడు ఆ అమ్మాయి భర్త.

"శిష్యకోటీని బయటకు పంపేసరికి ఈ వేళయింది. దారిమధ్యలో దగుల్బాజీ వెధవొకడు తగులుకొని తోమి వదిలాడు అలిమేలూ" అని వైకుంఠానికి థాంక్స్ చెపుతూ గుడ్డివెలుగులో తేరిపారజూశాడు. వైకుంఠాన్ని చూసి తేలుకుట్టినట్లు ఉలిక్కిపడి "ఓరి నీ తాడు తెగ! నిన్ను దబీర్‌పురా స్టేషనుకు పొమ్మంటే యాకుత్‌పురాకు వచ్చావా!" అన్నాడు వజ్రపాణి కంగుతిన్నట్టు.

# నేను తోడిపెళ్ళాను

**మోహన్ - కిరణ్**

## సావిత్రీ!

ఇన్నాళ్ళ తర్వాత ఇన్నేళ్ళ తర్వాత నాకు మళ్ళీ ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. అయితే ఈమధ్య కాలంలో నీ దగ్గరనుండి రెండు మూడు ఉత్తరాలు వచ్చినప్పటికీ సమాధానం వ్రాయాలనిపించ లేదుసావిత్రీ! ఎందుకోతెలుసా?

లోగడ నేను వ్రాసిన ఉత్తరంలో నేను ఎప్పటికయినా ఎవరితోనయినా లేచిపోవటం జరుగవచ్చునని ఆ రోజుకొరకు ఎదురు చూస్తున్నానని వ్రాశాను. నా ఉత్తరానికి సమాధానంగా నీవు రాసిన పెద్ద ఉత్తరం చదువుకొన్నాను. అందుకనే ఆనాడు లేచిపోయిన తరువాతనే నీకు ఉత్తరం రాద్దామని నీ నుండి సంతోషాన్ని పంచుకుందామనీ ఇంతకాలం రాయలేకపోయాను సావిత్రీ!

నన్ను లేచిపొమ్మని నీవు రాసిన తరువాత నా జీవితంలో తారసపడ్డ వ్యక్తులు నా జీవితానికి సంబంధించినంత వరకు మధు, రామారావులు ఇద్దరి విషయంలో కూడా నేను ఎంచుకున్న తీరులో పొరపాటుపడినట్లు వ్రాశావు నేను లేచిపోదలచుకొన్నప్పుడు మధుతో, రామారావుతో పెళ్ళిప్రసక్తి ఎందుకు తెచ్చావని వ్రాశావు కాగా యిద్దరూకూడా వ్యక్తిగత ప్రతిబంధాలకు, సాంఘిక కట్టుబాట్లకు లోనయి గానుగ ఎద్దుల్లా ఒకే పరిధిలో పరిభ్రమించేవాళ్లు అలాంటి వ్యక్తులను 'నీ ఆశయంకోసం కాదు, ఆశ వాంఛలకోసం ఎన్నుకోవటం పొరపాటని వ్రాశావు

ఒకరు భవిష్యత్తును గురించి కమ్మని కలలు కంటూ హోదా కప్పుకున్న ఘనుడు. కట్టుబాట్లవలయం లోపడి చిక్కుకొని స్వతంత్రంగా ఆలోచించుకునే బ్రహ్మచారి అయితే, మరొకరు సంసారం బాధ్యతలు సాంఘిక వ్యవస్థలకు లోనై చిక్కుపోయే స్థితిలో వున్న సహోద్యోగియుడు. ఈ ఇద్దరిలో ఎవరు నీ పరిస్థితులను నీ సంక్షోభాన్ని నీ అంతర్యంలో చెలరేగే అంతర్యుద్ధాన్ని గురించి ఆలో

చించగలరు? ఆలోచించేతీరిక, అవకాశం అసలు వాళ్ళకెందుకుంటాయి? అంతేకాదు. ఏనాటికైనా నీ ఆశలు నెరవేరాలంటే నీవు ఒక అంతస్తు క్రిందకు దిగాలి- నీ పట్ల నీ వ్యర్థ జీవితంపట్ల సానుభూతి చూపి ఆదుకోగలిగిన వ్యక్తి కనిపించితే నీకై నీవు ఆత్మార్పణం చేసుకోగలిగితే నీ వాంఛ తీరకపోదు. ఇప్పటికయినా లేచిపోవాల్సిన రోజు వచ్చిందనిదా అని సంతోషపడవలసిన రోజు రాకపోదు'' అని ఇంకా ఏమేమో చాలా రాశావు.

నీ పెద్ద ఉత్తరం చదువుకున్నమీదట అంతకుముందు నాలో ఏ మూలో దాగి వున్న ఆశ. కోరిక మటుమాయమయినాయి. నీ ఉత్తరం వచ్చిన రోజు రాత్రంతా నిద్రపట్టలేదు. నాలో నేను అనేక రకాలుగా మదనపడ్డాను. బరువుగా! పేలవంగా తెల్లవారింది.

నా ఆలోచనలతో బాధలతో బరువెక్కిన కళ్ళను పాలిపోయిన ముఖాన్ని దొడ్లోకి పోయి కడుక్కున్నాను [illegible] జీవితంలోకి ప్రవేశించి పెదవి మీదకు మామూలు చిరునవ్వును తెచ్చుకోవడం జరిగింది.

ఏ రోజూ నా బాగోగులను గురించి అడగని అమ్మగూడా ఆ రోజు ఇంటి పనులు చేసుకోవడం కొంచెం ఆలస్యమయిందో లేదో ''పిల్లలకు స్కూలుకు ఇంతవరకు పంపలేదు వాళ్ళు తిండికి లేక పిల్లలను నీ దగ్గర వదిలాననుకున్నావా? ఏదో చదువుకున్న దానివి, మంచి పద్ధతులతో విద్యాబుద్ధులు నేర్పుతావని ఇక్కడకు పంపారుకాని నిన్ను దేవిరించుకుందామనికాదు. తెల్లవార్లూ ఏం పాటుపడ్డావేమిటి? మొహం అలా పీక్కుపోయింది'' అని విసురుగానే అంది.


ఇంక అక్కడ ఉండ మనస్కరించక త్వరగా పనులు ముగించుకొని. డ్రస్ చేసుకొని స్కూలుదారిపట్టాను. అమ్మ మీదున్న ఏ కొద్దిపాటి ప్రేమా, గౌరవమూకూడా పోయాయి.

నే నెందుకు బ్రతకాలి? ఎవరికోసం ఏం సాధించాలని? ఏ ఆత్మహత్యో చేసుకుంటే తీరిపోతుందనికూడా అనిపించింది. అయినా చేసుకోనేది నా జీవితంలో ఇలాటిరోజు వస్తుందనేనేమో?

తిరిగి నా జీవితం యంత్రమైపోయింది. నా ఇంటిపనులు. స్కూలుకు వెళ్ళడం. ముఖావంగా అక్కడ పనులు ముగించుకొని ఇంటికిరావడం. నీ వన్నట్లునా ఇంట్లో వాళ్ళందర్నీ మరింత సోమరులగా తయారుచేయడం ఇలా సాధారణ చర్య అయిపోయింది నా జీవితం.

ఈ పరిస్థితులలో నీకు ఎలా ఉత్తరం వ్రాయగలను సావిత్రీ! నా దైన్యస్థితికి ఏడుద్దామన్నా కంటికి నీరుకూడా రాలేదు జీవితంలో నేనొక జడపదార్థాన్ని సావిత్రీ జడపదార్థాన్ని.

ఒకరోజున స్కూల్లో రామారావు కనబడి ''జానకీ! ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ




అన్యమనస్కంగా, అలసటగా ఉంటున్నావు. ఏమిటి సంగతి?'' అనడిగాడు.

ఏమని సమాధానం చెప్పను. విందుగా సంతోషంగా వున్నానని చెప్పనా! కానీ చివరికి ఏమన్నానో తెలుసా?

''ఎదుట వున్న ఆడదాని అంతర్యం తెలిసుండీ. మనసులో ఏదో కోరిక ఉండి కూడా ఒక్కడుగు ముందుకురాలేక పిరికి పందల్లా రామారావుల్లా పారిపోయే మగధీరులుకాదు అందరూ.''

అంతే! మళ్ళా తరువాత రామారావు నాతో మాట్లాడలేదు. మధు అంతకు ముందే లేడు.

నా జీవితానికింతే అనుకున్నాను. రోజూ స్కూలుకు వెడతాను. అక్కడొక టైమ్‌టేబుల్ ఉంటుంది. ఏ పీరియడ్‌లో ఏ క్లాసులో ఏ సబ్జక్టు చెప్పాలో దానిలో వుంటుంది. ఏ పాఠం చెప్పాలో సిలబస్‌లో ఉంటుంది. తరువాత నాకు కూడ మరొక టైమ్‌టేబుల్ ఇంటి దగ్గర వుంటుంది. ఏ సమయంలో ఎవరెవరికి ఏమేమి ఎలా అమర్చిపెట్టాలో అని. అయితే స్కూల్లో టైమ్‌టేబుల్ కాగితం మీద వ్రాసివుంటుంది. ఇంటిదగ్గిర టైమ్ టేబుల్ దేనిమీదా వ్రాసివుండదు. కాని ఇంటిదగ్గర పర్మిషన్ తీసుకొని క్లాసుకు వెళ్ళకుండా మానేయవచ్చు. కానీ ఇంటి దగ్గిర గైరుహాజరు అయితే పెద్దయుద్ధమే.

అంతే సావిత్రీ! మరి అంతే!! నాకు హృదయంలేదు. కోరికలు లేవు. ఇష్టాయిష్టాలు లేవు. అవును. నేను, నేను ఒక జడపదార్థాన్ని సావిత్రీ!

ఇలా నిరర్థకమైన వ్యర్థ జీవితాన్ని గడుపుతున్న సమయంలోనే నాకు 'ఓరియంటేషన్' ట్రయినింగ్‌కు సీటు వచ్చింది. స్థలం మార్పుతో, నా లోగడ టైమ్‌టేబుల్ మార్పుతో నామీద తొలకరి చినుకులు పడినట్లయింది.

ట్రయినింగ్‌లో నేను, లక్ష్మి సన్నిహితంగా వుండేవాళ్ళం. మా యిద్దరి మధ్య దాపరికాలుండేవి కావు. నా పరిస్థితంతా అవగాహన చేసుకున్న లక్ష్మి ఎంతో సానుభూతి చూపింది. అప్పుడు నా హృదయం ఎంత తేలికపడిందనుకున్నావు సావిత్రీ! నిజంగా నాకు ఆ మాత్రం సానుభూతి నీ నుండి మొదట్లోనే పొందగలిగితే నాలో ఈ అంతర్యుద్ధం చెలరేగేదికాదు.

ఒకరోజు లక్ష్మి బాత్‌రూంలో స్నానం చేస్తుండగా లక్ష్మికోసం ఎవరో వచ్చారు. కూర్చోమని కుర్చీ చూపించాను. వచ్చిన వ్యక్తిని చూస్తూనే ఒకరకమైన గౌరవ భావమేర్పడిపోయింది నాలో. ఖద్దరు పంచె, లాల్చీ వేసుకొని హుందాగావున్న వ్యక్తిని చూస్తూనే ఏ రాజకీయ నాయకుడో, కార్యకర్తో కావచ్చు అనుకున్నాను. అయినా ఇలాంటివారితో లక్ష్మికి ఏం పని వుంటుదబ్బా అనుకుంటూ ఆశ్చర్యంతో-

"ఏ పనిమీద వచ్చారు?" అని అడిగాను.

"లక్ష్మిగారు లేరాండీ?"

"ఉన్నారులెండి. అయినా పనేమిటో నాతోకూడ చెప్పవచ్చులెండి."

"అబ్బే! చెప్పకూడదని కాదనుకోండి అయినా ఆమెగారున్నారుగా, రానివ్వండి"

ఇంతలోనే స్నానం ముగించుకొన్న లక్ష్మి హాల్లోకి వచ్చి ఆయనను చూసి- "హలో! ఎంతసేపయింది వచ్చి?" అంది.

"ఏమిటోయ్ లక్ష్మీ! నాకు తెలీనిరహస్యాలు" అన్నాను తెచ్చిపెట్టుకున్న కోపంతో.

"కాదు జానీ! నీకు తెలీకుండా ఏ విషయమైనా దాస్తానా?"

అందరూ నన్ను జానకీ అని పిలిచేవారు లక్ష్మిమాత్రం ఎప్పుడూ జానీ అని పిలుస్తుండేది అలా పిలిచినప్పుడల్లా ఏదో ఒకరకమైన ఆత్మీయత, అనురాగం, సాన్నిహిత్యం పలికింప చేసేవి.

లోగడ నీకు చెప్పానే నేను ఉత్తరం వ్రాశానని. వస్తారని చెప్పానే ఆయనే ఈయన పేరు శివరామ్" అంది లక్ష్మి.

"నమస్కారమండీ!" మృదువుగా చెప్పాను.

ప్రతి నమస్కారం చేశాను యాంత్రికంగా. సభ్యత, సంస్కారం ఉట్టిపడుతున్నట్లున్న ఆ మనిషిని చూడగానే ఎవరికైనా మంచి అభిప్రాయం ఏర్పడుతుందనిపించింది.



అయితే నన్ను చూడగానే అతడికి కలిగిన అభిప్రాయం వేరు. "ఆ ముతక నేతబట్టలు, వెడల్పుగా గుండ్రంగావున్న బొట్టు. ముక్కుకి పోగు అమ్మమ్మలా ఈ రోజుల్లోకూడ ఈ అవతారం ఏమిటి! అని లక్ష్మితో అన్నాడట.

లక్ష్మి నన్ను గురించి అంతా చెప్పిందట. వెంటనే "ప్చ! ప్చ!! అంతే లక్ష్మి! హృదయాన్ని అర్థం చేసుకొని, ఆత్మార్పణం చేసుకొనే స్త్రీని ఎవరాదరిస్తున్నారీ రోజుల్లో. ఫాషన్ పెరేడ్‌లో వేషాలను అనుకరిస్తూ బాహ్యాడంబరం వున్న వాళ్ళంటేనే మగవాళ్ళకుకూడా మోజు ఎక్కువయింది. అంతవరకు ఎందుకు? మొట్టమొదట నాకు వచ్చిన భావం ఎలాంటిది? నిజంగా ఆ అవకాశం. సమయం వచ్చిన రోజున ఎండిమోడయిపోయిన జానకిగారి జీవితంలో తిరిగి వసంతం

రావడంకోసం ఏమి చేయడానికయినా, ఎంతటి త్యాగానికయినా వెనుకాడను" అన్నాడట.

చివరకు వెడుతూ "వస్తానండి జానకి గారూ! లక్ష్మిద్వారా మిమ్మల్ని గురించి అంతా తెలుసుకోలేకపోయినప్పటికి కావలసినదానికన్నా ఎక్కువగానే తెలుసుకున్నాను. మీలో మీరు ఎంత సంక్షోభ పడినా, మరీ అంత బేలతనం పనికిరాదు. ఎంత విరాళా విస్ఫ్రహలతోవున్న వ్యక్తి అయినా చురుకుగా, ఉల్లాసంగా ఉండి తాపీగా నడుకోగలిగినప్పుడే ఎంతటి జటిల సమస్యనయినా పరిష్కరించుకోగలరు. నాలో నాకు ఎన్ని అగ్నిగోళాలు బ్రద్ద లవుతున్నాయో మీరు ఊహించగలరా? ఎంతటి ఐశ్వర్యమైన జీవితం గడుపు తున్నానో నన్నుచూసి మీరు నిర్ణయించ గలరా? ఎన్ని కష్టాలుంటేమాత్రం....? మీ జీవితాన్ని ఇతరులకోసం ఇంతకాలం హరింపుకుంటూ వచ్చారు. ఇక ముందయినా మీకోసంగూడ కనీసం కొంత ఆలోచించడం అలవర్చుకోండి. ఈసారి మిమ్మల్ని చూచేటప్పటికి ఈ నిర్లిప్తత, నిరుత్సాహం నాకు కనిపించ కూడదు. వస్తా. మరి సెలవు" అని వెళ్ళిపోయాడు.

ఆ మాట విన్న నాకు నా మీద అమృతవర్షం కురిసినట్లయింది. నిజానికి సావిత్రీ! ఆ రోజునుండి ఏదో ఒక రకమైన ఆత్మబలం నాకు చేకూరింది. అప్పటినుండి స్తబ్దకగా ఉండలేకపోయేదాన్ని. ఎప్పుడూ ఏదో వ్యాపకం చూచుకొంటూ ఉల్లాసంగా ఉండేందుకు ప్రయత్నించే దాన్ని.

సంతోషం సగం బలమన్నట్లుగా, నా ఆవేదన కొంతలో కొంత ఉపశమించ గానే నా రూపురేఖల్లో ఒక క్రొత్తరకమైన అందం కన్పిస్తోంది జానీ! అనేది లక్ష్మి.

ఇలా శివరామ్‌తో మొట్టమొదటిసారిగ పరిచయమయింది. నిజానికి నా కప్పటికే Love at first sight అనే విషయంలో నమ్మకంపోయింది సావిత్రీ! నా జీవితంలో నేను తిన్న ఎదురుదెబ్బలే అందుక్కారణం కావచ్చు. కాని అతడినిచూడ గానే నాకు కలిగిన భావాన్ని ప్రేమ అనే పదంతో అపవిత్రం చేయలేను. ఒకవిధమైన పూజ్యభావం, గౌరవం కలిగాయి. నిజానికి ఈ మాటలు నాభావాన్ని సరిగ్గా వ్యక్తంచేయలేవు. అదొక అవ్యక్తభావం. దానినే ప్రేమ అని నీవంటే నే నే మీ చేయలేను సావిత్రీ!

మనలో మార్పు మనకంటే ఇతరులకు బాగా కన్పిస్తుంది. లక్ష్మి ఎప్పుడైతే నాలో మార్పు వచ్చిందని చెప్పిందో అప్పటినుండే అతడి రాకకోసం ఎదురు చూడటం సాగించాను. మధు, రామారావుల విషయంలో ఇలా జరగలేదని చెప్పగలను. వాళ్ళు రోజూ కన్పించటమే అందుకు కారణమేమో?

నాలో మార్పు అతడికి తెలియకపోయినా ఇంటిదగ్గరనుండి మాత్రం నాలో మార్పు గోచరిస్తోందంటూ ఉత్తరాలు రావటం మొదలయింది. నేను ప్రతినెలా ఇంటికి పంపే డబ్బు తగ్గడమే అందుకు కారణం నాకు వాళ్ళందర్నీచూసి వికటాట్టహాసం చేయాలనిపించింది.

ఇంతలో ఒకరోజు లక్ష్మి రెండు పుస్తకాలు తీసుకొని వచ్చి "జానీ! నీకు నవలలు చదవడం అలవాటులేదని నాకు తెలుసు. కాని ఇవిచదివి నీ అభిప్రాయం చెప్పు" అంది.

వాటిని అందుకొని చూశాను. రెండూ క్రొత్తగా అచ్చయినట్లున్నాయి. రచయిత ఎవరోనని చూశాను. రెంటి రచయితా ఒకరే. పేరు చెప్పనా సావిత్రీ! కిరణ్. ఆ పేరుకి ఎప్పటికీ కృతజ్ఞురాలినే. నిజానికా నవలలు నా జీవితంలో వెలుగు కిరణాలనే ప్రసరింపజేశాయి.

వాటి విశేషమేమిటో చెప్పలేదేమిటను కొంటున్నావా సావిత్రీ! చెబుతాను. అది చెప్పకపోతే నా జీవితంలో కలిగిన ప్రధాన మార్పే తెలియదు నీకు.

మొదటి నవల పేరు తెగిన తీగలు. పేరు చూడగానే నా జీవితం లాగానే ఉందే అనుకొన్నాను.కాని సావిత్రీ! అది నా జీవితానికి ప్రతిబింబం. దానిలో నాయకుడు లేడు. నాయికకు ఎస్.ఎస్.ఎల్.సి. చదువు తుండగా తండ్రిపోయాడు. వెంటనే సెకండర్‌గ్రేడ్ ట్రైనింగ్‌కు వెళ్ళి టీచర్ ఉద్యోగం సంపాదించుకొంది. తమ్ముళ్ళను చెల్లెళ్ళను ఉద్ధరించుతానని పెళ్ళి మానేస్తుంది. చెల్లెళ్ళు ఎవరకు నచ్చిన వాళ్ళను వాళ్లు పెళ్ళి చేసుకొని వెళ్ళిపోతారు. తరువాత వాళ్ళ పిల్లలను మళ్ళా అక్క దగ్గరకే చదువుకోసం పంపుతారు. తమ్ముళ్లు పెద్ద వాళ్ళవుతారు. వాళ్ళ పెళ్ళిళ్ళు జరిగిన దగ్గరనుండి ప్రారంభమవుతుంది అసలు కథ. నా ఇక స్థితి నానాటికి దిగజారుతుంది ఇంతవరకు ఏమైనా తేడా కన్పించిందా సావిత్రీ నా జీవితానికీ ఈ కథకూఇక్కడ వరకు ఇప్పటివరకు జరిగిన కథ. ఇక ముందుది రచయిత ఊహాగానం. దిగజారినస్థితిలో, పెరిగిన వయస్సుతో, తీరని ఆశలతో, తొలగని కోరికలతో, మనస్సుతో అశాంతితో అంతర్యుద్ధం సలుపుతూ బ్రతుకలేక ఆత్మహత్య చేసుకుందా నాయిక. నేనేదో ఉన్నతంగా ఉంటుందను కొన్న నా భవిష్యత్తు నా కళ్ళకు కట్టినట్లు ముందే చూపించి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్నటు కాక నేను మరో ఎదురుదెబ్బ తినకముందే నా కళ్లు తెరిపించినందుకే రచయితకు నా కృతజ్ఞతలు చెప్పాను సావిత్రీ!

బహుశా రెండవ నవల తీశాను. చెదరిన జీవితం. పేరు చూడగానే మొదటి నవలకు సంబంధం ఉందేమో అను కొన్నాను. కాని అది ఒక మగవాడి కథ.

జీవితంలో ఎదురైన ఎన్నో ఒడి దుడుకులను ధైర్యంతో ఎదుర్కొని ప్రశాంతంగా జీవించే ఒక ధైర్య వంతుడి కథ ఏమిటో నవలను గురించి చెప్పేది పోయి నేను మరో కథ వ్రాస్తున్నట్లుంది కదూ సావిత్రీ! ఏమిటో మరి. మనసులోని ఉద్వేగం ఆపకుండా ఇలా వ్రాయించు తోంది.

అది సాయం సమయం. సంధ్య అరుణకాంతులతో మనోహరంగా ఉంది. పచ్చగా ఏపుగా బరువుగా ఉన్న చేలు అలలలా కదులుతూ శరీరానికి హాయి కలిగిస్తున్నాయి. గో వు ల మం ద లు ఇంటికి వస్తూ లేపిన ధూళి అరుణ కిరణ కాంతిలో బంగారురజనులా మెరుస్తోంది. ఆ సమయంలో బడినుండి యింటికి వస్తూనే అలవాటుకొద్దీ తల్లిదగ్గర కెళ్ళాడు కుమార్.

అలా ప్రారంభమయిందా కథ వర్ణనల ననహ్యించుకొనే నేను ఆ వర్ణనకు లొంగిపోయాను. అందుకు కారణం రచనకంటే రచయితమీది అభిమానమే అని మీరంటే నేను కాదనలేను సావిత్రీ! అలా ప్రారంభమయిన కథానాయకుడి కథ సవతి తల్లిరావటం. తండ్రిపోవటం కష్టాలనుభవిస్తూ పెద్దవాడై తల్లిని, తమ్ముళ్ళను ఆదరించడంతో విశ్రాంతికి చేరుకొని. కోరి చేసుకున్న భార్యను గుర్తుగా ఇద్దరు పిల్లలను మిగిల్చి మరణించడం. నాయకుడు పిల్లలను. తమ్ముళ్ళనీ. తల్లినీ పోషిస్తూండడంతో తారాస్థాయిని చేరుకొని చివరిపేజీని చూపి అసంపూర్తిగా ఆపివేయబడింది.

ఇదీ సాధారణ నవలేనని మీ రనవచ్చు సావిత్రీ! కాని అలా వరుసగా ఎదురు దెబ్బలు తిన్న నాయకుడి కథకు నా జీవితంతో సంబంధం ఉండడంచేత నేమో చాలా బాగుందనిపించింది:

ఒక ఆదివారం లక్ష్మి వచ్చి "జానీ! ఈరోజేదో మంచి ఇంగ్లీషు పిక్చరుందట. మార్నింగ్‌షోకు వెళ్ళవస్తాను" అని చెప్పి వెళ్ళిపోయింది. పాపం. ఎంత ప్రయత్నించినా కాని నాకు ఇంగ్లీషు సిని


---

● "యువకవి అంజనేయులు గారు మరణించినట్లు ఒక వార్తా పత్రికకు వార్త అందింది.

మరుసటి రోజు ఆ పత్రిక పెద్దపెద్ద అక్షరాలతో హెడ్డింగ్ ఈ విధంగా ప్రచురించింది.

"యువ కపి అంజనేయులుగారి మరణం"

—సారే. శ్యామసుందర్ షిల్లాంగ్-9




మాలమీదున్న అసహ్యాన్ని మాత్రం లక్ష్మి తొలగించలేకపోయింది సావిత్రీ! అందుకే తనొక్కతే వెళ్ళింది.

స్నానాదికాలు ముగించుకొని పడక కుర్చీలో ఏదో ఘానిరాగం తీస్తూ జ్యోతి చూస్తున్న నాకు హఠాత్తుగా స్పష్టంగా "నమస్కారం" అన్నమాట వినిపించింది తలెత్తిచూసిన నేను ఆనంద పారవశ్యాలతో మాటాడలేక పోయాను. అందుకు కారణమైన వచ్చిన వారెవరో నీవు ఊహించగలవు సావిత్రీ!

"ఏమిటండీ! నన్నిక్కడే ఉండిపొమ్మంటారా!" అంటూ లోపలికి వచ్చాడు శివరామ్ నవ్వుతూ.

తొట్రుపాటుతో లేచి నిల్చొని కుర్చీ చూపించి "లక్ష్మి లేదండీ. పిని మాకెళ్ళింది" అన్నాను.

"నేను వచ్చింది లక్ష్మికోసం కాదండీ" అన్నాడు అదే చిరునవ్వుతో.

అప్పుడు లక్ష్మి నన్ను వదలేసి పిని వాకెళ్ళడంలో అంతరార్థం నా కర్థమైంది. ఈ మధ్య లక్ష్మి నాకు తెలీకుండా కొన్ని పనులు చేస్తుందన్నమాట. సరే రానీ అనుకున్నాను మనసులో.

"ఏమిటండీ! లక్ష్మిని తిట్టుకొంటున్నారా!" నా మనసును చదివినట్లే అడిగాడు.

"అహఁ! కాదు. కాఫీ తీసుకొస్తా" అంటూ లేవబోయాను

"ఏమిటండోయ్! మీరు మరీ పరధ్యానంలో ఉన్నారు. పదింటికి కాఫీ ఏమిటండి. భోజనం చేసొచ్చాను" అన్నాడు.

అప్పటికిగాని నా తప్పు తెలిసిరాలేదు. అలా మాట్లాడకుండా కూర్చుండి పోయాను.

"అలా ఎంతసేపు నిల్చుంటారు? కూర్చోండి" అన్నాడు.

పక్కనే ఉన్న స్టూలు ఇవతలకు లాక్కొని కూర్చున్నాను.

"మొత్తంమీద మీలో చాలా మార్పు కన్పిస్తోంది" అన్నాడు అదే చెరగని చిరునవ్వుతో.

నిజానికి నేను కోరుకున్నదీ ఆ ఒక్క మాటే. ఆ మాట వినగానే సావిత్రీఎంతో ఆనందంతో ఉప్పొంగి పోయాను. కాని ఆ ఆనందం కన్పించకుండా సర్దుకుకూర్చున్నాను.

కొంతసేపు నిశ్శబ్దం తరువాత "మిమ్మల్నో విషయం అడుగుతాను ఏమను కోరు కదా" అన్నాను నెమ్మదిగా.

"అడగండి" మామూలుగా అన్నాడు.

ఏ మడిగానో అని కుతూహలంగా ఉంది కదూ? ఏమడిగానో తెలుసుకున్నాక రెండవ కలయికలోనే ఇంత చనువా? నమ్మశక్యం కాదు. అనుకోకు సావిత్రీ! అది నాకు రెండో సమావేశంలా లేదు. అది ఏదో జన్మాంతర సంబంధం అనిపించింది.

"మీలో అనేక అగ్నిగోళాలు రగులుతున్నాయని అన్నారుకదా క్రిందటిసారి అవేమిటో నేను తెలుసుకోవచ్చా?" సంశయిస్తూనే అడిగాను.


నవ్వుతున్న మొహం ఒక్కసారేవాల గంభీరంగా మారిపోయింది. ఆ మారిన మొహం చూచిన తరువాత తొందర పడానేమో అనిపించింది. ఒక నిముషం పాటు మా మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది.

హఠాత్తుగా "చెదరిన జీవితంపై మీ అభిప్రాయమేమిటి?" అని అడిగాడు.

ఆ ప్రశ్న నవలనుగురించి అని నే నర్థం చేసుకోవడానికి ఐదు నిముషాలు పట్టింది. తరువాత నెమ్మదిగా, "అది చాలా బాగుంది. కాని కథానాయకు డెప్పుడూ కష్టాలో మునిగి ఉండడం అంత బాగోలేదు. ఎవరైనా అలా కష్టాలు ఊపిరి సలపకుండా వస్తాయా? కాని కథానాయకుడి ధీరోదాత్తత నచ్చింది. అన్ని కష్టాలను రచయిత కల్పించినా జంకకుండా సమస్యా పరిష్కారం చేసుకొన్నందుకు అభినందనీయుడు." అన్నాను.

"ఆ సమస్యా పరిష్కారం కూడా రచయిత చేయించితే చేసిందే కదా?" అన్నాడు కుతూహలంగా ముందుకు వంగి.

ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోయాను. తరువాత మరో ఆనందదాయకమైన విషయం తెలిసింది. అది తెలియగానే నా మనసు పురివిప్పిన నెమలే అయింది. అదేమిటో ఊహించ గలవా సావిత్రీ! ఉహూ.... నీ వల్లకాదు, నేనే చెబుతాను.




"అది నా ఆత్మకథేనంటే మీరేమం టారు?" అడిగాడు శివరామ్.

"అయితే .... ...." అర్ధోక్తిలోనే అనుమానంగా ఆపేశాను.

"అవును. కిరణ్ అనేది నా కలం పేరు. అది వ్రాసింది నే " అన్నాడు. చిరునవ్వుతో.

"మీ ఆత్మకథలు వ్రాసుకుంటే వ్రాసు కోవచ్చుగాని ఇతరుల కథలు వ్రాయడా నికి మీకు అనుమతి ఎవరిచ్చారు?" తెచ్చి పెట్టుకున్న కోపంతో అడిగాను.

"కాని సావిత్రీ! నా కక్కడ ఎంతో మధురమైన ఓటమి సంభవించింది.

"నిజంగా నాతప్పంటారా?" సూటిగా నా కళ్ళలోకి చూస్తూ ప్రశ్నించాడు. ఆ కళ్ళలో మెదులుతున్నది చిరునవ్వో. గాంభీర్యమో అర్థంకాకుండానే తలవంచు కున్నాను.

"మీరు నా పిల్లలకు తల్లి కాగలరా?" అని అడిగాడు.

"ఆ మాట వినగానే స్థాణువునై పో యాను. ఏదో చెబుదామని తలెత్తేసరికి అతనక్కడ లేడు. కిటికీ దగ్గర నిల్చొని ఎటో చూస్తూ "మీరు జీవితంలో మోస పోయారనికాని. వయసుమళ్ళినవారనిగాని ఈ కోరిక కోరడంలేదు జానకిగారూ. రెండవ సమావేశంలోనే యింత చొరవే మిటా అనుకోకండి! నేను లక్ష్మిద్వారా

మిమ్మల్ని గురించి నాకు కావలసిన దాని కంటే ఎక్కువగానే తెలుసుకున్నాను. మొదటిసారి మిమ్మల్ని చూడగానే మీ స్వభావాన్ని అంచనా వేసుకొన్నాను. మీ రయితే నాపిల్లలకు పోయిన తల్లిస్థానాన్ని భర్తీచేయగలరని ఆశించాను. నా పిల్లలకా అదృష్టం లేకపోతే యిక వారికి మీలాటి మనిషి దొరకకపోవచ్చు. మీరే కనుక అంగీకరిస్తే నా పిల్లలతోపాటు నేను కూడా అదృష్టవంతుడి నవుతాను. మీ నిర్ణయాన్ని ఇప్పుడే చెప్పనవసరం లేదు. తరువాత లక్ష్మి చెప్పినా చాలు. కాని ఒక విషయం మర్చిపోకండి. ఒకవేళ నా జీవితంలోకి ప్రవేశించడం మీ కిష్టంలేకపోతే మనం మంచి స్నేహితులుగానే మిగిలి పోదాం'' అన్నాడు

ఆ మాటలు నా చెవిలో అమృతం పోసినట్లనిపించాయి. నాలో సంఘర్షణ మొదలైంది. నా కుటుంబంకోసం నా జీవితాన్ని త్యాగం చేయడమూ లేక నా సుఖంకోసం వారిని వదలివేయడమూ? ఏదీ నిర్ణయించుకోలేకపోయాను. చివరకు నా స్వార్థమే జయించింది సావిత్రీ! కాని నేను దాన్ని స్వార్థం అనబోవడం లేదు. ఎందువల్లనంటే నేను నా కుటుంబంకోసం నా సుఖాన్ని త్యాగం చేసినందుకు నన్నేదో అందలం ఎక్కించమని కోరలేదు సావిత్రీ! కాని అలా చేయడం నా విధి అయినట్లు నేను సంపాదించడానికి. వాళ్ల ఖర్చుపెట్టటానికి మాత్రమే భావించే వారిమీద అసహ్యమే నన్నా నిర్ణయానికి పురికొల్పింది.

"అంత సమయం అవసరం లేదు. నేను అంగీకరిస్తున్నాను" నెమ్మదిగా అన్నాను తల ఎత్తకుండానే.

"నిజంగానా జానకీ!" వెంటనే నా దగ్గరకు వచ్చి గడ్డం పైకెత్తి అడిగాడు.

వెంటనే నాలో ఏదో వివశత్వం కలిగింది. నేను ఉద్యోగరీత్యా ఎందరు మగ వాళ్ళతో మాట్లాడినా నేను స్త్రీ ననే సంగతి గుర్తుండేది కాదు. కాని ఆ సమయంలో నాలో స్త్రీత్వం తలెత్తింది. మెల్లిగా పక్కకు తప్పుకొని తలవంచుకు నిలబడ్డాను. అప్పుడప్పుడు అలాంటి దృశ్యాలు సినిమాలలో చూచి అవి సహజత్వానికి భిన్నంగా ఉన్నా యనుకొన్నాను. అలాంటిది అంత వయసున్న నాకు కూడా అదే పరిస్థితి ఏర్పడటం నా కిప్పటికీ ఆశ్చర్యంగానే ఉంది సావిత్రీ.

అంతలో సుడిగాలిలా లక్ష్మి వచ్చింది. వస్తూనే, 'ఓ! మీరా! ఎంత సేపయింది వచ్చి" అన్నది.

"ఆహా! ఎంత చక్కగా అడుగుతున్నావు తల్లీ! ఏమీ తెలియనట్లు. తరువాత నీ పని పడతానుండు." అన్నట్లుగా తర్జనితో బెదిరించాను ఆయన చూడకుండా.

ఇప్పటివరకు ఏకవచనం వాడి ఒక్క

పారే బహువచనం వాడి నందుకు నవ్వు తున్నావా సావిత్రీ ఆ నిర్ణయం తీసు కొన్నాక ఏకవచనంతో పిలవలేకపోయాను ఎందువల్లనో. విశేషమంటే అదే నిర్ణయం తరువాత ఆయన నన్ను బహువచనంతో పిలవలేక పోయారు.

"సరే. మాకు పార్టీ ఎప్పుడు" అన్నది లక్ష్మి నా బెదరింపును చూచి.

"వచ్చే శుక్రవారం లక్ష్మీ. రిజిష్ట్రా రాఫీసుకు నీవు కూడా రావాలి. మరి నేను వెళ్లొస్తాను. బజారుకెళ్ళాలి." అన్నా రాయన.

నా కాయన మాటలు వినగానే అంతు లేని ఆనందం కలిగింది. నా కంత తొందర రగా విముక్తి లభిస్తుందనుకోలేదు. తరు వాత రిజిష్ట్రారాఫీసులో మేము దంపతులం కావడం కలలో జరిగినట్లు జరిగిపోయింది తరువాత బాధలు మర్చిపోవటానికి ఒక్క పదిహేను రోజులు అలా తిరిగి వద్దామనే ఉద్దేశ్యంతో బయలుదేరాము. అప్పుడు పుట్టింది సావిత్రీ నేను లేచి పోయా.. పుకారు. కాని నేను వెళ్ళటాన్ని లేచి పోవటమని అంటావా సావిత్రీ? మరి అలాటి పుకార్ల నెందుకు ఎక్కువ కాని చ్చావు? అవి నీవడగవచ్చు ఆ మాటలు మా ఇంటి దగ్గర వాళ్ళు వినాలి.ఇన్నాళ్ళూ నా సంపాదనమీద ఆశతో నా పెళ్ళి విష యాన్ని కూడా తలవనందుకు అవమా నంతో కుళ్ళి కుళ్ళి పోవాలి. సావిత్రీ! అందుకే నేను లేచిపోయాను సావిత్రీ! లేచిపోయాను. నీ నుండి సానుభూతి నర్థిస్తూ నీకీ విషయం వ్రాయలేదు ప్రపం చంలో నా కున్న ఆప్తులు నీవూ, లక్ష్మి మాత్రమే. అందుకే నీకు తెలియ జేస్తు న్నాను. ఇప్పటికీ నేను చెప్పగలను ధైర్యంగా నేను లేచిపోయాను హహ్హహ్హ నేను లేచిపోయాను.

మరి ఉంటాను సావిత్రీ

ప్రేమతో

నీ

జానకి

(968 జ్యోతి దీపావళి ప్రత్యేక సంచి కలో శ్రీ అవసరాల రామకృష్ణారావుగారు "ఎవరితోనైనా లేచిపోరాదూ" అనే కథను వ్రాశారు. అవే పాత్రలను తీసు కొని శ్రీ పింగళి రంగారావు గారు 1969 జూన్ సంచికలో "ఎవరితోనని లేచి పోను?" అనే కథను సృష్టించారు. అవి రెండూ చదివిన తరువాత "నేను లేచి పోయాను" అనే కథను అవే పాత్రలతో వ్రాయాలనిపించింది. కాని కొన్ని అని వార్యకారణాల వల్ల వెంటనే వ్రాయడం కుదరలేదు. ఇప్పుడు పూర్తి చేయగలడం చేత ఆలస్యమైనా పంపటానికి సాహ పిస్తున్నాం)

# మానవ ధర్మం

మనది స్వతంత్ర భారతదేశం! బానిసత్వంనుంచి విముక్తి పొందిన స్వేచ్ఛాజీవి నేటి భారత పౌరుడు! అది అందరం అభిలషించినదే. కాని, దానికీ హద్దు ఉండాలి. అవి మంచికే అందగా ఉపయోగపడాలి. అపార్థదనం కాకూడదు.

సరిగ్గా ఆ రోజు ఆగస్టు 15 స్వతంత్ర భారత అవతరణ పర్వదినం. మామూలు గృహిణులుకూడా ఆ రోజు సంక్రాంతి ఉగాది పర్వదినాలలాగే- పండుగ చేసుకోవడం మహదానందంగా వుంటుంది. దేశానికి మహానాయకుడేకాక, జాతికే 'పిత' కాగలిగిన గాంధీజీ కలలు పండిన పండుగరోజు. అందరిపండుగ కావటం ఆనందదాయకమేకదా?


స్నేహితులందరికి స్వాతంత్ర్య శుభాకాంక్షలతో ఉత్తరాలు వ్రాసి రాత్రి ఏడు గంటలకు మొబైల్ బస్సులో పోస్టు చేసేందుకు పానగల్ పార్కు వేపు వెళుతున్నాను. మదరాసు రోడ్లు దాటడం నిజంగా ఓ బ్రహ్మవిద్యే. కొత్తగా ఈ పట్టణంలో నివసిస్తున్న నాకు ఈ రోడ్లు దాటడం తికమకగా వుంటుంది. అందువల్లనే రోడు జాగ్రత్తగా దాటడంమీదే దృష్టినుంచి నడుస్తున్న నాకు వెనుకనించి 'మంది నెల్లూరా' అన్న ప్రశ్న హటాత్తుగా వినిపించింది. ఇక్కడ తెలుగు మాట్లాడేవారు కనపడితే పండుగలా వుంటుంది తెలుగుమాత్రమే తెలిసిన నాకు.

ఒకనాడు ఆంధ్రుల ముఖ్యపట్టణం కావలసినది. వెంట్రుకవాసిలో తప్పిపోయిన చెన్నపురిలో తెలుగువారి శాతం తక్కువేమీ కాదు. కాని చిత్రమేమంటే తెలుగువారుకూడా తెలుగు మాట్లాడటం నామోషిగా భావిస్తారు. అందుకే అతను తెలుగులో పలకరిస్తే రోడ్డు దాటడం ఎలా? అన్న ఆలోచనకు స్వస్తి చెప్పి, 'కాదండీ' అని చెప్పాను నడక సాగిస్తూనే.

మరి నాలుగు అడుగులు నా వెనకనే వచ్చి "మన ఇల్లెక్కడ?" అన్నాడు. అప్పుడు కాస్త తెలివి కలిగింది మనసుకు. ఇక జవాబు చెప్పకుండా గబగబా నడక సాగించాను. "ఇల్లెక్కడంటే చెప్పవేమి? " అన్నాడు తిరిగి. నేనుమౌనంగా ముందుకు వెళ్ళిపోయాను.

పోస్టు వాన్‌కోసం చాలమంది నిరీక్షిస్తున్నారు అక్కడ. నేనూ ఓ ప్రక్కగా నిలచాను. పది నిమిషాలలో వాన్ వచ్చింది. ఎవరి పనుల తొందరలో వారు లైనులోనే త్రోసుకుంటున్న జనంలో జొరబడలేక అలాగే నిలపడ్డాను.

ఎవరో చిన్నబాబు "ఇలాగివ్వండమ్మా! నేను వేస్తాను" అన్నాడు. ఆ




అబ్బాయి మంచితనానికి సంతోషంతో పాటు ఆశ్చర్యంకూడా వేసింది నేను పెదవి కదుపకపోయినా తెలుగు మనిషనని ఎలా గుర్తిస్తున్నారు?

"వొద్దులే బాబూ, నేను వేస్తాను" అని ఖాళీ చూసుకుని ఉత్తరాలు డబ్బాలో వేసి తిరుగుముఖం పట్టాను.

అంతా 25 ఏళ్ళు ఉండీ లేని బాబు. వాన్‌దగ్గరే కనిపించాడు. అందరిలో ఒకడుగా, చక్కగా ఇన్‌షర్టు, ప్యాంట్ యూనివర్సిటీ విద్యార్థి అనుకున్నాను చూడగానే. కాని అతను నా వెన్నంటి వస్తున్నాడని ఊహించని నేను తలవంచు కొని నెమ్మదిగా నడుస్తున్నాను. తిరిగి రోడ్డుదాటే ఖాళీకోసం చూస్తూ. నాకు గజం దూరంలా నన్నే పలకరిస్తున్నట్టుగా ఏవో ఇంగ్లీషు మాటలు వినిపించాయి. తల యెత్తి చూస్తే ఆ బాబు. నన్నుకాదనుకొని నడకసాగించాను. ఈసారి మరికాస్త పక్కగా నడుస్తూ. ఏదో హోటల్ పేరూ, రూమ్‌నంబరూ అరవంలో చెబుతున్నాడు. మాట్లాడలేకపోయినా, అరవం అర్థమవుతుంది నాకు. నాకు మా బాబులా కనుపించే ఆ బాబు తల్లిలాంటి నాకు హోటల్ నంబర్ చెబుతున్నాడు. మనసు కుతకుతఉడికిపోతూంది.


'గొల్లభామ కథ' లో 'భూపతి పంపితిన్' అన్న పద్యంలోని 'పట్టి విటుండయిరాగ' చరణం మదిలోకి వచ్చింది. అయినా తలవంచుకొని గబగబా నడుస్తున్నాను. నా సందు మలుపు వచ్చింది. నా మౌనానికి కారణం భాషా లోపమని గ్రహించాడులావుంది. 'మంది నెల్లూరా' అన్నాడు. అంతవరకు సందిగ్ధంలో అడ్డు నిలచిన తెరకూడా తొలగింది. (అందుకే మంది నెల్లూరా? అన్న తెలుగు పలకరింపులు ప్రమాదానికి సంకేతంగా మద్రాసు తెలుగు మహిళలు గమనించ ప్రార్థన) తల యెత్తి ఆ బాబు వేపు ఆర్ద్రితగా చూచాను. నా కన్నులు చెమ్మగిల్లడం చీకటిలో ఆ బాబుకు కనిపించకపోవచ్చు. కాని "నాన్నా నీ దారి యిదికాదు. దారి తప్పావు" అని చెప్పాలనిపించింది. తప్పుచేసిన బిడ్డను దండించే అర్హతతో చాచి చెంపపెట్టు పెట్టాలనిపించింది. కాని ఏమీ చేయకుండానే తలవంచుకుని గబగబా ఇంట్లోకి వచ్చి కూర్చున్నాను.

ఉదయంనుంచీ స్వాతంత్ర్య దినోత్సవాల గురించి రేడియోలో విన్న ఉపన్యాసాలూ, స్వాతంత్ర్య సముపార్జనకు భారతమాత అముంగుబిడ్డలు చేసిన త్యాగ గాథలూ మనసులో నర్తించ సాగాయి. బానిస భారతదేశం భగత్‌సింగులనూ, అల్లూరి రామరాజులాంటి వీర విక్రమ మూర్తులను కంటే, స్వతంత్ర భారత దేశం తల్లినే వెలయాలని చేయచూచే వికారులను కన్నదా? ఇంజనీరుగానో, ఉపాధ్యాయుకగానో, డాక్టరుగానో, దేశ రక్షకుడుగానో స్వతంత్ర భారత సౌభాగ్య సౌధానికి స్తంభం కావలసిన ముద్దుకన్న, ఆ సౌధాన్ని కూలద్రోసే చెదపురుగు వ్యవస్థకు ప్రోత్కరయ్యాడు! పతిత జనోద్ధరణకు రక్షాబంధం కట్టుకోవలసిన యువకుడు పతితల సృష్టికి కర్త అవుతున్నాడు. ఇది అందరూ విచారించవలసిన విషయం. స్వతంత్ర భారత యువలోకం యోచించతగ్గదీ విచారించవలసినదీ కాదా? స్వతంత్ర భారత పండుగ దినాన ప్రతిన తీసుకోవలసినది, ఇటువంటి బిడ్డలను వెలుగులోకి తేవడమే కాదా! స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు సద్వర్తనకే సాయంగా నిలవాలి, మంచిని పెంచాలి. అదే మన ధర్మం! మానవ ధర్మం!!

—తాపీ రాజమ్మ

---

● పదహారేళ్ళ పద్మ బామ్మగారి దగ్గిరికి వెళ్ళి బామ్మ సూర్యం వాళ్ళింటికి పేరంటానికి వెళ్ళాలి ఎలాంటి బట్టలు కట్టుకొని వెళ్ళను? నా నెత్తి లాంటివి అంది బోడి గుండు బామ్మగారు.


NEW!
SUPER
Surf
FOR SUPER WHITENESS
సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి ఉతికితే ఏ ఇతర
ఉతికే పౌడర్‌కన్నా
ఎక్కువ తెల్లదనం ఇస్తుంది.
సూపర్ సర్ఫ్ అన్నిటికంటే
అతి తెల్లగా ఉతుకుతుంది
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్-SU. 117-77 TL



# మహా మనిషి

కె. రామలక్ష్మి

సీరియల్

(గత సంచిక తరువాయి)

"అలా చెప్పాలంటే మీరు నే చెప్పినట్టూ వినాలిగా?" అంది వసంత.

"వింటాము." అంది నెమ్మదిగా శాంతి.

ఇద్దర్నీ తీసుకుని కిందికి దిగింది వసంత.

అప్పటికీ అంతా బల్లదగ్గిర కూర్చున్నారు. ఎప్పుడొచ్చారో సుబ్బారావుగారు కూడా వచ్చారు. వసంత పరిచయంగా నమస్కారం పెట్టింది.

'ఇదిగో మామయ్య కూడా వచ్చారు' అంటూ ఆనందం ప్రకటించారు సుందరీ శాంతీ.

భోజనాలు అవుతున్నంతసేపూ ఒకటే సందడి. సాయంత్రం అంతా ఎంత హాయిగా తోటలో ఆడుకోవచ్చో వూహించుకుని కబుర్లు చెపుతున్న సుందరికేసి చూపింది.

'చూశావా అమ్మా సుందరి కూడా మాటలు నేర్చింది" అన్నారు నవ్వుతూ వెంకట్రావు

"అవునురా. యిదివరకటి సుందరికీ యిప్పటి సుందరికీ పోలిక లేదనుకో. ఇది

వరకు మాట్లాడితే నా దగ్గిర కొచ్చి ఏడుస్తూనో బుంగమూతి పెట్టుకునో కూర్చునేది. యిప్పుడలా కాదు. శాంతికి బదులు చెపుతుంది.'' అన్నారు శాంతమ్మగారు నవ్వుతూ.

''వసంతగారేం తక్కువ అనుకున్నారా? స్వామీజీని మెప్పించినటీచరు.'' అది తన దిసక్కవరి అన్నంత గర్వంగా అన్నారు సుబ్బారావుగారు.

వసంత నవ్వింది.

వెంకట్రావు ఓ అరక్షణం తీవ్రంగా చూశాడు సుబ్బారావు కేసి. సుబ్బారావుగారు భోజనం చెయ్యడంలో నిమగ్నులై ఆ చూపులు గ్రహించలేదు.

వెంకట్రావుగారింకేం మాట్లాడ లేదు.

భోజనం ముగించి చేయి కడుక్కుంటూనే 'సుబ్బారావు నువ్వు పిల్లల్ని తరవాత తీసుకురా నేవెడుతున్నా' అంటూ గబగబ తన గదిలోకి వెళ్ళిపోయారు. యింకా అంతా ముగించి లేచేలోపలే ఆయిన బట్టలు మార్చుకుని బ్రీఫ్ కేసు చేతో పట్టుకుని 'అమ్మ నే వెడుతున్నా' అంటూ వీధి గది కేసి నడిచారు.

ఆదరా బాదరాగా పరుగెట్టి కారు స్టార్టయేలోగా కొడుకుని చూసి సాగనంపి వచ్చారు శాంతమ్మగారు.

''నేనూ పిల్లలతో పడి పోతాను'' అంటూ తన కుతూహలం తెలియ చేశాడు సరస్వతమ్మగారు.

''రండి పోసి. పిల్లలాడుకుంటూ వుంటే మనం కబుర్లు చెప్పుకోవచ్చు'' అంది వసంత.

''అవునే సరస్వతీ వెళ్ళు. అమ్మాయి ఒక్కత్తే అన్నా నద్ది పెట్టలేదు'' అన్నారు శాంతమ్మగారు.

భోజనం అవడం తరువాయి తూసీ గల్లా పరుగెత్తారు పైకి-సుందరీ శాంతి.

పైకి వసంత వెళ్ళేసరికి వాళ్ళకి ఆడుకోడానికి కావలసినవన్నీ సంచీల కెక్కిస్తున్నారు.

''ఈ పుస్తకాలన్నీ ఎందుకు?'' అంది వసంత.

''అక్కడ చెట్ల కింద పడుకుని చదువుకుంటాము'' అంది శాంతి

''మీ మొహం. చెట్లకింద పడుకుని చదువుకుంటూ కూర్చుందుకు అంత దూరం వెళ్ళడం ఎందుకు యిక్కడే మంచం మీదే పడుకోవచ్చుగా. హాయిగా పరుగెత్తి ఆడుకోవాలి. కధలు చెప్పుకోవాలి. పాటలు పాడుకోవాలి. అలిసిపోయి హాయిగా చెట్లకొమ్మలు చూస్తు పడుకోవాలి.'' అంది వసంత.

''హాయి, హాయీ అంతే. అయితే యివన్నీ వద్దే సుంది''అంటూ సంచీ కోంచి అన్నీ తీసేసింది శాంతి.

''ఓ అరగంట విశ్రాంతిగా పడుకుని లేద్దాం.'' అంటూ మంచం కేసి దారితీసింది వసంత.

"అయితే మేం వెళ్ళిపోవాలా?" అడిగింది సుందరి;

"వద్దు యిలా పడుకోండి" అంటూ తన మంచం చూపెట్టింది వసంత.

అమాంతం ఎగిరి మంచం మీదకి వురికారిద్దరూ వసంతకి అటొకరూ యిటొకరూ పడుకున్నారు. ప్రతినిముషం అర గంటయిందా అని అడుగుతూనే వుంది సుందరి.

వసంత మటుకు బదులు చెప్పక కళ్ళు మూసుకు పడుకుంది.

చేసేది లేక పిల్లలిద్దరూ కూడా పడుకున్నారు. అంతా సద్దుమణిగి పడుకునే సరికి నూకాలు పైకి వచ్చింది. 'అన్నీ రడీగున్నాయి రండమ్మాయిగోరూ' అని కేకవేస్తూ.

వసంత లేచింది. పిల్లలు మటుకు నిద్ర కొరిగారు. తను సిద్ధం అయి వాళ్ళని లేపింది.

నూకాలు వాళ్ళకి స్నానం చేయించింది. హాయిగా ఆడుకుందుకు వీలుగా వుండే బట్టలు తొడిగింది. అంతా కిందికి దిగేసరికే సుబ్బారావుగారు కారు డిక్కీలో బాస్కెట్ పెట్టిస్తున్నారు.

సరస్వతమ్మగారు సిద్ధంగా నిలబడ్డారు. కాంతమ్మగారు కూడా సాగనంపడానికి నిలబడ్డారు.

"జాగ్రత్త వసంతా పిల్లలు మరీ దూరంగా పోకుండా చూసుకో. నూకాలుంటుందనుకో" అన్నారు.

"ఫరవా లేదండీ. మీరు నిశ్చింతంగా వుండండి. దీపాలెట్టేవేళకి ఆవురావురుమంటూ వచ్చి పడమూ. మీ పిచ్చిగాని" అంది నవ్వుతూ.

కారు దగ్గిరచేరి ఒకటే హడావుడిపడుతున్నారు. పిల్లలు వసంత కారు వెనుక తపులు తెరచి పట్టుకుంది. సరస్వతమ్మగారు ఎక్కబోయారు. "మీరు ముందు కూర్చోండి నేను పిల్లలూ నూకాలూ వెనక్కూర్చుంటాం" అంది. వసంత. పిల్లలు ఎక్కారు. నూకాలుని ఎక్కమని తలుపు జాగ్రత్తగా వేసింది వసంత.


సరస్వతమ్మగారు ముందు సీటులో కూర్చున్నారు.

"మేం వెళ్ళి వస్తాం అమ్మా!" అంది వసంత.

"వెళ్ళిరండి తల్లీ. సరదాగా గడిపి రండి" అన్నారు సంతోషంగా కాంతమ్మగారు.

వసంత కారుకి వెనకగా అటువైపు వెళ్ళి పిల్లలు కటుపక్క కూర్చుంది.

సుబ్బారావుగారు కారు స్టార్టు చేస్తుంటేనే "జాగ్రత్త నాయనా" అన్నారు సరస్వతమ్మగారు. టక్కున ఆపేశాడు కారు సుబ్బారావు.




"ఏం? ఆగావేం?" ఆత్రంగా అడిగారు సరస్వతమ్మగారు.

"బయలు దేరేముందు ఎక్కడికి అన్నట్టే కారు స్టార్టు చేస్తూంటే జాగ్రత్త అనడం అపశకునం కాదండీ?' అన్నాడు.

'ఆ, మనం ఏమైనా పెళ్ళికి వెడుతున్నామా? పేరంటానికా?" వెటకారంగా అన్నారు, సరస్వతమ్మగారు.

'అలా అయితే ఈ పిల్లనెందుకు చంక పెట్టుకు వెడతాం లెండి' అంటూనే బుర్ బుర్ మనిపించాడు యజమాని.

వసంత నవ్వుకుంది.

కారు కాంపౌండు దాటి మైన్‌రోడ్డు ఎక్కింది. ఎండగానే వున్నా చల్లని గాలి వీస్తూంది. పిల్లలు సరదాగా కబుర్లు చెప్పుతున్నారు. కారింకా ఎంత సేపు సాగాలో అనుకునేలోగానే కారాపారు సుబ్బారావు.

'దిగండి యిలా అడ్డంపడి నడిస్తే హాయిగా వుంటుంది. నేనువెళ్ళి కారు బంగళాదగ్గిర పార్కు చేసి వస్తాను అన్నారు. అంతా హాలోమంటూ దిగారు.

సరస్వతమ్మగారు మటుకు 'ముమ్మల్ని అక్కడే దింపకూడదుటయ్యా' అంటూనే దిగారు.

'ఇక్కడ్నుంచయితే సరకరం దగ్గిరండీ....' ఆదిగో ఆ కనిపించే గుబురు చెట్లున్న చోటేగా" అంటూ చేయిచాపి దూరంలోకి చూపించాడు. పిల్లలు చేల గట్లు వెంట పరుగెత్తారటు వైపు.

వారి వెనుకనే ఉత్సాహంగా పరుగెత్తింది వసంత.

'ఎర్రని ఆమె కొంగు గాలిలో జెండాలా ఎగురుతోంది. ఉడుకు నెత్తురు' అనుకుంది సూరాలు.

(అక్టోబరు 72 సంచిక తర్వాత ప్రచురించవలసిన మూడవ చాప్టర్ ప్రచురించటంలో క్రమంతప్పింది. ఈ పొరపాటును పాఠకులు గ్రహించగలరు. నవంబర్ 'జ్యోతి' లో ప్రచురితమైనది నాల్గవ ఛాప్టరు. మూడవ ఛాప్టరు ఈ క్రింద ప్రచురిస్తున్నాము —ఎడిటర్)

## 3

'వచ్చేశాం-లేవండి' అనే దాకా తెలివి రాలేదు వసంతకి. కళ్ళు తెరిచి చుట్టూ కలయ చూపింది. కారింకా మైన్ రోడ్డు మీదే సాగుతోంది. పీరెండలో చెట్ల శిఖరాలు బంగారు పూత పూసుకున్నట్టు వున్నాయి. సుబ్బారావుగారు నవ్వుతూ ''బాగా నిద్రపోయారు. అదిగో దూరంలో ఎడంవైపు చూడండి. ఆ కనిపించే తోట లోనే వుంది బంగళా'' అంటూ చేయి చాపి చూపించారు

కొంగుతో ముఖం తుడుచుకుని రావుగారి చెయ్యి చూపుతున్న పక్కగా చూసింది వసంత

చాలా పెద్ద తోటలా వుంది దూరం నుంచి చూస్తూంటే గుబురుగా అడవిలా కన్పిస్తూంది చెట్లపై నుంచి తెల్లని అంబులా మేడ పై భాగం మటుకు కనిపిస్తూంది

కారు ఎత్తుగావున్న గేటులోంచి లోపలికి సాగింది.

''అంత ఎత్తుగేటు ఓడి ...సిరెదే...'' నవ్వుతూ అంది వసంత

'ఈ గేటు నాకు తెలిసి ఎప్పుడో ఒక్కసారి వేశారు " నవ్వుతూ అన్నారు సుబ్బారావుగారు.

''అలాగా''' అంది వివరాలుచెప్తారని ఎదురుచూస్తూ వసంత. కాని సుబ్బారావుగారింకాప్రసక్తేలేదు. మామిడిచెట్లు దారికిటూ అటూ వున్నాయి. ఆ తోటంతా మామిడిచెట్లే. వాటి మధ్య ఎక్కడో ఒకటీ అరా తురాయిచెట్లు నిప్పంటుకున్నట్లు ఎర్రగా నిండుగాపూసివున్నాయి.

కారు యింటిముందు ఆగింది. తక్షణం సుబ్బారావుగారు కారు దిగి వసంతకి తలుపు తెరిచారు.

మళ్ళీ జన్మలో మరిచిపోలేదు వసంత. ఈ తొలి క్షణం ఆమె కళ్ళ ఎదుట అత్యద్భుతంగా హుందాగా గర్వంగా నిలచి ఉంది భవంతి పాతకాలపు అందాలన్నీ సంతరించుకుంది.

బాల్కనీలు. చిన్న చిన్న పిట్టగోడలు. చుట్టూ ... నరండా చుట్టూ పచ్చని వెదురు కిట్టీలు పైకి చుట్టి వున్నాయి. చుట్టూ గోడవానుకొని రకరకాల పూలచెట్లు వున్నాయి వసంత కన్నార్పకుండా చుట్టూ కలయచూసింది. ఎంత అందమైన యిల్లు! యింత అందంగా



ఎత్తుగా ఎక్కడుంటాయి యిళ్ళు? అంటూనే పైకి చూసింది.

మేడమీద కిటికీ అద్దాలకి ముక్కులు ఆన్చి రెండు ముఖాలు ఆత్రంగా కారుకేసి చూస్తున్నాయి. అప్రయత్నంగా వసంత కళ్ళు ఆ ముఖాలమీద ఆగిపోయాయి. అద్దంలోంచి అద్దాన్ని ఆన్చివున్న వాళ్ళ ముక్కులు వికృతంగా కనబడుతున్నాయి. నవ్వుతూ 'అది పిల్లల గది కాబోలు' అంది సగం స్వగతంగా.

అప్పుడే సుబ్బారావుగారూ పైకి చూశారు. నవ్వేడు. చెయ్యి ఊపాడు.

పైనుంచి పిల్లలూ చెయ్యి ఊపారు.

"వాళ్ళే మీ శిష్యులు. అప్పుడే కిందకి రాకూడదని వుంటారు. ఎవర్ని తీసుకొస్తానో చూద్దానికంత కష్టపడుతున్నారు" అన్నారు వసంతతో.

"ఇంత త్వరగా లేస్తారా?" ఆశ్చర్యంగా అడిగింది.

"లేస్తారు. తోటంతా తిరిగి నానమ్మకి పువ్వులు కోసి యిస్తారు పూజకి" అంటూ ముందు వరండాకేసి నడిచారు. వసంత ఆయన్ని అనుసరించింది.

చేతులు కట్టుకుని "దండాలుబాబయ్యా పెద్దమ్మగోరు మీకోసం చూస్తున్నారు." అంటూ పక్కగా నిలబడ్డాడు ఒకడు.

"ఏరా సూర్యం! కారులో సామాను దింపి అమ్మాయిగారి గదిలో పెట్టు" అని పురమాయించి "రండి వసంత గారూ" అంటూ ముందు హాల్లోకి దారి తీశాడు. సువిశాలమైన హాలు. మధ్యన బల్లవుంది. చుట్టూ సోఫాలున్నాయి. హాల్లో ఎడం ప్రక్క మెట్లున్నాయి. సూర్యం వసంత పెట్టెలు రెండూ పట్టుకుని ఆ మెట్లెక్కుతున్నాడు.

వసంత హాల్లో గోడలకున్న పాత కాలపు బొమ్మలు చూస్తూంది.

రవివర్మ బొమ్మలోలా అందంగా అన్ని నగలూ పెట్టుకొనివున్న ఓ బొమ్మ దగ్గరగా వెళ్ళి చూస్తూంది. ఆమె వెనుకనే సుబ్బారావుగారొచ్చి "అది అమ్మగారి చిన్నప్పటి బొమ్మ. యిప్పటి వీరికీ ఈ బొమ్మకీ పోలిక ఉండదు.

"ఎవరి అలికిడీ లేదేమంటి?" అడిగింది వసంత.

"ఎవరున్నారని? పిల్లల్ని చూశారు కదా. ఇక అమ్మగారు యింత ఉదయాన్నే పూజగదిలో వుంటారు. రాజమ్మగారు వంటింట్లో ఉంటారు. నూకాలు పిల్లలకి పాలూ అవీ చూస్తూవుంటుంది. మీరిలా కూర్చోండి. నేనిప్పుడేవస్తాను" అంటూ వసంత బదులుకోసం చూడకుండా సుబ్బారావుగారు తిన్నగా లోపలికి వెళ్ళిపోయారు.

బిక్కుబిక్కుమంటూ హాల్లో మధ్యగా నిలబడింది వసంత. గోడలనిండా పెద్ద పెద్ద బొమ్మలు- రాజాజీ హాల్లోలాగ! అనుకుంది వసంత. ఆ పాతకాలపు బట్టలు అలంకారాలతో ఉన్న బొమ్మల్లో పెద్దలు రావుగారి పూర్వీకులై వుంటారు అనుకుంది. "రామ్మా లోపలికి రా" అన్న పిలుపువిని ఉలిక్కిపడి పక్కకు తిరిగింది. కొంగుకు చేతులు తుడుచుకొంటున్న ఓ మధ్యవయస్కురాలు సుబ్బారావుగారి పక్కనే నిలబడి వుంది. "వసంతగారూ ఈమె రాజమ్మగారు. మన అమ్మగారికి దూరపు బంధువు. యిక్కడే వుంటారు చేదోడువాదోడుగా" పరిచయం చేశారు.

"నమస్కారం" అంది వసంత.

నమస్కరిస్తూనే వసంతని ఎగాదిగా చూసింది రాజమ్మ. ఆ చూపులో సహృదయత కనపించలేదు వసంతకి ఆ చూపులముందు ఏం చెయ్యాలో తెలియక తలవంచుకుంది బొటనవేలితో నేల రాయడం మొదలుపెట్టింది. అప్రయత్నంగానే గోళ్ళు కొరుక్కోవడం మొదలుపెట్టింది. నెర్వెస్‌గా అయితే అంతే వసంత.

''ఇంత చిన్నపిల్ల ఈ పల్లెటూళ్ళో ఎన్నాళ్ళుంటుంది సుబ్బారావూ? కొంచెం పెద్దావిడవి కుదర్చలేకపోయావా?''

సుబ్బారావు నవ్వేశాడు.

''రాజమ్మగారూ! పిల్లలకా టీచరు మీకా? పిల్లలు చిన్నవాళ్ళే కదా! ఏరీ అమ్మగారింకా పూజగదిలోంచి రాలేదా?'' మాట మార్చేస్తూ అడిగాడు.

రాజమ్మగారి మాటకి కుంచించుకుపోయింది వసంత. సిగ్గుతో చెంపలు ఎరుపెక్కాయి. కోపంగా సుబ్బారావు గారికేసి చూసి ఊరుకొంది.

''అమ్మాయి వస్తే తిన్నగా గదికి తీసుకురమ్మన్నారు'' అంటూ నా వెంట రా అన్నట్లు వెనుతిరిగి నడవడం ప్రారంభించింది రాజమ్మ.

''రండి నేను పరిచయం చేస్తాను'' అంటూ సుబ్బారావుగారుకూడా దారితీశారు.

బాగా లోపలవుంది పూజగది. అంత విశాలంగా ఉన్న యింట్లో ఉదయంపూట కూడా అలికిడి లేకపోవడం ఆశ్చర్యంగా తోచింది వసంతకి.

పూజగదికూడా పెద్ద విశేషంగా లేదు. పరిశుభ్రంగా వుంది.

ఒక గోడవారగా చిన్న మందిరం లాంటిది వుంది. దాంట్లో ఏం దేవుణ్ణి పెట్టుకున్నారోకూడా తెలియటం లేదు. పువ్వులు సింహాసనంమీద ఎత్తుగా వున్నాయి.

ఆ దైవం ముందు చేతులు జోడించి నిశ్శబ్దంగా కూర్చొని వున్నారు పెద్దావిడ.

పైవాళ్ళు వచ్చినట్లు గ్రహించారు కాబోలు కళ్ళుతెరచి పక్కకి తిరిగిచూశారు. ఆమె కళ్ళు తిన్నగా వసంతమీదపడ్డాయి. పక్కన కొంచెం దూరంలో నిలబడ్డారు సుబ్బారావుగారు.

"నమస్కారం అమ్మా! మీ పూజా సమయంలో వచ్చాం" నొచ్చుకుంటున్నట్లు అంటున్న సుబ్బారావు గారిని వారిస్తూ ''అబ్బెబ్బె పూజకిఅడ్డేమిటిసుబ్బారావు ఎప్పుడుపడితే అప్పుడే చేసుకోవచ్చు. దేవుడు వద్దంటాడా?'' అంటూ నవ్వుతూ కూర్చున్న చోటునే లేచి నిలబడారు.

''ఈమె వసంతగారమ్మా. మన స్వామీజీ ఆశ్రమంలో పనిచేస్తున్నారు. మనింట్లో పిల్లలకి చేదోడుగా వుంటూ చదువు చెప్పడానికిమె అన్ని విధాలా

తగినదని స్వామీజీ పంపారు'' పరిచయం చేశారు.

వసంత మాట్లాడకుండానే నమస్కరించింది.

శాంతమ్మగారు వసంత దగ్గరగా వచ్చి భుజంపై చేయివేశారు. "ఏమ్మా. నీకిక్కడ విసుగురాదు కదా? అంత మంది పిల్లల మధ్య వున్నదానివి!'' అప్యాయంగా అడిగారు.

ఇంతట్లోకే హడావిడిగా ఏ మాటలు వినకుండా పోతానో అని అక్కడికి వచ్చిన రాజమ్మ అందుకుంటూ.

''అదేమి టొదినగారూ! పొట్టచేత పట్టుకొని ఉద్యోగాలకు దిగిన వాళ్లు తెంపికెలా చేసుకుంటారు? ఎక్కడ జీతం రాశ్కెక్కువ యిస్తే అక్కడే వాళ్ళకి స్వర్గం!'' నవ్వుతూనే తీవ్రంగా.

ఆవిడ మాటకి అదిరిపడింది వసంత.

శాంతమ్మగారు కూడా చిన్న బుచ్చుకున్నారు.

ఆ క్షణంలో ఈ యింట్లోకి తన రాక నచ్చనిది ఎవరికన్న సత్యం తెలిసిపోయింది వసంతకి.

''ఈవిడంటే నాకసహ్యం వేస్తోంది!'' అనుకుంది మనస్సులో. ''ఇంత తెగించి చెప్పింది. ఈమెని లెక్క చెయ్యకపోడమే మందు'' అని నిశ్చయించుకుంది. ముఖానికి చిరునవ్వు తెచ్చిపెట్టుకుంది.

''మీరనేది నిజమేనండీ! ఉద్యోగం అన్నాక ఎక్కడైతేనేమిటి?'' అంది తేలికగా.

''నువ్వేం అనుకోకమ్మా రాజమ్మ నోరంతే ఎంతో సౌమ్యంగా చెప్తోతుంది అది వాస్తవంత పెడసరంగా వస్తుంది!'' అన్నారు శాంతమ్మగారు.

''మీరు బాధపడకండమ్మా. నాకు ఎంతమంది పిల్లలున్నదికాదు ఆ పిల్లలు ఒకరైనా అరైనా మనస్సుకు నచ్చిన రీతిగా చదువుసంధ్యలు నేర్పి వారినొక దారిలో పెట్టడమన్నదే నా ధ్యేయం. వారు అనాథలైనా నాకు ఒకటే. ఐశ్వర్యవంతుల ఒడిలో పుట్టిన బిడ్డలయినా నాకు ఒకటే'' అంది వసంత.

---

❋ "బరువు ఎక్కువగా ఉంది. ఈ కవరుకు ఇంకా 10 పైసలు స్టాంపులు అంటించాలి'' సోమనాథంతో అన్నాడు పోస్టల్ క్లర్కు.

''స్టాంపులు ఇంకా అతికిస్తే బరువు పెరుగు తుందికదయ్యా!'' అన్నాడు అమాయక సోమనాదం.

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.




"బాగా చెప్పావమ్మా" 'సుబ్బారావు-' అంటూ సుబ్బారావుగారికేసి తిరిగారు పెద్దావిడ.

"అమ్మాయి నాకు నచ్చింది. వచ్చిన ప్రతివాళ్ళూ ఈ రాజమ్మతో పడకే వెళ్ళిపోయారన్నా ఆశ్చర్యంలేదు అమ్మాయి అలా కాదు రాజమ్మకే అర్థం అయేలా చెప్పగల్గిదంటే గట్టిదే!" అంటూ నవ్వుతూ వసంత భుజం తట్టారు.

"నువ్విలాగే ఉండాలి. పిల్లల భవిష్యత్తుకోసం ఈ యింట్లో పాటుపడడమే నీలక్ష్యంగా చేసుకో అమ్మాయీ నాకు అదే ముఖ్యం ఈ చిల్లర మల్లర పన స్పర్థలు మన లక్ష్యంనుంచి విముఖులను చేస్తే మనకీ మిగిలిన సాధారణ మనుష్యులకీ తేడా ఏమిటి? రండి హాల్లో కూర్చుందాం. రాజమ్మా! అమ్మాయికీ, సుబ్బారావుగారికీ కాఫీలు పంపించు" అంటూ హాల్లోకి నడిచారు

తనని వెళ్ళిపొమ్మన్నట్టు గ్రహించి రాజమ్మగారు ముఖం గంటుపెట్టుకుని వంటింటికేసి నడిచారు.

హాల్లో కూర్చుంటూనే "నీకీ యింటి విషయాలన్నీ సుబ్బారావు చెప్పేవుంటాడు" అన్నారు

"లేదండీ పిల్లల్ని గురించి చెప్పారు

మీ కోడలు బోయిన దగ్గరనుంచీ యిలా యింట్లోనే టీచర్ని పెట్టుకొంటున్నారని చెప్పారు ''

"నా బెంగంతా పీళ్ళగురించేనమ్మా! ఎదిగీ ఎదగని ఆ మనస్సులో మంచి ఊహలు నాటాలనే నా తాపత్రయం. యింత చిన్న వయస్సులో ఆత్మీయుల పట్ల చిన్నచూపు ఏర్పడితే- అది శాశ్వతంగా వుండిపోతుందేమోనని నాభయం'' నెమ్మదిగా అంటూనే దీర్ఘంగా నిట్టూర్చారామె.

ఆమె మనస్సులో కొడుకుని గురించి చాలా చాలా మధనపడుతున్నారని అనుకుంది వసంత. అప్రయత్నంగా సుబ్బారావుగారికేసి చూసింది.

ఆయన తల దించుకున్నారు.

"మనం పిల్లలకి చెప్పే పద్ధతిలో వుంటుందండీ అదంతా. మీరలాటిదిగులు పెట్టుకోకండి. ఈ యింటి గౌరవంపట్ల మీ కెంత బాధ్యతవుందో- మీ చిరుతలని నాకు అప్పగిస్తున్నప్పుడే ఆ బాధ్యతనాకూ ఏర్పడుతుంది'' అంది గంభీరంగా వసంత.

కూర్చున్న శాంతమ్మగారు అమాంతం లేచి వసంత రెండు చేతులూ ఆప్యాయంగా తన చేతుల్లోకి తీసుకున్నారు. ఆమె కళ్ళు కృతజ్ఞతాభావంతో నీటి పొర కమ్ముకున్నాయి

చూడు వసంతా, నాకు యిప్పుడు ధైర్యంగా వుంది. యిప్పటిదాకా ఇక్కడ ఆరుగురు వుండి వెళ్ళారు ఏ ఒక్కరూ పిలా నాతో చెప్పలేదు. నే జీతం ఇచ్చి పెట్టుకున్న మనిషిలాగా ప్రవర్తించారు గాని. ఈ యింటిలో వున్నంతకాలమైనా దీని బాగోగులు వారివి అనుకోలేదు. చెట్టు పచ్చగా వున్నంతసేపే పిట్టలు గూళ్లు కట్టుకుంటాయి. మనం బాగున్నన్నాళ్ళే చుట్టాలూ పక్కాలూ ఓ హో అంటారు అందుకే పిల్లల కిలాంటి బాధ్యతలు. వాటి అర్థాలు తెలియచెప్పే టీచరమ్మ ఎప్పటికైనా వస్తుందా అని పరితపించాను. స్వామీజీ దయవల్ల నిన్ను పంపారు. పిల్లలు నిన్ను టీచర్ అన్నా నేనలా అనలేను. నిన్ను వసంతా అని పిలుస్తే అభ్యంతరం లేదుకదూ?''

వసంత కళ్ళు నీళ్లతో నిండాయి తండ్రి చచ్చిపోయాక ఎవరూ అలా అంత ఆప్యాయంగా స్వంతంగా తనని పిలువలేదు. స్వామీజీ కూడా "అమ్మా వసంతా'' అంటారేగాని వసంతా అని నోరారా పిలవలేదు. ఇంతటి సౌమ్యమూర్తి తల్లిలాగా అలా పిలుస్తానంటే అభ్యంతరం దేనికి? ''లేదండీ. మా నాన్నగారు పోయాక ఎవరూ నన్నింత ఆప్యాయంగా పిలవలేదు. ఆయనున్నప్పుడు మా యిల్లు వసంతా, వసంతా అని ప్రతిధ్వనించేది; అన్నిసార్లు పిల్చేవారు'' కళ్లు తుడుచుకుంటూ నవ్వింది వసంత.

"ఇక నేనూ అంతేఅనుకో" అంటూం

తంగానే రాజమ్మగారు పంపిన కాపీ పట్టుకుని నూకాలు వచ్చింది. దాన్నిచూపిస్తూ "ఇది మనింట్లోనే పెరటివైపువుంటుంది. నీకేం కావలసినా చేసి పెడుతూంది. దాని మొగుడే గురువులు. వాడూ మనతోటా దొడ్డీ కనిపెట్టుకుని వుంటాడు నూకాలూ! మన అమ్మాయిలకి కొత్త టీచర్ వచ్చిందని చెప్పు. ఓ గంటలో వాళ్ళని సిద్ధం చేసి టీచర్ గదిలోకి తీసుకెళ్ళు" అన్నారు.

"అలాగేనండమ్మగోరూ. అమ్మాయిగోరు బాగున్నారు" అంది ముసి ముసి నవ్వులు నవ్వుతూ నూకాలు. దాని నవ్వు సముద్రపు వరుగులా వుంది. దాని నుదుటిమీద అర్ధరూపాయంతబొట్టు ఉదయిస్తున్న సూర్యునిలావుంది!

"అయితే యికనేం?" అంటూ నవ్వేస్తూ. వనంకకేసి తిరిగారు శాంతమ్మగారు

"నూకాలుకి నచ్చానంటే యింక తిరుగులేదమ్మాయి. దానికి నచ్చకపోతే ఎన్ని తిప్పలు పెట్టి ఎన్ని నేరాలు చెప్తుందో. నచ్చితే అంత దాసోహం పడుతుంది! అవునా నూకాలూ?"

"ఆ! అదాంటె ఎలా? అమ్మాయిగారు నిజంగానే బాగున్నారమ్మా" అని

సిగ్గుపడుతూ కాఫీ కప్పులు పట్టుకు వెళ్ళిపోయింది.

''దీని పెళ్ళి యిక్కడే చేశాం. ఇది రావడం అసలు నా కోడలితో వచ్చింది వసంతా!''

''మీరు సెలవిస్తే ఓ సారి వూళ్ళో అలా చూసి నేను పన్నెండికి వెడతానమ్మా'' సుబ్బారావు అన్నాడు.

''అదేమిటి? మధ్యాహ్నం భోజనం చేసి సాయంత్రం వెళ్ళండి మీతో మాట్లాడవలసినవి చాలా వున్నాయి.''

''అయితే నేనలా ఊళ్ళోకి వెళ్ళి వస్తాను'' అంటూ లేచాడు సుబ్బారావు గారు.

''మీరిక్కడ స్వేచ్ఛగా హాయిగా వుండవచ్చు. మీ గది దాటి రాకూడదన్న నిర్బంధమేమీ లేదు' అని నవ్వుతూ వసంత దగ్గిర కూడా సెలవు తీసుకుని వరండా దాటి కారు దగ్గిరకి నడిచారు.

''మా వాడికంటె సుబ్బారావు నాలుగేళ్ళకంటే పెద్దవుండడు. అయినా చూడు ఎంత బాధ్యతగా ప్రవర్తిస్తాడో. ఇతగాడే లేకుంటే ఓ రోజు కూడా ఈ ఊళ్ళో పని జరిగేది కాదనుకో. వసంతా! మీ వాళ్ళంతా ఎటువైపు?'' కుతూహలంగా అడిగారు.

''మేం అంత పెద్ద కుటుంబం కాదండీ మా నాన్నగారు కోరి పెళ్ళి చేసుకోవదంతో చుట్టాలందరికి దూరం అయిపోయారు. అప్పట్నుంచీ పట్నంలో నే ఉండడం. అమ్మపోయాక మళ్లీ పెళ్ళి చేసుకోలేదు. నాన్నగారు పోయాక దరిదాపు వంటరినే. ఒక్క స్వామీజీ తప్ప నా అని చెప్పుకోతగ్గవాళ్లు లేరండీ నాకు!'' అంది వసంత

ప్రపంచంలో అంతా దుఃఖం ఎప్పుడూ ఉండదమ్మా భగవంతుడు క్రూరుడూ, దయామయుడూ కూడా. లేకుంటె నేను చూడు చెట్టంత కొడుకున్నాడు. ఐనా వంటరిని. పంటలంటి కోడలు యెవరూ ఊహించనంత త్వరగా వెళ్ళిపోయింది. ఈ పిల్లలని చూసుకుంటూ వుండమని నాకు శాసించాడు!''

''మీరేం బెంగ పడకండి. ఇక నుంచి పిల్లల విషయంలో నిశ్చింతగా వుండండి వారిని తీర్చిదిద్దుతానని మాటిస్తున్నాను మీకు'' అంది ఆవేశంగా వసంత.

''అంతేకాదు వసంతా. గొప్పవాళ్ల యిళ్లల్లో కోటి లోపాలుంటాయి. వాటిని గడప దాటనివ్వకూడదు. నీకు మనస్సు కష్టం కలిగేలా ఎవరేనా ప్రవర్తించినా నాకోసం అవేమీ పట్టించుకోనని కూడా మాటివ్వు'' అంటూ అమాయకంగా చేయి చాచారు శాంతమ్మగారు.

ఆత్రంగా ఆ చేయి తన రెండు చేతులలోకి తీసుకుంది వసంత.

''మీరేం అనుమానించకండమ్మా. నే నీ యింటికి కూలికి రాలేదు ఆప్యాయం

ఆదరణ కరువైన పిల్లలకి వాటినందిస్తూ వారిని ఉన్నతులుగా తయారుచెయ్యమని పంపారు స్వామీజీ. అదే నా లక్ష్యం, మిగిలిన చికాకులకి బెదరిపోను నేను. అంతేకాదు. మీరు నన్ను మీ మనిషిగా చూసుకోండి. పైదానిగా చూడకండి. నమ్మిక యిచ్చిపుచ్చుకున్నప్పుడే దానికి విలువ'' అన్నది వసంత.

వసంత చేయి గట్టిగా నొక్కుతూ ''ఇప్పుడెంత తేలికగా వుంది నా మనసు! కొత్త టీచరొస్తుందన్నప్పుడల్లా వారం రోజులు బెంగపడేదాన్ని! ఇక ఆ బెంగ లేదు. నీ రూమ్‌కి వెళ్ళమ్మా! నూకాలు పిల్లలకి స్నానాలు చేయించి తీసుకు వస్తుంది'' అంటూ లేచారు.

ఆమె అలా వంటింటికేసి సాగగానే వసంత హాల్లో మెట్లకేసి నడిచింది. వెడల్పుగా వున్న మెట్లమీద ఆకుపచ్చని కార్పెట్టువుంది. మెల్లగా పైకెక్కి పక్కకు తిరగ్గానే వుంది తన రూము. తనరూములోకి వెడుతూ యధాలాపంగా ఎదుటి గదికేసి చూసింది. కొంచం తలుపు తెరచుకొని రెండు ముఖాలు విప్పారిన కళ్లతో తననే చూడ్డం గమనించింది. తనుచూడగానే ముఖాలు లోపలకు లాక్కొని తలుపు మూశారు పిల్లలు. నవ్వుకుంటూ తన గదిలో ప్రవేశించి తలుపు చేరవేసింది వసంత.

గది విశాలంగా బాగుంది. గదిలో ఒక పక్క మంచం వుంది. పెద్ద బీరువావుంది. యింకో పక్క ఒక బల్లా నాల్గు కుర్చీలూ వున్నాయి. గోడలు బోసిగా వున్నాయి.

వసంత మంచం మీద కూర్చొంది అంతా కలియ చూసింది.

మెల్లిగా లేచి పెట్టె ముందు కూర్చుంది. అది తెరచే లోగానే నూకాలు వచ్చేసింది.

''అమ్మాయిగారూ, బట్టలన్నీ అంది స్తాను మీరెట్టేసుకోండి.'' అంటూ బీరువా తెరిచింది. లోపల అరల్లో కాగితాలు కూడా వేసి వున్నాయి.

''నేనే యిదంతా రెడీ చేసేశాను.'' అంది గర్వంగా నూకాలు.

''అలాగా'' ఏదీ ఈ పెట్టెలోవన్నీ అందించు'' అంటూ బీరువా దగిర నిల బడింది వసంత.

'చీరలు, జాకెట్లు, పరికిణీలు అన్నీవరసలగా పెట్టుకుంది. బీరువాలో సగం కూడా రాలేదు. ఆశ్చర్యంగా చూసింది నూకాలు.

'రెండో పెట్టె తెరు నూకాలూ పుస్తకాలన్నీ అల్మారాలో పెడతాను.'' అంది వసంత.

నూకాలు అందిస్తుంటే పుస్తకాలు చక్కగా తీర్చి వరసలుగా పెట్టింది.

పెట్టె అడుగున వున్న గాంధీజీ పటం తీసి టేబిలు దగ్గిర వున్న గోడకి తగిల్చింది.

"మరేంటమ్మగారూ రుషల్లా వున్నారూ" అంది నవ్వుతూ నూకాలు.

"ఏం?" అంది వసంత.

"లేకుంటే ఏంటా బట్టలు? మీ బోటి ఆడకూతుళ్ళకి అంతేనా వుంటాయి? రామ? రామ?" అంది.

"చాలవేంటి నూకాలు." సరేగాని నే స్నానంచేసి సిద్ధంఅవుతాను పిల్లల్ని పిలుచుకొస్తావా?"

"అదేనండీ అమ్మాయిగారూ. పెద్ద పాప సుందిమ్మ చాలా పిరికి ప్రాణంతల్లీ పోయిన టీచరమ్మ కొట్టికొట్టి చదువంటే భయం పుట్టించింది? మరొకింత ఓర్పుగా వుండాలి." అంది నూకాలు.

"ఏం నూకాలూ ఆ టీచరు కొట్టేదా?" ఆశ్చర్యంగా అడిగింది వసంత.

కొట్టడమే కాదు. చిన్నమ్మ దాడీఖ చెప్తే అవన్నీ వెళ్ళి పెద్దమ్మగారికి చెప్పేది. దాంతో ఆమెగారూ సుందమ్మని కోప్పడేవారు" నొచ్చుకుంది నూకాలు.

"చిన్నపిల్లా?" కుతూహలంగా అడిగింది వసంత.

"అది గడుగ్గాయి పెద్దమ్మగారి పేరెట్టవలసినపిల్లది కానేకాదు." ఖచ్చితంగా చెప్పేసింది నూకాలు.

"శాంతా పిల్ల పేరు?"

"అవునండి అదో అగ్గి. టీచరమ్మ అలుసు చూసుకుని సుందమ్మని కాల్చుకు తినేది? మీరు కొంచెం చిన్నమ్మనిమార్చాలి ముందు." అంది నూకాలు.

"సుంది అంటే సుందరా?"

"అవును. చాలా భయస్తురాలమ్మ. కాని మహమంచి గుణవంతురాలు వాళ్ళ నాన్నగారంటే ప్రాణం. ఆయన పట్నం నుంచి ఎప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తూనే వుంటుంది."

"అవును కాని నూకాలూ. మీ అయ్యగారికి పట్నంలో ఏం పని?"

"నా కెట్టా తెలుస్తదమ్మా. రకరకా

---

✲ నారదుడు: ఏమండి "బ్రహ్మగారు" మీ మూడో తల ఏమయింది?
బ్రహ్మ: నాకు మా ఆవిడకు కోపం వచ్చింది. ఆమె ఆ కోపంలో "నా మూడో తల" తీసేసింది.

నారదుడు: మరి మీరేమి చేశారు.

బ్రహ్మ: ఆమె "వీణ"ను రెండు ముక్కలు చేశాను. అదంతా ఎందుకు నారదా నీవు భూలోకానికి వెళుతున్నావుకాబోలు ఒక వడ్రంగిని తీసుకురా వీణ బాగుచేస్తాడు. లేకపోతే నా రెండో తల........




లాగా చెప్పకుంటారు, మీకు సెక్రటరీ బాబు చెప్పలేదా?'' అడిగింది సూకాలు.

"నేనే అడగలేదు'' అంది వసంత. ఆ క్షణంలో ప్రస్తుతానికింత తెలుస్తే చాలు అన్న సుబ్బారావుగారి మాటలు గుర్తుకి వచ్చాయి.

''పిల్లలు మటుకు బంగారు బొమ్మలు తల్లీ, తీసుకొస్తాగా, మీరే అంటారా మాట.'' అంటూ స్నానానికి నీళ్ళు సిద్ధం చేయడానికి గదిలోంచి పక్కకి వెళ్ళింది సూకాలు.

వసంత అలసిపోయింది. మరి తెల్లవారు ఝామున లేచి ప్రయాణం చేసిందేమో ఓసారి నడుం వాలిస్తే బాగుండును అనిపించింది వసంతకి. అలాగే మంచం మీద వాలింది. రెండు నిముషాలు కూడా దాటాక ముందే నిద్రకొరిగింది సూకాలు నీళ్ళతోడి లోపలికి వచ్చి చూసేసరికి వసంత కళ్ళు మూసుకుని వుంది. పోనీ కాస్సేపు పడుకోనీ అని పిల్లలవైపుకి వెళ్ళిపోయింది.

''టీచరెలా వున్నారు?'' అంటూ ఒకటే గొడవ పిల్లలు.

"బాగున్నారు. సుందరమ్మగోరూ మీకు నచ్చి తీరుతారా టీచరమ్మ'' అంటూ సుందరికి తలదువ్వడం ప్రారంభించింది సూకాలు.

''నాకేం నచ్చలేదు. నే కిటికీలోంచి చూశానుగా.'' అంది శాంత.

''నీకూ నచ్చుతారు. కొన్నాళ్ళు ఓట్టపు

బాగా పాడతారు. ఆడిస్తారు. సరదాగా తిప్పుతారంట'' అంటూ చెప్పింది సూకాలు.

''పొద్దున్నుంచి నాన్నారు రాలేదేం సూకాలూ?'' జాలిగా అడిగింది సుందరి.

''వస్తారంటమ్మా. వచ్చేవారం వస్తారంట. సెక్రటరీగారు పెద్దమ్మగారి చెప్తూంటే ఈ చెవులతో విన్నాను సుందమ్మ' అంటూ పిల్లదాని బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకుంది.

కాంతికి కూడా తల దువ్వి. స్నానాలు చేయించింది. చక్కని ఫ్రాకులు తొడిగింది. ముఖాలకి పౌడరు రాసి చిన్న తిలకం పెట్టి — ఉదయమే తను కోసిన పూలు దండకట్టి పెట్టింది — యిద్దరికీ.

''రండి టీచరమ్మని చూసి వద్దాం. ఈ రోజంతా కబుర్లు. రేపట్నుంచే పాఠాలు'' అంటూ ఇద్దరినీ చెరో చేత్తో పట్టుకుని వసంత, గదిలో ప్రవేశించింది సూకాలు. వసంత అలాగే హాయిగా పక్కమీద నిద్రపోయింది అది చూసి సూకాలు 'మీరిలా మాట్లాడకుండా కుర్చీలో కూర్చోండి. నే కిందకెళ్లి టిఫెన్లు సిద్ధం చేసేసివస్తాను' అంటూ వాళ్ళని కూర్చోపెట్టి క్రిందికి వెళ్ళింది సూకాలు.

సూకాలూ అటు వెళ్ళగానే కాంతి లేచింది గది నాలుగు మూలలూ కలియ చూసి వసంత మంచం దగ్గిర కెళ్ళి పిలబడింది. కళ్ళు పూర్తిగా విప్పి ఆశ్చర్యంగా చూస్తూ విలబడింది కాంతి.

వసంత టీచర్లా లేచలేదా చిన్నదానికి రహస్యంగా చెయ్యి చూపి దగ్గిరకిపిల్చింది 'చూడు' అంది అంతకంటే రహస్యంగా.

''ఏమిటి?'' అంది అమాయికంగా సుందరి.

''టీచర్లా లేదు కదూ?'' అంది కాంతి.

''ఏం?'' అంది సుందరి.

''చూడు ఎంత జడో? టీచర్లు పిగ చుట్టుకుంటారు కదా?'' అంది అతి రహస్యంగా.''

మంచం పక్కన అలికిడికి కొంచెం కళ్లు తెరచింది వసంత. తన ముఖంలోకి వింతగా ఆశ్చర్యంగా చూస్తూన్న రెండు చిన్న ముఖాలు కన్పించాయి.

అమాంతం రెండు చేతులూ ఇద్దరి భుజాల మీద వేస్తూ లేచి కూర్చుంది వసంత.

''అమ్మ దొంగల్లారా? మీరు చేస్తున్న పని యిదా?'' అంటూ నవ్వింది.

''నమస్తే టీచర్!'' అంటూ ఆటోమేటిక్‌గా చేతులు జోడించి గట్టిగా కాంతి మాట్లాడక చేతులు జోడించింది సుందరి

''ఎంతసేపట్నుంచి చూస్తున్నారిలా కుతూహలంగా అడిగింది వసంత.

''ఇప్పుడే వచ్చాం. సూకాలేమో కిందకెళ్లిండి.'' అంది కాంతి.

''నా పేరు సుందరి'' అంది సుందరి



పార్లే గ్లూకో-
బిస్కట్లు
ఎక్కువ రుచిగలవి-
ఎక్కువ శక్తితో
నిండినవి
విటమిన్లు
ప్రోటీను కాల్షియమ్‌వున
పాలు గోధుమ ం చదార
గ్లూకోసల శ్రేష్ఠత
ఎల్లప్పుడూ వీటిలో
వు టాయి
PARLE BISCUITS Gluco
everest/306h/PP Tel
పిల్లలు పార్లే బిస్కట్లు తినాలి
పెరిగి ఆనందంతో వుండాలి
భారతదేశ లో అత్యధికమెన అమ్మక కలిగిన బిస్కట్లు పార్లే గ్లూకో

"నన్నూ శాంతి అంటారు" శాంత.

"గుడ్. నా పేరు వసంత" అంది వసంత.

అంతా నవ్వేశారు గొల్లున. అప్పుడే లోపలికి వస్తున్న నూకాలు నవ్వులు విని అమ్మయ్యా! అనుకుంది "రండి రండి. మీరు తోటలో ఆడుకుంటూంటే టీచరమ్మ స్నానం చేసివస్తారు టిఫిన్లు చేసి కబుర్లు" అంటూ వాళ్ళని కిందకి పంపేసింది.

వసంత నెమ్మదిగా స్నానంచేసి తల దువ్వుకుంది. శుభ్రమైన తెల్లని చీర కట్టుకుని గది తలుపులు చేరవేసి కిందికి వచ్చింది. అప్పటికే హాల్లో పెద్దమ్మగారు, యిద్దరు పిల్లలూ, సుబ్బారావుగారూ కూర్చుని ఉన్నారు.

"అదిగో టీచర్!" అంది శాంతి వసంతని చూడగానే.

"అయితే పరిచయా లయ్యాయన్న మాట." అంటూ నవ్వారు సుబ్బారావుగారు.

"శాంతితో పరిచయం కాకుండ ఎలా వుంటుంది? సుందరీ టీచరుతో మాట్లాడావా!" అడిగారు పెద్దావిడ.

"మాట్లాడా" నన్నట్లు తలూపింది సుందరి.

"సుందరికి మాటలు రావండీ. యింక నేమి నేర్పాలి." అంది నవ్వుతూ వచ్చి తనూ కూర్చుంది వసంత. కబుర్లతో సరదాగా అంతా టిఫిన్లు తినడం ముగించారు.

మళ్ళీ వూళ్ళో పనులు చూసుకుందుకి వెళ్ళాలి అంటూ "నేను మధ్యాహ్నంగా బయలుదేరి వెళ్ళిపోతాను వసంతగారూ, వెళ్ళేముందు కలుస్తాను." అంటూ వెళ్ళారు సుబ్బారావుగారు.

వసంతా పిల్లలూ తోటా దొడ్డీ కలియ తిరిగారు. శాంతి వసపిట్టలా వాగుతుంది. సుందరి అతినెమ్మది. ఎంతో సేపటికి తనంతట తానుగా టీచర్ చెయ్యి గట్టిగా పట్టుకొంది. ఆ చేతిని నొక్కి అలాగే ప్రేమగా పట్టుకుంది వసంత. వారిద్దరి మధ్యా ఒక విధమైన బంధం ఏర్పడింది. చేతుల కలయికతో యిక పరవాలేదు అనుకుంది వసంత.

భోజనాలూ అవీ ముగిసేసరికి రెండు గంటలయి పోయింది. పిల్లలు తమగదిలో పడుకున్నారు. కబుర్లు చెప్పి చెప్పి అలసిపోయారేమో—యిట్టే నిద్రకి ఒరిగారు. వసంత ఏదో పుస్తకం తిరగేస్తూ గదిలో కూర్చుంది.

"నే రావచ్చా" అంటూ లోపలికి వచ్చారు సుబ్బారావుగారు. 'రండి' అంటూ ఒక కుర్చీ చూపెట్టింది వసంత.

"నేను వెడుతున్నాను – స్వామీజీకి ఏమైనా చెప్పాలా!" అడిగారు.

"అప్పుడే ఏముంటుంది చెప్పడానికి! నా కిక్కడ బాగానే వుందని చెప్పండి" నవ్వుతూ అంది వసంత.

"పెద్దమ్మగారికి మీరు బాగా నచ్చారు. లక్షణం అయిన పిల్ల అన్నారు. అంటే ఏమిటో!'' నవ్వేశారు సుబ్బారావుగారు.

'పట్నంలో రావుగారేం పని చేస్తారు?' హఠాత్తుగా వసంత అడిగింది.

ఎదురు చూడని ఈ ప్రశ్నకి సుబ్బారావుగారు కూడా ఆశ్చర్యపడ్డారు.

"వ్యాపారం" అన్నారు.

''అదే ఏం వ్యాపారం అని? ఇంత చక్కని యిల్లు యింత మంచి తల్లి, పిల్లలు—వీటన్నిటికీ అంత దూరంగా వుంచుతున్న ఆ ముఖ్యమైన వ్యాపారం ఏమిటి?'' అంది వసంత.

''వసంతగారూ. అది నాకూ తెలియదు. తెలిసినా చెప్పకూడదు. వారెలాగా వారంలో వస్తారు. యిక్కడ ఆయినకి ముఖ్యమైన ఓ కౌలుదారు చావు బ్రతుకుల మధ్య వున్నాడు. వాడు కన్ను మూసేలోగా కౌలు మార్చాలి. అందేత అప్పుడు మీరే తెలుసుకుంటారుగాని సరేనా.'' అంటూ లేచారు సుబ్బారావుగారు

'వుండండి' అంటూ కాగితం తీసుకుని ఓ లిస్టు రాసింది వసంత.

'ఈ పుస్తకాలు, మెటీరియల్ మీరు మళ్ళా వచ్చేటప్పుడు తీసుకురండి. పిల్లలకి కావాలి" అంది లిస్టు అందిస్తూ.

''అలాగే—నే వస్తే సరే. లేకుంటే పంపిస్తాను. సరేనా?'' అంటూ సెలవు తీసుకుని వెళ్ళిపోయారు సుబ్బారావుగారు.

చూస్తుండగా సూర్యాస్తమానం అయింది. చీకటులు నాల్గుమూలలా అలముకుంటూన్నాయి. తోట దట్టంగా వుండడంతో త్వరగా చీకటిపడిపోయినట్టుంది. కాని చెట్ల సందులనుంచి ఎర్రని కాంతి వింతగా పచ్చని చెట్లు నిప్పంటుకున్నట్లు కన్పిస్తూంది. ''ఇక్కడ తొలి ఉదయం చూశాను. తొలి సాయంత్రం చూశాను. చాలా అందంగా వున్నాయి'' అనుకుంటూ పక్కమీద వాలింది వసంత. చాపచుట్టి చంకన పెట్టుకు వచ్చింది నూకాలు.

''కొత్త స్థలంకదా. అమ్మగారు సాయం పడుకోమన్నారు'' అంటూ వసంత మంచం పక్కన చాప పరుచుకుంది నూకాలు. ఏదోదో లోకాభిరామాయణం మాట్లాడుతోంది—ఊళ్ళో అందరి విషయాలూ చెప్తూంది. ఊ కొడుతూనే కిటికీలోంచి కన్పిస్తున్న నక్షత్రాలు రెండింటిని తదేకంగా చూస్తూంది వసంత. ఉండుండి అవి వెల్గి ఆరుతున్నట్టున్నాయి మనుష్యుల ఆశల్లాగా.

# ధర్మానికి పాదాలెన్ని ???


ఆనందంగా ఆహ్లాదంగా
వెలగాల్సిన ఒలింపిక్ క్రీడారంగం
కొందరి నీచ బుద్ధికి దుష్టశక్తికి
ఓ చిన్న "జలియన్ వాలాబాగ్"
అయింది.
ప్రికాషన్స్‌తో అన్ని కాషన్స్ తోవున్నా
అశక్తుల్నిచేసి మదోన్మత్తంతో
చంపేశారు—చంపుక పోయారు.
ఇదేరీతి—ఈ లోకపు నీతి.
ఈ లోకంలో ధర్మం నడచే పాదాలెన్నో?
ఆఫీసుల్లో మామూళ్ళు.
కాలేజీల్లో డొనేషన్లు
అమ్మాయి వివ్వాలంటే కానుకలు.
అబ్బాయివి పట్టాలంటె కట్నాలు.
అందుకే ఈ అనర్థాలు
మరి ధర్మానికి పాదాలెన్నో??
అనావృష్టితో ఓ వైపు
అతి వృష్టితో ఓ వైపు
నేచరే ఫామిలీ ప్లానింగ్ జరిపేస్తోంది
పొట్టకు లేక ఒకడు ఛస్తుంటే
మరొకడు పొట్ట పట్టక ఛస్తున్నాడు
అందుకే అన్పిస్తోంది—
ధర్మం మొండిగా నడుస్తుందేమో!
విమానాల హైజాకింగ్‌కే హడలయి
ఛస్తుంటే
ఆటంబాంబుల ఆధిక్యతతో ప్రపంచాన్నే
హైజాకింగట
అందుకు రాన్సమ్ ఎవరివ్వాలో ఎవరి
కివ్వాలో
అలాంటి రాకాసులున్న ఈ రాక్షస
రాజ్యంలో

అధర్మానికే పాదాలు మెండు
మరయితే ధర్మానికి పాదాలు మొండె!!
కాలంమారింది ధర్మందారి తప్పింది
నాయకులంతా వినాయకులై
విశ్వాన్ని ఉండ్రాళ్ళుచేసి స్వాహాచేస్తుంటే
విందులనంతరం విసరేసిన విస్తళ్ళకై
కుక్కలతో సమానంగా ఎగబడే
కోటి మానవాళిని చూస్తుంటే
ఏమనిపిస్తోంది?
ధర్మానికి పాదాలున్నాయా?
ఆ రోజుల్లో—
యఫ్. ఎ అంటే అమితానందం
బి. ఎ అంటే అమితోత్సాహం
ఈ రోజుల్లో—
బి. ఎ అయినా బి యస్. సి అయినా
రైల్వే గాంగ్ కూలీగానో
పెద్ద "గార్డన్" మాలిగానో
రిక్షా వాలాగానో లేక
రైల్వే పోర్టరు గానో
పని చెయ్యాల్సిందే—ఈ జానెడు
పొట్ట నింపాల్సిందే—
హుం—ధర్మానికి పాదాల్లేవు.
కృత నిశ్చయంతో గంపెడు కూర్మితో
గుండ్లు దూసుక పోతున్నా గుండె
నిబ్బరంతో
అంతా పోగొట్టుకొని ఆత్మార్పణ చేసి
సహనానికి అందరి 'శెభాష్' అంది
యు యన్‌లో సభ్యత్వం కోరితే
వీటో అని మాటుకి పొమ్మంటున్నారు—
నో—ధర్మానికి పాదాల్లేవు

—డా॥ భూషణం

# పిలనేవరు?

ఆర్ యస్. కె. మూర్తి



మంత్రి గోపాలంగారి ప్రైవేటు రూంలోకి తడబడుతున్న మనస్సుతోనే అడుగు పెట్టాడు గోవిందయ్య. గోవిందయ్యంటే ఆ ప్రాంతానికంతా పెద్దదైన కంట్రాక్టర్సు ఫరం జనరలు మేనేజరు. ప్రభువులింత పెంద లాడే లేచి, ఆఫీసుకొచ్చి, తనకు కబురు పెట్టారంటే పెద్ద విశే

షమే ఏదో ఉండి ఉంటుంది. అదేమిటో ఊహ కందకనే అతని మనస్సు తడబడుతున్నది కొంప తీసి—ఆ కూలి పోయిన బ్రిడి గొడవ కాదు గదా?

గోవిందయ్య గదిలో అడుగు పెట్ట గానే ఆతనిపంక చూశారు మంత్రిగారు.

అమ్మయ్య ! మంత్రివరేణ్యులకే తనతో ఏదో పని తగిలిందన్నమాట,.. లేకపోతే, కాగితాలు "చూడ్డం" అనే పనిలో నిమగ్నులై తన రాకను గుర్తించే వారు కాదు గదా?

ఓటవు పడిన మనస్సుతో వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు గోవిందయ్య ... మంత్రుల గోత్రాలు కంట్రాక్టర్ల కెరుక,

"ఏం గోవిందయ్యా, ఈ మధ్య ఎక్కడా కనిపించడమే లేదే?" చిరు నవ్వులు చిందించారు గోపాలంబాబు.

'చిత్తం. చిత్తం " అంటూ వాటిని స్వీకరించాడు గోవిందయ్య ఆ రెండు చిత్తాలలో ఏ ఒకటి వారి ప్రశ్నకు సమాధానంగా తీసుకున్నా ఫరవాలేదనే హామీ యిస్తూ.

"ఏం లేదయ్యా, నీతో ఓ చిన్న పని వచ్చింది.. " చెయ్యి క్రిందయ్యేటప్పటికి అమెరికా అధ్యక్షుడంతటివాడు వినమ్రుడై పోయాట్ట!

"చిత్తం" అని ఒక్కసారి మాత్రమే అన్నాడు గోవిందయ్య. ఈ సంగతి, తనకు ముందే తెలుసు కాబట్టి రెండుసార్లు చిత్తమనటం అనవసరమని కాబోలు!

"అదే... ఈ మధ్య మీ ఫరంలో క్లర్కుపోస్టు లేవో వచ్చినైటగా? మా మేనల్లుడు లేడూ, రఘు, వాడు అప్లయి చేశాట్ట...."

ఇంత పెద్ద గోవిందయ్య నిజంగానే కంగుతిన్నాడు—ఈ మాట వినటంతో.

"అదేమిటి బాబుగారూ, చినబాబుకి ఉద్యోగమెందుకు?"

"నర్లే, ఈ కాలపు పిల్లలతో ఒకటా చిక్కు. మా రాధ లేదూ...అదే, మా అమ్మాయి, అది పట్టుపట్టి కూర్చుంది.పని చేసేవాడ్ని తప్ప చేసుకోనని, బావకు పని చేసే కర్మ మేమిటమ్మా .. అంటే వినదే! అదీ చిన్న ఉద్యోగమే చేయాలిట. ఈ పాడు నవలలు చదవటంతో వచ్చిన తిప్పల్లే యివన్నీ, ఇంతకీ మావాడికేమన్నా అవకాశముందేనా!"

"చిత్తం చిత్తం. తమరు చెప్పటం."

"మరి మీరు పరీక్షేదో పెట్టారుట?"

"ఏమిటీ, పరీక్షకు కూడ కూర్చొన్నా రటనా చినబాబుగారు!" బుట్టో హిందూ దేశం మీద ద్వేషం మానుకున్నాడంటే కలిగేటంత ఆశ్చర్యం కలిగింది గోవిం దయ్యకు.

"అదే ...కూర్చోందామనే అను కున్నాట్ట. తీరా ఆ రోజే అమ్మాయి పందెం కాందిట. జేమ్సుబాండు సినిమాకు టిక్కెట్లు సంపాదించు. చూదాం నీ ప్రతాపం—అని. దాంతో వాడికి రోష మొచ్చి, అదేమిదేమని పి. యం. గారి చేతనే ఫోను చేయించి టిక్కెట్లు సంపా యించాట్ట. అందువల్ల...."

"పోన్లెండి బాబుగారూ. చినబాబు పరీ క్షలో కూర్చోవాలా ఏమిటి? ఎవరో రాం బాబుట. పరీక్షలో ఫస్టు నొచ్చాడు పైగా

"రక్షించావయ్యా. పెద్ద వర్రీ తీసే శావు."

"చిత్తం చిత్తం. మరి...."

"పిళ్ళు నమలక్కరలేదులే. మనో దంతా ప్యూర్ బిజినెసు! తెలుసుగా చెప్పు' ఫరవాలేదు "

"అదే ...అవంతెన కూలిపోయింది గదా! తమ రిపోర్టిఫోలిమో మార్చినట్లు న్నారు. కాస్త వారితో చెప్పి."

"ఓరి నీ గోల కూల! దబ్బు కట్ట

---

రాజ్యాంగమాంత్రాగంలో అసలు విలనెవరు?

విలను కాని నాయకుడు 'తంద్రి' ఉద్యోగస్థుడేనా?

---

బి. యి. ఇవ్వాళే ఆర్డర్సు పంపుదామను కున్నాం. ఇంకానయం. పంపాం కాదు. అది సరే. మరి చిన్నబాబు అప్లికేషనన్నా పెట్టారటనా?"

"ఏదో పెట్టాడుటలే కాని. మరేదో చాల సర్టిఫికేట్లు కావాలన్నారుటగా, అవన్నీ ఎక్కడున్నయ్యో. ఏమో? అందుకని...."

"పోనిదురూ. అవన్నీ నేను చూసు కుంటాగా. రేపు వచ్చి జాయినైనట్లు సంతకం పెట్టి వెళ్ళమనండి."

మంటారని భయమూ ఏమిటి? మన పాలకు లంత "ప్రజా' పీడకులు కాదులే. భయ పడకు ఆ...అది సరే మన వూళ్ళో మంచి వజ్రాలు ఎక్కడ దొరుకుతయ్యో తెలుసా? వజ్రాల నెక్లెసు కావాలని అమ్మాయి ఒకటే గోల! ..." ప్యూర్ బిజినెసు!

"ఎందుకు బాబూ, మా పీరావారి రాంగానే మంచి నెక్లెసు దగ్గరుండి చేయించి రాధమ్మగారి పెళ్ళికి ప్రెజెంటు

చేయనూ? దయుంచండి....'' ఫ్యూచర్ బిజినెస్సే మరి!

* *

''మీరు పంపిన అప్లికేషనులో మీరు పి. యు. సి. ప్యాసైనట్లు దాఖలా సర్టిఫికేటు లేదు కాబట్టి, మీ అప్లికేషను తిప్పి పంపటమైనది.''

మెమో చదువుతున్న రాంబాబు విశ్చేష్టుడైనాడు బి. యి. డిగ్రీ పంపిన తన అప్లికేషనులో పి. యు. సి. ప్యాసైనట్లు దాఖలా లేదా? వళ్ల ఎన్నో సర్టిఫికేట్లు కావాలంటే అన్నీ ఓపికగా పంపాడే! ఎంతో బాగా పరీక్షలు వ్రాశాడు తాను వచ్చినవారంతా మొదటి గంటలోనే లేచి పోతే ఈ ఉద్యోగమన్నా తప్పక వస్తుందని కలలు గంటున్నాడే! క్లర్కు పోస్టే అయినా, కంట్రాక్టర్సు పరం కాబట్టి తన యింజనీరింగు డిగ్రీ ఏదో ఒకనాటికి ఉపయోగ పడవచ్చని సంతృప్తి చెందాడే! కాని ఏమైంది తన బ్రతుకు?

నాన్నకెలా ఈ విషయం చెప్పటం!

పాపం, రిటైరైన బడిపంతులు. కుటుంబ పోషణకు ఎంత కష్ట పడుతున్నాడో! తానే విధంగానూ తోడ్పడక పోగా, ఎంతో ఖర్చు పెట్టాడు, ఈ ఉద్యోగానికి. ఎలా నాన్న ముఖం చూడటం? ఇంటికెలా వెళ్ళటం?

♦ ♦ ♦

అంత ఎండలోనూ పోయి పార్కులో కూర్చున్నాడు రాంబాబు.

మనస్సు శూన్యమై పోయింది ఆలోచనలు జిల్లేడు పత్తిలా ఎగరసాగినై. సాయంత్రం యెప్పుడై పోయిందో!

ఈ శూన్యపు బ్రతుకుల మీద, ఈ జీవచ్ఛవాలమీద చీకటి ముసుగులాగి పారిపోవాలని చూస్తున్నాడు సూర్యభగవాన్లు.


సాయంత్ర ప్రసారం ప్రారంభించారు రేడియోవారు.

'' .. యువకులలో నైరాశ్యంపోవాలి. అధికారులలో అవినీతి, నాయకులలో ఆశ్రిత పక్షపాతం లేకుండా రూపు మాపటంలో యువకులంతా ప్రభుత్వానికి అండగా నిలవాలి చదువులుండి, శక్తి సామర్థ్యాలుండి కూడాఅవకాశాలు దొరకక వేలాది యువకులు నిరుద్యోగులుగా ఉంటే, ఆస్తిపాస్తులు పుష్కలంగా ఉన్నవారు ఉబుసుపోకకై ఉద్యోగాలకు రావటం సామాజిక అన్యాయం దీనిని తొలగించటానికి యువకులే....''

నిరుద్యోగ సమస్య మీద మంత్రి గోపాలంగారు ప్రసంగ వ్యాసం చదివేస్తున్నారు—రేడియోలో.

రింగుమేష్టరు కర్రతో పొడిస్తేతప్పని సరిగా తల ఎత్తి గాండ్రించే సర్కసు పులిలా తల ఎత్తాడు రాంబాబు.

పార్కులో నన్నా కాసేపు పడి ఉండ




నీయకుండా, ఎందుకీ రేడియోలు! ఏమిటీ శుష్క ప్రసంగాలు! వీటికంటె శుభ్రంగా ఏ బూతు కథలన్నా చదివించకూడదూ?

బోను తలుపు వేస్తే పులికి రగిలించే రిలీఫ్‌లాంటిదేదో కలిగింది రాంబాబుకి ఈ ఆలోచన రావటంతో.

మురికి గుంటలో పల్లి తల దూర్చుకు పడుకున్నట్లయింది అతని మనస్సుకి.

* * *

కల వచ్చింది రాంబాబుకి—బూతు కల!

బూతు కలలో హీరో అయ్యాడు, రాంబాబు.

అతనికి కామెడీ కలకాదు అదే గనక అయ్యుంటే, హాస్య మనస్కుంగా అతను రోడ్డు మీద దొర్లు కుంటూ పోతుండగా ఏ లారీనో వచ్చి, గుద్దేసి ఉండేది— హాయి!

సుఖాంతమయ్యే - కనీసం కలన్నా!

కల ట్రాజెడీగానే అయినా, అది కల కాబట్టి, ఆ నాడతను యింటికి వెళ్ళేప్పటికి తండ్రి అతన్ని హుషారుగా పలకరించాడు.

"ఒరేయి బాబూ! యివ్వాళ నా పాత విద్యార్థి ఒకతను కనిపించాడురా! ఆతనిప్పుడేదో పెద్ద వ్యాపారం చేస్తున్నాట్ట. నీ సంగతి చెపితే తప్పకుండా ఉద్యోగం వేయిస్తానన్నాడ్రా. వినాయకరావని. ఈ మధ్య ఎం. ఎల్. ఏ కూడా అయ్యా

దట. నువ్వీరోజే బయలుదేరి హైద్రాబాద్ వెళ్లు. నేనలా సుబ్బయ్య దగ్గరికెళ్లి డబ్బు తెస్తాను.''

.సుబ్బయ్య డబ్బు యిస్తాడు. ఈ వూళ్ళో నాన్నకు అప్పిచ్చే విశాల హృదయుడు ఆయనొక్కడే. ఆయన హృదయంకంటె విశాలంగా ఉంటై ఆయన కూతురి కళ్ళు. ఆ చీమకళ్ళ చిన్నారికి తనను మొగుడ్ని చేయగలందులకై. వియ్యంకుడికి వేసే ఎరే ఆ డబ్బు!

"మళ్ళా అప్పు లెందుకు నాన్నా? ఇవన్నీ అయ్యేపనులా ఏమన్నానా!'' ... కలలో కూడా నైరాశ్యాన్నే ప్రదర్శించాడు రాంబాబు.

''అలా అంటే ఎట్లారా? వినాయకరావు తప్పక వేయిస్తాడనే నమ్మకం నాకుంది. మరీ మరీ చెప్పాడు కూడా నిన్ను పంపమని. నీకెందుకు? నువ్వు ప్రయాణంకా.''

నాన్న! ఈ ముసలితనంలో ఎంతటి ఆవేదనకు లోనవుతున్నాడో!

ఏమైనా సరే ఈసారి ఉద్యోగం లేకుండా మళ్ళా యింటికి రాకూడదు. భీషణ ప్రతిజ్ఞపట్టాడు బూతుకల హీరో!

* * *

కొడుకు ఉద్యోగ వివరాలు కావాలిట, తండ్రికి! కాని రాంబాబు వాటినేమని వ్రాయగలడు?....

తండ్రికి లభించిన ఆనందాన్ని యెలా హరించగలడు? రాంబాబుకి 'ఉద్యోగం' దొరికింది. అందులో సందేహంలేదు.

పాపం. వినాయకరావుగారే కష్టపడి యిచ్చారు అతనికా ఉద్యోగాన్ని.

రాంబాబు జీవికకు లోటులేదు. తనవారి బ్రతుకులూ సుఖంగానే వెళ్ళిపోవచ్చు. ఇక జీవితమంటారా? తిండికోసు క్కోటానికంటే మించిన విలువ ఏముంది. దానికి?

నాన్నకేదో వ్రాసేస్తే సరిపోతుందిలే అనుకున్నాడు రాంబాబు.

* * *

ఏమిటీ ముసలి జీవి తాపత్రయం! తనకిప్పుడు ఉద్యోగం దొరికింది కాబట్టి తన పెళ్ళికూడ కళ్లతో చూడాలని ఉన్నదిట. సుబ్బయ్యగారు కూడ తొందరపడుతున్నారట. ఏమంటావని వ్రాశాడు తండ్రి.

ఏమనగలడు రాంబాబు?

ఆ చీమకన్నుల చిన్నారిని తానెలా వివాహమాడగలడు... ఇక్కడో పెదరొమ్ముల వయ్యారికి భర్తగా 'ఉద్యోగం' చేస్తున్న రాంబాబు?

అవును.... భర్త ఉద్యోగమే చేస్తున్నాడు రాంబాబు.

వినాయకరావుగారు దయతలచి అతనికిప్పించిన ఉద్యోగమే అది.

''నీకేం పర్వాలేదోయే రాంబాబూ! నీకు ఉద్యోగం దొరికేవరకు మాఇంట్లోనే

ఉండు. అమ్మా విశాలా! యితను రాంబాబని మా మేష్టారి అబ్బాయి. బి. యి. ప్యాసయ్యాడు. మన మేడమీద గదిలో ఇతనికేం కావాలో చూడమ్మా'' అని కూతురుకి అప్పగించాడు రాంబాబుని.

విశాల వార్డు అయిపోయ్యాడు రాంబాబు.

గార్డియన్‌గా ఆమె అతని సంరక్షణ భారాన్ని వహించింది. అతనికేంకావాలో కనుక్కోమన్న తండ్రి ఆజ్ఞను అతి సంతృప్తిగా నిర్వహించింది ఆమె.

రాంబాబు ఆశ్చర్యపోయాడు. తానింత ధైర్యాన్ని ఎలా చెయ్యగలిగాడు? ఒక కన్నెపిల్ల శీలాన్ని తానెలా అపహరించ గలిగాడు?

కాని అతనికి త్వరలోనే తెలిసివచ్చిన దేమిటంటే ఆ పిల్ల శీలాన్ని తాను చెడగొట్టలేదని. తననే ఆమె చెడగొట్టిందని.

* * *

''అమ్మా విశాలా! ఇకనైనా నామాట వినమ్మా. డాక్టరు దగ్గర కెడదాం రామ్మా! రాంబాబు నీకు నచ్చాడంటివిగా, అతన్ని పెళ్ళిచేసుకుంటే రేపీపాటికి మళ్లీ తల్లివౌతావు కాబట్టి ఈ సారికూడా నా మాట వినమ్మా!'' వినాయకరావు గారి అభ్యర్థన.

''వద్దు నాన్నా! నేనా బాధ భరించ లేను. రాంబాబు ఉత్త పిచ్చివాడు. అత నెలాగూ పెళ్ళికి వప్పుకున్నాడు గదా? మళ్ళీ యిప్పుడీ న్యూసెన్సంతా ఎందుకు'' కూతురి గారాబం

''సరి నీ కడుపు విషయం అతనికి తెలిస్తే బాగుంటుందా! రేపు తెలియకుండా ఉంటుందా?

''రేపటిదాకా ఎందుకునాన్నా! ఇప్పుడే చెప్పేద్దాం. నా బిడ్డకు తండ్రిగా ఉండే షరతుమీదనే అతన్ని పెళ్ళిచేసుకుందాం'' ఎన్నటికీ పడిపోని రూపాయి విలువ మీద ఆమెకున్న నమ్మకంతో షరతు పెట్టింది విశాల.

కొనఁగోలు విలువ పడిపోయిన రూపాయి కోసరం తననే అమ్మకాల పెషనులో నిలబెట్టుకున్నాడు- కలలో హీరో రాంబాబు.

విశాల ఏర్పాటుకు అతను అంగీకరించాడు. ఆమెకు భర్తగా ఉండేటట్లు. ఆమె బిడ్డకు తండ్రిగా ఉన్నందుకు నెలకింతని తీసుకునేటట్లు

''నీకు జీతమేమిటి నాయనా! ఈ ఆస్థి అంతా నీదికాదూ?''—రాచకీయం నడప బోయారు ఎం. ఎల్. ఏ. గారు.

''అలా వీల్లేదండీ! నే నిక్కడకు వచ్చింది ఉద్యోగం కోసరం. జీతం లేకుండా బత్తెం మాత్రం దొరికే ఉద్యోగ మంటే మా నాన్న బాధపడతాడు కాబట్టి జీతం ఏర్పాటు ఉండాల్సిందే'' అన్నాడు రాంబాబు.

* * *

ఉద్యోగం దొరికింది- రాంబాబుకి,

బోలెడన్ని బోనసులు అతనికా ఉద్యోగంలో లభిస్తూ ఉంటై

తన భార్యకొడుకు బారసాల పీటల మీద "ఉద్యోగి తండ్రి" గా కూర్చున్నందుకు మామగారు ఇంపాలా కారు బోనసుగా యిచ్చారు.

మనవణ్ని చూసి మురిసిపోయాడు రాంబాబు తండ్రి

"నెల తక్కువ వెధవైనా ఎంత ముద్దొస్తున్నాడురా నీ కొడుకు" అని మురిసిపోయింది రాంబాబు తల్లి.

నీ కొడుకు! అవును. 'ఉద్యోగితండ్రి కొడుకు!

తనకు ఉద్యోగం దొరికింది!

ఎన్నో బోనసులు!

రేపు విశాల బోనసుగా తనకో కొడుకునే కని యివ్వవచ్చు. ఆ మనవడు కలిగిన సంతోషం ఈమామగారు తనకో మంత్రి పదవినే కొని యివ్వవచ్చు బోనసుగా?

రాంబాబు అనుకున్నాడు. రేపు తాను కనక మంత్రి అయితే, రేడియోలో తన బూతులకథనే ప్రసంగ వ్యాసంగా చదివేస్తాడు. అంతే

ఆ విధంగా బూతు కలలో హీరో అయ్యాడు రాంబాబు అ కలలోనే అతని కొచ్చిన అనుమానం- తన ట్రాజెడీ కలలో విలనెవరో? .

* • •

" ఎన్నో త్యాగాలు చేసి వారలీ స్వాతంత్ర్యాన్ని సంపాదించారు! భార్యా బిడ్డలను, సుఖ సౌఖ్యాలను తృణప్రాయంగా ఎంచి, స్వాతంత్ర సమరాంగణంలోకి దుమికిన మహనీయులు ఎందరో! వారి స్మృతికి "

రేడియోలో మరొక ప్రసంగ వ్యాసం:

కొత్తగా బోషలోవద్ద బబ్బులిలా గర్జించింది, రాంబాబు మనస్సు....పాపాత్ములు!

ఎన్నో త్యాగాలు చేశారుట . త్యాగాలు త్యాగాలు కాదు, జీవితాలను వ్యర్థం చేసుకున్నారు. తమవారి జీవితాలను దుఃఖమయం చేశారు. భావితరాలవారికి కన్నీటిని ఖరారు చేశారు. స్వాతంత్ర్యం సంపాదించి.

కాకపోతే.... ఆ ప్రసంగ వ్యాసాలు చదివే పెద్దలకు వారు మహనీయులే. వారి "పాపాలకు" (త్యాగాలకు?) ఫలితాలను అనుభవిస్తున్నది వీరే కదా?

ఆ ఫలితాన్ని అనుభవిస్తున్న వీరా? ఆ మాత్రం ముందు చూపు లేకుండా త్యాగాలు చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించినవారా? ఎవరు రాంబాబు బూతు కలలో విలన్లు?

* • *

అపలోజియా .

మంత్రి గోపాలంగారిలా మనదేశంలో నాయకులున్నారనే ఆరోపణను చెయ్యటం లేదు, కథకుడు

మంత్రి గోపాలంగారిలా మనుషులుంటే రాంబాబులు ఎలా ఉంటారో అన్యాపదేశంగా సూచించటమే ఈ కథకుని ఉద్దేశ్యం

మరి మనదేశంలో రాంబాబులు యిలాగే ఉన్నారు కదా ...అంటారా?

యు హేవ్ సెడ్ యిట్!

# కబుర్లు

**చలసాని ప్రసాదరావు**

వెనుక యాదవకులాన్ని సర్వనాశనం చేశాక, కారణ జన్మురాలైన ఆ "ముసలం" బ్రహ్మదేవుడి దగ్గర కెళ్ళి మొరపెట్టుకుందట!

"స్వామీ! నాకు అప్పగించిన చరిత్రాత్మక కర్తవ్యాన్ని జేమ్స్‌బాండ్ నాయనమ్మలా పూర్తి చేసుకొచ్చాను. కానీ, యాదవకులం దుంప నాశనం అయినా నా దురద మాత్రం ఇంకా తీరలేదు. ఇంకెవర్నైనా చూపించండి స్వామీ! వాళ్ళ దుంప కూడా తెంపి దురద తీర్చుకు వస్తాను" అని!

అప్పుడు బ్రహ్మదేవుడు నాలుగు తలకాయల్తోనూ సీరియస్‌గా ఆలోచించి, నారదులవారి సలహా కూడా పుచ్చుకుని ఇలా సెలవిచ్చాడట!

"ఓ ముసలమా! నీవు కలియుగంలో భరతఖండంలో, హైదరాబాదు సంస్థానంలో, కింగ్ కోఠీలో జన్మించి మహా ఘనత వహించిన నిజాం నవాబుగారి దివాణంలో అల్లారు ముద్దుగా పెరిగెదవుగాక! నీవు యుక్త వయస్కురాలివగులోగా తెలుగుజాతి నానా త్యాగాలు చేసి ఏకమగుగాక! అప్పుడు నీవు తీరికగా వారికి తెగులు పుట్టునట్లు చేసి నీ దురద యదావిధిని తీర్చుకుందువుగాక!" అని వరమిచ్చి పంపేశాడట!

ఈ పురాణ గాథ నవాబుగారి పాత శాసనాలు కవిలె కట్టల్లోనే ఉన్నా దాని ప్రభావం మాత్రం మన కళ్ళముందే ఉంది గనుక అబద్ధం అనలేం.

ఇప్పటికే ఈ ముల్కీ ముసలం తెలుగు వాళ్ళ మధ్య అడపాదడపా కొన్ని చిల్లర దెబ్బలాటలు తెచ్చి పెట్టింది. అయితే ఈ సారి వచ్చిన తాజా ముసలం చిల్లర వ్యవహారం గాక స్పెషల్ ముసలంగా తయారై కూర్చుంది.

తెలుగు భాష అంటేనే వాంతులు చేసుకునేలా ద్వేషించి, తెలుగు వాళ్ళని ఘోరంగా దోచుకుని, ప్రపంచంలోకెల్లా ధనికుడుగా వెలిగిపోయిన "ముల్కీ-పిత" నిజాంనవాబు ఈ నాడు లేడు. వాడి పిడికిట్లో నలిగిపోయి తన సారాన్నంతా వాడి ఖజానాకు ధారపోసిన హైదరాబాద్

సంస్థానం ఈనాడు లేదు. కానీ, అమాయక ప్రజలు పాలిటి మునలంలా ముల్కీ-రూల్స్ మాత్రం మిగిలి ఉన్నాయి.

అలనాడు కృష్ణ, బలరామాది యాదవ లీడర్లు మునలాధికృతను మన్నించి మర్యాదగా ''జనంతో పాటే మనం'' అనుకుని అమరపురికేతెంచారు.

కానీ, ఈనాటి మన మహానాయకులు ఎత్తుల్లో, జిత్తుల్లో, టోపీలు పెట్టటంలో ఆ కుటిల కృష్ణుడిని తలదన్నిన ఘనులు. జనం తన్నుకు చస్తే కనీసం ఆ శవాల్ని పీక్కుతినేందుకన్నా మేం మంత్రులుగా బ్రతికి ఉండొద్దా! అని ప్రశ్నించగల అవతార పురుషులు. బాధ్యత ఎంత లాగినా టోపీనీ, సింహాసనాన్నీ పట్టుకుని వదలని మాదరన్‌మార్కండేయులు వీళ్ళు. నిజానికి ముల్కీ మునలాన్నిగానీ, మరేమునలాన్నిగానీ అడపా దడపా తట్టినిద్రలేపేఘనులు వీళ్లేముల్కీ రూల్‌వల్ల క్రొత్తగా ఎందరికి ఉద్యోగాలు దొరుకుతాయనేది సందేహమ్ గానీ ఆ మునలాన్నలాగే ఉండినిచ్చి, అడపా దడపా నిద్రలేపి అయినవాళ్ళం దర్నీ అలసిపోయేలా తన్నుకోనిస్తే రాజకీయ సన్యాసులకు మాత్రం కొందరికి ఉద్యోగాలూడి మరి కొందరికి ఉద్యోగాలు దొరుకుతాయనే కిటుకును తెలివైన టోపీదానులు ఏనాడో గ్రహించేశారు.

అందుకే ఇక్కడ తెలుగుజాతి అమాయకంగా తనుకు చస్తుంటే ఈ టోపీదానులు మాత్రం నిశ్చింతగా ప్రజల డబ్బుతో పుష్పక విమానాలెక్కి కురుక్షేత్ర యాత్రలు సాగిస్తున్నారు. అక్కడ అమ్మగారి ఇంట్లో వాయినాల పంపకంలో వాటాలకోసం జాతి గౌరవాన్ని, ఆత్మీయతను, భవిష్యత్తును పణంపెట్టి జూద మాడుతున్నారు.

మన ఖర్మకొద్దీ మన మహానాయకులైన ఈ టోపీదానులకు కావాల్సింది రాజకీయ నిరుద్యోగులకు ఏదోవిధంగా పునరావానమ్‌గానీ ప్రజలకు బ్రతుకుబాట చూపటంగాదు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు చూపటం అంతకన్నాకాదు.

గతంలో రెండేళ్ళపాటు ఇలాగే ప్రజల్లోని అసంతృప్తిని తెలవిగా వాడుకొని కొందరు తెలివైన వాళ్ళు పీటలు సంపాదించుకున్నారు. వాళ్ళు పీటలెక్కగానే చేసినపని తమకు ఇష్టులూ, కావల్సిన వాళ్ళూ అయిన వాళ్ళకి ఉద్యోగాలూ, ప్రమోషన్లూ ఇచ్చుకోవడమేగానీ నిరుద్యోగాన్ని రూపుమాపటంగాదు, ప్రజలకు పల్లకీ పట్టడం గాదు, ప్రజల చేత పల్లకీ మోయించుకోవడమే.

ముల్కీ-రూల్స్ అనేవి గవర్నమెంట్ ఉద్యోగాలకు మాత్రమే పరిమితం! ఈ ప్రభుత్వోద్యోగాలు ఎనుగూ బొదుగూ లేవివి. ఏటేటా క్రొత్తగా ఉద్యోగ పుష్పాలు విరివిగా పూచే కల్పవృక్షంగాదిది. మరి ఉన్న ఉద్యోగాల్లో కొన్నిం

ట్లోని ఆంధ్రుల్ని సర్కారు జిల్లాలకు పంపేసి అందులో తెలంగాణా వారిని పెట్టాక మిగిలిన నిరుద్యోగుల మాటేమిటి? వారికి ఉద్యోగాలిచ్చి ఆదుకునేదెవ్వరు? సెక్రటేరియటా? లేక పరిశ్రమలా? పాలకులను పరిశ్రమల కోసం, కొత్త ఉద్యోగాలకోసం ఎందుకు నిలదీసి అడగరు, పెట్టిన ఆ కొద్ది పరిశ్రమల్లో న్యాయమైన వాటాకోసం ఎందకు ప్రశ్నించరు? తమకు న్యాయంగా పాలకులనుండి అందవలసి ఉన్నదానిని పొందేందుకు అందరూ కలసి ఏకంగా ఎందుకు పోరాడరు?

విభజించి పాలించమనే బ్రిటి రాజనీతిని తెలివిగా ప్రయోగిస్తున్న టోపీదాసుల పీడను ఈ జాతి ఎ విరగడ చేసుకునేటట్లు?

తమ నిరుద్యోగానికిగానీ దా నికిగానీ మూలం తోటి ప్రజల ఉద్యోగులుగానీ కాదనీ తమను తినేందుకే ఉన్న ధనికవర్గం మా ననీ ఈ అమాయక జాతి ఎప్పుడు చేట్టు?

# ప్రకృతి సిద్ధమై మనకు అందుబాటులో నున్న కొన్ని వస్తువుల వుపయోగములు

## అల్లము

అల్లము కొంచెం కారముగనుండును. శ్లేష్మము, వాతము, అజీర్ణములను పోగొట్టును కొద్దిగ అల్లపు రసములో కొద్దిగ మంచి కుంకంపువ్వు కలిపి ఆ మిశ్రమములో దూదిముంచి ఏ పార్శ్వమున తలనొప్పి వున్న ఆ ముక్కులో 3, 4 చుక్కలు వేసి పీల్చవలెను. ఇలా 3 రోజులు చేస్తే పార్శ్వపు తలనొప్పి తగ్గును.

అల్లము బెల్లము సమముగ కలిపి తినిన అరిచేతులు, అరికాళ్ళు వీనిపై పొరలుగా చర్మ లేవడం తగ్గును. అల్లము పచ్చడి అరుచిని పోగొట్టి పైత్య వాతములను శమింపజేయును. ఎక్కువగా తింటే వేడిచేయునుగాన తగు మాత్రం తినవలెను

సైంధవలవణము. నిమ్మరసములో ఊరవేసిన అల్లము శ్లేష్మము, పైత్యమును పోగొట్టును. అజీర్ణమును హరించును. అల్లమునకు జ్ఞాపకశక్తిని బలపరచే గుణమున్నది. అల్లము కుమ్ములో ఉడికించి చర్మము గిసివేసి సన్నముగా ముక్కలు కోసి ఉప్పు మెత్తగ నూరి తగినంత కలిపి నమిలి మ్రింగిన అజీర్ణము. పుల్లత్రేన్పులు హరించును. కడుపును శుభ్రపరచును.


## అవిశకూర

అవిశ ఆకు కొంచెం కారముగా చేదుగా ఉండును. దీని ఆకు కూరచేయుదురు. ఆకు, లేతకాయలు పువ్వులకూర విరేచనము చేయును. ఆకురసము గవద బిళ్ళలకు పైన పూసిన అవి మానును. ఎండించిన అవిశ ఆకు ఒక గుప్పెడు ఆకు వేడనీళ్ళలో ఊరవిచ్చి ఆ నీరు పుచ్చుకొనిన సునాముఖి ఆకు కషాయము వలె విరేచనములు చేయును.

ఈ ఆకు క్రిమి సంహారి, పైత్యహారి. రేజీకటిని తగ్గించు గుణమీయాకునకు కలదు.

చాలామంది ఏకాదశి చేయు వారు ద్వాదశిరోజున అవిశపూల కూర గాని, ఆకుకూరగాని తీసికుందురు. ఏకాదశి ఉపవాసానంతరము జీర్ణకోశము దెబ్బ తిన కుండా కాపాడుటకు, క్రిమిసంహారియైన ఈ ఆకు, పూల,కూర మంచిదని పెద్దలు చెప్పెదరు. అందువల్లనే ద్వాదశి భోజనముకో, సాధారణముగా అవిశ ఆకుకూర గాని, పూలకూరగాని ఉపయోగింతురు.

# ఈనెల



# విడుదలలు

వేసవి వెన్నెలా ఎప్పుడోగాని కలసి రావు అలానే తెలుగు చిత్రాలూ టి జి. లింగప్ప సంగీతమూ "పెంపుడు కూతురు" "గాలిమేడలు" లోని లలిత లలిత సంగతం తరువాత యెన్నో యేళ్ళకు "కులగౌరవం" లో అతని సంగీతం విననోచినారు ఆంధ్రప్రజలు

అన్నింటినీ మించిన పాట సుశీల పాడిన జావళీ "ఎన్ని కలలుకన్నానురా' నారాయణరెడ్డి రచనలో లింగప్ప అభేరిలో (నగుమోము గనలేని కీర్తనరాగం) అమర్చిన వరుసలో అరుదైన అందమున్నది. ఈ రికార్డు (BOEC 5395) రెండవప్రక్కనున్న "కలగంటిని" అనే యుగళ గీతం (బాల-సుశీల) హుషారు పసందు విని చెవివిందుమాత్రం పాల-శీల గీతం "మాతృత్వంలోనే"

రమేష్‌నాయుడు సంగీతం అంటే ఒకనాడు 'దాంపత్యం" "మనోరమ" రోజుల్లో ఎందరో చెప్పుకునేవారు. "అమ్మమాట లో సంగీతం అంత స్థాయిలోనూ వుండటం గమనించి ఆనందించినవారు "జీవితం" లో రెండు రికార్డులు (BOEC 7305, 7306) నాలుగు పాటలను సాదరంగా ఆహ్వానించగలరు "తొలిరేయి' (సుశీల) తీపి. "అంతేనేమో" (శీల-రామకృష్ణ) వలపు. "చిన్నారిబాబు" (సుశీల) వాత్సల్యం "ఇక్కడే కలుసుకొన్నాము" (శీల-రామకృష్ణ) అన్నీ బాగా వున్నాయనిపించక మానవు.

జానకి కంఠం యేమీ తెలుగులో తరచు వినిపించడంలేదని విచారించేవారు "ఇదయవీణై" చిత్రంలో (తమిళం) తనూ సౌందరరాజన్ పాడిన 'ఆనందం యిన్రు ఆరంభం" అన్నపాట విని ఆ ఆనందాన్ని పొందడం ఆరంభించవచ్చు (BOEC 6244) రెండవ ప్రక్క కూడ మంచి పాట సుశీల పాడిన "పీరాశమ్" దీనికి సంగీతం అనేక జరామర చిత్ర గతశేషులైన సుబ్బరామన్ సోదరుడు శంకర్ ఉత్సాహవంతుడైన మరొక యువకుడు గణేష్

"బాలరాజు కథ" లోని 'మహాబలిపురం' (సుశీల) (BOEC 7259)పైనా "మహాకవి కాళిదాసు" లో "రసికరాజ" (లీల రాధాజయలక్ష్మి) BOEC 7862 పైనా తిరిగి విడుదల చేశారు. వీటికి సంగీతం కెవి మహదేవన్ పెండ్యాల.

"దేవుడమ్మ" "బాలభారతం' లో రికార్డులు బ్రహ్మాండంగా అమ్ముడవుతున్నవని పిల్లికబురు

సంపూర్ణ రామాయణం 'అబ్బాయిగారు- అమ్మాయిగారు' యి పి లు అద్భుతంగా తిరణాలలో చెరుకుగడల్లా చెల్లిపోతున్నవని విశ్వసనీయమైన ఖునర్ వార్త

# సరాగమాల సినిమా

## పాటల పోటీ 6

సంక్రాంతికి రూ 114-000 బహుమతులు

వీనస్ మహీజా పిక్చర్స్ **బాల భారతం**

| | |
|---|---|
| పది బహుమతులు | 420-00 |
| అదనంగా నగదు బహుమతులు | 150-00 |

సుందరం మూవీస్ **ఉరికి ఉపకారి**

| | |
|---|---|
| పది బహుమతులు | 420-00 |
| అదనంగా రెండు నగదు బహుమతులు | 150-00 |

## కొత్తనిబంధనలు గమనించి వ్రాయండి

1 చిత్రాన్ని జాగ్రత్తగా చూచి పూర్తి చిత్రంపై మీ విమర్శ ఇన్‌లాండ్ కవరులో ఒకే ప్రక్క వ్రాయాలి ఇందులో చిత్రానికి సంబంధించిన యే విషయమైనా వ్రాయవచ్చు అన్నిటి గూర్చి వ్రాయాలనే నియమం లేదు. చిత్రం కథ వ్రాయకూడదు

2 ఒక కవరులో ఒక సినిమా విమర్శే వుండాలి కవరు పైన సినిమా పేరు, దిగువ విలాసం ఇంగ్లీషులో వ్రాయాలి. కవరు వెనుక మీ పూర్తి పేరు, విలాసం వ్రాయాలి

3 ఇన్‌లాండ్ కవరు రెండవ పేజీలో (అంటే కవరు ఒంటి పొరను ఉండగా అడ్రసు వ్రాసే చోటికి యెడమప్రక్క వుండే జాగాలో) మీరు యింతకు ముందు నేను నడిపిన యే యే పోటీలలో గెలుపొందారో ఆ చిత్రాల పేర్లు వ్రాయాలి ఇలా వ్రాస్తే అందిన బహుమతులే తిరిగి అందకుండా చూడకో గలను

ముగింపు తేదీ జనవరి అయిదు. ఆ నెల 10 వ తేదీకంతా బహుమతులు (రూ 42-00 లు చేయు రికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్డ్ పోస్టు ద్వారా విజేతల కంద గలవు. ఫిబ్రవరి సంచికలో విజేతల జాబితా చూడవచ్చు

వి ఎ కె రంగారావు అడ్రసు మార్పు గమనించండి

**V A K RANGA RAO**

2, SIXTH MAIN ROAD

BHAKTAVATSALUNAGAR

Madras - 600020

# మంచి నీళ్ళు, సీమ చెంబులు

పూర్వం ప్రయాణాలు చేసేటప్పుడు బాటసారులు యిబ్బంది పడతారని చలి వేంద్రాలు నిర్మించేవారు. పుణ్యం పురుషార్థం కూడా వస్తాయనే నమ్మిక కూడా ఉండేది.

కాలం మారుతున్న కొద్దీ కలిగినవారు **కొంతమంది మరచెంబులుకొని వాటిని ఉపయోగంలోకి తెచ్చారు.**

మంచి నీళ్ళకు మరచెంబులు ఉపయోగించడం చూసి చాలా మంది వాళ్ళకే మండీ కలిగినవాళ్ళు అని గొప్పగా చెప్పుకునే వాళ్ళు కూడా. కాల చక్రం తిరుగుతున్న కొద్దీ మరచెంబులు బదులు మూతలున్న సీసాలు ప్రారంభమైనాయి. మా చిన్నప్పుడు సిగరెట్లు మా పెద్దన్నగారు కాలుస్తూ ఉండేవారు. ఆ రోజుల్లో సిగరెట్లపెట్టెల కాకితొక్కలతో గుండని బుట్టలు, సంచులు చేసి వాటికి చాలా అలంకరణ కూడా చేస్తూండేవాళ్ళం.

సిగరెట్ల డొక్కులు కావాలి కనుక మేము మా అన్నగారిని మా దగ్గరున్న చిరుతిండికి దాచుకున్న చిల్లర డబ్బులు కూడా సిగరెట్లు కొనుక్కొచ్చిచ్చి కాల్పించి రకరకాల బుట్టలు చేస్తూండేవాళ్ళం ఫలితం మాత్రం మా అన్నగారికి "చైన్‌స్మోకర్" అని బిరుదు లభించింది.

ఇంత ఎందుకు చెప్పాల్సొచ్చిందంటే మంచినీళ్ళకు ప్రయాణాల్లో సీసాలే ఉపయోగం లోనికి వచ్చాయి. ప్రతిస్కూలుకు కూడా మంచినీళ్ళు సీసాల్లో తీసుకెడుతున్నాడు ప్రక్కవాళ్ళు మంచి మంచి సీసాలుంటే మాకూ ఒకటివ్వరంటున్నారు.

సీసాలకోసం విస్కీలు బ్రాందీలుకొనలేము గదా బుట్టల అల్లికకోసం సిగరెట్ల పెట్టెలు కొన్నట్లు.

కొన్నాళ్ళు తాగుడంటే చెప్పుకోలేక పోయేవాళ్ళం. ఇప్పుడు చెప్పుకోలేకుండా ఉండలేక పోతున్నాం కూడా.

యీ మధ్య ఓ పార్టీకి పిలిచారునన్ను. నాకు మందుమీద కన్నా మంచి నీళ్ళసీసా మీద మమకారం మీద ఒప్పుకున్నాను పార్టీకి వెళ్ళడానికి. పార్టీ ప్రారంభించగానే మంచినీళ్ళకుగాను సీసా నాకే యివ్వాలని ముందుగానే షరతుపెట్టా కాని అందరికన్నా ఓ రౌండు ఎక్కువ తీసుకున్న వాళ్ళకే సీసా అన్నారు మిత్రులు. అదీ దక్కలేదు నాకు. అర్ధాంగి కూడా యింటికెళ్ళగానే నా ముఖం చూసి తాగితేతాగారు గాని సీసా అన్నా తేలేదే మండీ ప్రక్కింటి పిన్నిగారికి యిస్తానని మాటిచ్చానంది.

ఆ మాటతో నా మైకం కాస్తా విడిపోయింది.

—యీడ్పుగంటి లక్ష్మణరావు.

# సినిమా

## పూజ్యబాపూజీకి అంకితం యిస్తున్న 'కాలం మారింది' చిత్ర నిర్మాతతో గోష్టి! ప్రయోజనాత్మక చిత్రాలే మానవాళికి వెలుగు బాటలు!

**ఫిలిం జర్నలిస్టుగా పదుగురి మన్ననలను అందుకొన్న శ్రీ వాసిరాజు ప్రకాశం మమతా ప్రొడక్షన్స్ పేరిట శ్రీ బి. హనుమంతరావు సహకారంతో. శ్రీ కె విశ్వనాధ్ దర్శకత్వంలో రూపొందిస్తున్న క్రొత్త తరహా చిత్రం "కాలం మారింది" లక్ష్మీఫిలింస్ ద్వారా డిశంబరు ఒకటిన విడుదలైన ఈ చిత్రంలో ఎన్నో వింతలు. విశేషాలు వున్నాయి. ప్రతి చిత్రానికి ఒక ప్రయోజనం వుండాలన్న తలంపుతో రూపొందించబడుతున్న చిత్రం యిది. ఆ విశేషాలను. అభిప్రాయాలను ఈ ఇంటర్వ్యూలో నిర్మాత శ్రీ ప్రకాశం వివరిస్తున్నారు.**

ప్రశ్న: "కాలంమారింది" అనే పేరు బట్టిచూస్తే. ఇదొక విప్లవాత్మక చిత్రమని పిస్తోంది. నిజమా?

జవాబు: "కాలం మారింది" కేవలం విప్లవాత్మకచిత్రమేగాదుప్రబోధాత్మకమైన చిత్రంకూడా. తరతరాలుగా చరిత్రపుట్టిన రోజునుంచి. మానవాళిని ఎదిరిస్తున్న సమకాలీన సమస్య నొకదానిని తీసుకొని. ఈ చిత్రాన్ని రూపొందించడం జరుగుతోంది.

ప్రశ్న: ఏమిటా సమస్య? ఇతర వివరాలు తెలుపుతారా?

జవాబు: సమాజం ఎంత పురోగమిస్తున్నా. దేశం అభ్యుదయంవైపు



శ్రీ వాసిరాజు ప్రకాశం

ఎంత వడివడిగా నడుస్తున్నా, నేలనాలుగు చెరగులా కుల మత భేదాలన్నవి ఇంకా విషం గ్రక్కుతూనే వున్నాయి. "మానవులంతా ఒకే కులం- అందులో ఆడా మగా అన్నవి రెండే జాతులు" అన్న మూల సిద్ధాంతమే "కాలం మారింది" కథలోని సారాంశం.

ప్రశ్న: స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కులమత భేధాలకు అవకాశంలేని రాజ్యాంగం వచ్చిందిగదా? ఇంకా ఆ సమస్య ఎక్కడ వుంది?

జవాబు: రాజ్యాంగం ప్రకారం- చట్టం ప్రకారం కులమత భేధాలు లేవు. ఉండకూడదుకూడా. కాని ఆచరణలోకి వచ్చేసరికి అడుగడుగునా ఈ సమస్య తల ఎత్తుతూనేవుంది. ఆ యా కులాలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. వర్ణాంతర వివాహాలు ఎక్కడో చాలా అరుదుగదా!

ప్రశ్న: "కాలం మారింది" చిత్రానికి చక్కని యితివృత్తాన్నే ఎన్నుకున్నారు. కాని క్లబ్‌డాన్సులు. మానభంగ దృశ్యాలు మన చిత్రాల్లో ఎక్కువవుతున్న ఈ రోజుల్లో ఇలాంటి కథను ఎందుకు ఎన్నుకొన్నట్లు?

జవాబు: మమతా ప్రొడక్షన్స్ కేవలం వ్యాపారంకోసం ఆవిర్భవించలేదు. అంత మాత్రాన ఈ సంస్థ వ్యాపారం వదలి, కేవలం సంఘసేవకోసమే చిత్రాలు తీస్తున్నదనికూడా నేను అనను. కాని, తీసే ప్రతి చిత్రంలోని కొత్తదనమూ, ఒక సందేశమూ వుండాలని మా ఆశయం. అందువల్లనే యిలాంటి కథను ఎన్నుకున్నాం.

ప్రశ్న: ఇటీవలి రోజుల్లో ఎన్నో చక్కని చిత్రాలను ప్రేక్షకులకు అందజేసిన శ్రీ కె. విశ్వనాథ్ "కాలం మారింది" దర్శకులుగదా! ఈ చిత్రంలోకూడా ఆయన ఏదయినా కొత్తదనం చూపుతున్నారా?

జవాబు: తప్పకుండా! మా దర్శకులు శ్రీ విశ్వనాథ్ యువకులు, అభ్యుదయ భావాలు కలిగిన ఆదర్శవాది. తాము చెప్పదలచుకొన్న భావాలను సూటిగా, అందంగా ప్రేక్షకుని మనసుకు హత్తుకొనిపోయేలా చెప్పటంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన అభిప్రాయం ప్రకారం ఆయన యింతకాలంగా దర్శకత్వంవహించిన చిత్రాలన్నీ ఒక ఎత్తు. "కాలం మారింది" ఒక ఎత్తు. శ్రీ విశ్వనాథ్ కృషికి తలిమా సాంకేతిక నిపుణుల మేధస్సు తోడునీడగా నిలుస్తోంది. ముఖ్యంగా అభ్యుదయ రచయిత శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ రచన. దేవులపల్లి, దాశరధి ప్రభృతుల పాటలు. సంగీత సామ్రాట్ సాలూరి రాజేశ్వరరావు సంగీతం. అశోక్‌కుమార్ ఛాయాగ్రహణం. కళాధర్ కళాదర్శకత్వం. సత్యం కూర్పు యింకా ఎన్నో........ ఆయినా త్వరలో చూడబోతున్నారుగా! తినబోయేకూర రుచి ముందుగా అతిగా చెప్పటం బావుండదేమో!

ప్రశ్న: తారల ఎన్నిక విషయంలో ఎలాంటి నియమాలను పాటించారు?

జవాబు: నిజం చెప్పాలంటే- మా చిత్రంలో నటిస్తున్నవారు కేవలం తారలు మాత్రమే కారు, కళాస్రష్టలు. కళా తపస్వులు. ఆ యా పాత్రలకు అందంగా సరిపోయారు! ఉదాహరణకు- సంఘావ్ని

ఎదురించిన నేటి యువకుడిగా శోభన్ బాబు బురదలో పుట్టినా సరస్సులో అందంగా పెరిగిన పద్మంవంటి నాయికగా శారద దురాచారాలను ధైర్యంగా ఎదురించి మమత, మానవత్వాల కోసం ప్రాకులాడే గాంధేయుడుగా గుమ్మడి, ఆయన అర్ధాంగిగా అంజలీదేవి, యువతరానికి ప్రతినిధులుగా చంద్రమోహన్, గీతాంజలి, పూర్వాచారాయణ పరాయణులుగా సూర్యకాంతం, ఏ ఎండ కా గొడుగుపట్టే పెద్దమనిషిగా సాక్షి రంగారావు, అడుగడుగునా ప్రజాక్షేమంగురించి ఆలోచించే ఎం. ఎల్. ఏ. ఏకామ్రేశ్వరరావుగా అల్లు రామలింగయ్య.... ఒకరేమిటి ప్రతి నటుడు, ప్రతినటీ తమ తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు.

ప్రశ్న: ఈ చిత్రంవలన సంఘానికి ప్రయోజనం వుందా?

జవాబు: ప్రయోజనం ఏమాత్రం లేని చాలా చాలా చిత్రాలతో పోల్చి చూస్తే, "కాలం మారింది" ప్రయోజనకరమే. అయితే ఈ చిత్రం విడుదలయిన మరు నాటినుంచే దేశంలో అందరూ కుల మత భేదాలు మరచిపోతారని నేను అనుకోను. కాని యువతరంలో వెయ్యిమందిలో ఒక్కరయినా ఈ చిత్రంలోని నీతిని గ్రహించగలిగితే మా కృషి ఫలించినట్లే.

ప్రశ్న: ఇలాంటి చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తారని మీకు నమ్మకముందా?

జవాబు: ఫలానా చిత్రాలను మాత్రమే ప్రేక్షకులు ఆదరిస్తారని, ఫలానా వాటిని ఆదరించరని నియమాలు లేవు. వాస్తవానికి ప్రేక్షకులు అమాయకులు. ప్రేక్షకులకు కావలసిన వినోదాన్ని నిర్మాతలే ఆపాదించేసుకొని, రకరకాల వినోదాలను అందిస్తూ, ప్రేక్షకులను తప్పుదారిని



శోభన్ బాబు

పట్టిస్తున్నారేమోనని నా అనుమానం. కాని, ప్రేక్షకులు మాత్రం మంచి చిత్రాలను ఎప్పుడూ ఆదరిస్తూనే వుంటారు. మంచికి విలువ ఎప్పుడూ వుంటుంది

ప్రశ్న: ముగించేముందు మీరేమయినా చెప్తారా?

జవాబు: ఒకటే ముఖ్య విషయం. "కాలం మారింది" చిత్రాన్ని పూజ్య బాపూజీ చరణారవిందాల చెంత చిన్న కానుకగా సమర్పిస్తున్నాం. ఇటీవలనే బాపూజీ శతజయంత్యుత్సవాలు జరిపాము. శతజయంత్యుత్సవాలతోనే బాపూజీని, ఆయన ఆశయాలను "మరచిపోయాం" అనిపించుకోకుండా ఈచిత్రం ద్వారా ఆయన్ను మళ్ళీ మళ్ళీ తలచు తలచుకొందాం. ఆయన కృషికి, ఆయన త్యాగానికి నివాళులు అర్పిద్దాం.

## మల్లమ్మ కథ

మహాసాధ్వి 'మల్లమ్మకథ' మహోజ్వలగాధను వెండితెరపైకి అనువదిస్తున్న ఆర్. ఎస్. మూవీస్‌వారు ఇన్‌డోర్ షూటింగును ఇంచుమించుగా పూర్తిచేసుకొని అవుట్‌డోర్ లొకేషన్ శ్రీశైలంలో చిత్రీకరణను ముగించుకుని వచ్చారు.

అక్కడ స్థలపురాణానికి సంబంధించిన వివిధ శిల్పాలను, ఆలయ ప్రాకారాలను, మూలవిరాట్టులను, యింకా పరిసర రామణీయకతలను ప్రతిబింబించే దృశ్యాలను, ముఖ్యంగా హేమారెడ్డి మల్లమ్మ గుడి ప్రాంగణానికి చెందిన ప్రత్యేక ప్రదేశాలను సమగ్రంగా అన్ని కోణాల నుండి చిత్రీకరించారు.

అనేక వ్యయప్రయాసలకోర్చి ఆర్. యస్. మూవీస్ వారు ఈ చిత్రాన్ని ఆబాల గోపాలం ఆనందపరవశుల్ని చేసే మహత్తర దృశ్యకావ్యంగా తయారు చేస్తున్నారు. కొద్ది పోచ్‌వర్కుతో అతి త్వరలోనే చిత్రం అన్ని హంగులతో సిద్ధంకాబోతోంది.

చిత్రంలోని పాటలు స్వరకర్త శ్రీ ఎస్. పి. కోదండపాణి కీర్తిమకుటానికి మరో కలికితురాయి కాగలవన్న [illegible] [illegible] మరో ప్రత్యేకత.

శ్రీ ఎక్కిరాలనేని సంజీవి కూర్పు, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వీటూరి. దాసరి నారాయణరావు పాటలు: దాశరధి, వీటూరి, నారాయణ రెడ్డి, కొసరాజు వ్రాశారు. ఛాయ: ఎ. శ్రీ ఎ. ఆర్. కె. మూర్తి, శ్రీకృష్ణ, కళ: శ్రీ కుదరవల్లి నాగేశ్వరరావు;కో డైరక్టర్ శ్రీ కె. వి. రావు.

పుట్టినింటికి, మెట్టినింటికీ కీర్తి ప్రతిష్టల్ని సంపాదింపజేసే సాధ్వి మల్లమ్మగా తానెదుర్కొనే సాధక బాధకాలలో అడుగడుగునా ప్రేక్షకుల సానుభూతిని చూరగొనే విధంగా అత్యుత్తమ నటనతో జీవిస్తున్న ఊర్వశి శారదకు జంటగా నేటిమేటి హీరో కృష్ణ ఒక వైరిబాగుల వాని పాత్రలో అద్భుతంగా నటించడం మరో విశేషం.

వీరికి సహతారాగణం: గుమ్మడి, విజయలలిత, రామకృష్ణ, పద్మనాభం, రాజబాబు, [illegible] ప్రభ, ప్రభాకరరెడ్డి, రాధా [illegible]రి, రమాదేవి, నాగయ్య, హేమలత, బాలయ్య, [illegible] రాణి, [illegible] ల, యు [illegible]. బేబీ శ్రీదేవి, బేబీ సరోజ, బేబీ గౌరి మొదలగువారు—సమర్పణ: శ్రీ ఎల్. వి. భుజంగరావు నిర్మాత: శ్రీ బి. [illegible] నిర్మాణం: లక్ష్మీ ఫిలింస్.

## పెద్ద కొడుకు

ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత శ్రీ సుందర్‌లాల్ నహాతా ప్రముఖ దర్శకులు శ్రీ కె. యస్. ప్రకాశరావు దర్శక



పూర్ణ ఆర్ట్ మూవీస్ వారి ''స్త్రీ''లో చంద్రకళ, ధూళిపాళ, చంద్రమోహన్, శేషగిరిరావు, సాయి కుమారి.

త్వంలో శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్ పతాకం క్రింద నిర్మిస్తున్న ''పెద్దకొడుకు'' చిత్రం షూటింగు కార్యక్రమం పూర్తిచేసుకుని ఎడిటింగ్ టేబులు చేరుకుంది.

పిల్లల్ని తీర్చిదిద్దవలసిన పెద్దలే తప్పు చేస్తే ఆ పెద్దల్ని సక్రమమార్గంలో పెట్టటానికి పిన్నలు చేసే భగీరథ యత్నమే 'పెద్దకొడుకు'.

పెద్దమనుషుల బురఖాతో తిరిగే ఘరానా వ్యక్తుల జీవితంలో దాగివుండే నగ్న సత్యాలను వెలికితెచ్చే చిత్రం ''పెద కొడుకు''

హృదయాన్ని ఆకట్టుకునే ఇతివృత్తం. గంభీరమైన సన్నివేశ నిర్మాణం అపూర్వమైన పాత్రపోషణతో నిండి, అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించబడింది ''పెద్ద కొడుకు''

శోభన్‌బాబు, నాగభూషణం, నాగయ్య, వివేకానంద్, కాంచన, యస్. వరలక్ష్మి, జయ, రమణారెడ్డి మొదలగువారు నటీనటులు.

సాంకేతిక నిపుణులు: రచన సముద్రాల. పాటలు సి. నారాయణరెడ్డి. సంగీతం ఆదినారాయణరావు. కెమేరా శ్రీకాంత్. ఆర్టు బాబు. ఎడిటింగ్ ఎస్. బి యస్. కృష్ణ. అసోసియేట్ డైరెక్టర్స్ రాఘవేంద్రరావు, ప్రకాశరావు. నిర్వహణ రామ్‌దొరై. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మధుభాయ్ పటేల్.

దర్శకత్వం కె. ఎస్. ప్రకాశరావు.

నిర్మాతలు శ్రీ కాంత్ నహతా. శ్రీకాంత్ పటేల్.

విడుదల రాజశ్రీ.

## కళావాహిని

అక్టోబర్ 29 శుక్రవారం, ఎబట్స్బరీ ఈ మహానగరంలో ఉన్న తెలుగు వారితో క్రిక్కిరిసిపోయింది. దానికి కారణం కళావాహినివారి ప్రథమవార్షికోత్సవం పెద్ద ఎత్తున జరగటమే. చక్కని విద్యుద్దీపాలంకరణతో సుమారు రెండు వేలపైన వచ్చిన జనసమూహంతో ఒక భారీ ఎత్తున జరిగిన పెళ్ళికన్న సందడిగా ఈ ఫంక్షన్ జరిగింది.

పార్లమెంటు సభ్యులు శ్రీ వి. శంకరగిరి ఆనాటి కార్యక్రమానికి అధ్యక్షత వహించి, తెలుగు సంస్థల అవసరమునాటియొక్క ఉద్దేశాలను గురించి ఉపన్యసించారు.

తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షాగారి సతీమణి శ్రీమతి మధుబేన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కళావాహినివారు ప్రచురించిన ముచ్చటైన సావనీర్ (ప్రథమ వార్షిక సంచిక)ను విడుదల చేశారు. శ్రీమతి మధుబేన్ షా

వారి ఉపన్యాసంలో పిల్లలు చదువుల ప్రాముఖ్యత. అటువంటి విద్యాసంస్థలో నడిపించగలిగే కళావాహినివంటి సంస్థల ఆవశ్యకతగురించి ఉద్ఘాటించారు.

కళావాహిని అధ్యక్షులు శ్రీ బి కష్ణ మూర్తి వచ్చిన అతిధులకు స్వాగతం చెబుతూ, సంస్థ కార్యకలాపాలను వివరించారు

నాటి మధ్యాహ్నం 3-30 కి. శ్రీ డేనియల్ మాజిక్ ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమైనది. ఆ నాటి సాయంకాలం పద్మశ్రీ వేదాంతం సత్యనారాణ శర్మగారి ''ఉషాపరిణయం'' కూచిపూడి నృత్య నాటికను రసవత్తరంగా ప్రదర్శించారు రోలింగ్ బీట్స్, మద్రాసు వారు తమ వివిధ వాయిద్యాలతో బహుభాషలలో పాటలుపాడి, ప్రేక్షకుల మన్ననలను పొందారు ఆ నాటి కార్యక్రమం శ్రీ పి. మోహనరావు వందన సమర్పణతో ముగిసింది. గత సంవత్సరముగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను మద్రాసు మహానగరంలోని తెలుగు ప్రజానీకానికి అందించి ఘనతవహించిన కళావాహిని వారికి వారి ప్రథమ వార్షిక సందర్భముగా జ్యోతి శుభాకాంక్షలు.

## శా ర ద

అన్నపూర్ణా పిసీ ఎంటర్‌ప్రైజస్ నిర్మాత శ్రీ పి. రాఘవరావు. శోభన్ బాబు, శారద నాయకా నాయకిలుగా శ్రీ



వాణిశ్రీ సమర్పించిన రవిరాజ్ ప్రొడక్షన్స్ వారి ''మరపురాని తల్లి'' లో లక్ష్మి, వాణిశ్రీ.

కె. విశ్వనాధ్ దర్శకత్వంలో నిర్మిస్తున్న ''శారద'' చిత్రం తాలూకు షూటింగ్ కార్యక్రమం ప్రసాద్ స్టూడియోలో ప్రారంభమై మొదటి షెడ్యూలు పూర్తయింది.

ఒక హీరోయిన్ పేరుతో, అదే పేరుతో తయారవుతున్న కథ తెలుగు చిత్రం "శారద".

తామరాకుమీద నీటిబిందువు లాంటిది స్త్రీ జీవితం. సూర్య కిరణాలు ప్రసరించి ఆ బిందువే ఇంద్రధనస్సు రంగులతో ప్రకాశించనూ వచ్చు- లేదా గాలి తాకిడికి చెదిరిపోనూవచ్చు.

కరుణరస ప్రధానమైన యితివృత్తం ఆధారంగా నిర్మిస్తున్న "శారద" చిత్ర

ములో ఊర్వశి శారద టైటిల్ రోల్ నిర్వ హిస్తున్నారు.

ప్రారంభించినరోజునే తుదిషెడ్యూల్ కేదీకూడా నిర్ణయించి ఆ ప్రకారం నిర్వి రామంగా షూటింగ్ జరిపి జనవరి నాటికి చిత్రం పూర్తిచేయటానికి టైం టేబుల్ ఏర్పాటుచేసుకుని సెట్స్‌మీదకు వెళ్ళారు.

శోభన్‌బాబు. శారద. జయంతి. రాజ బాబు. సత్యనారాయణ. అల్లు రామలిం గయ్య. రావు గోపాలరావు ప్రధానభూమి కలు నిర్వహిస్తున్నారు.

సుప్రసిద్ధ రచయిత శ్రీ బొల్లిముంత శివ రామకృష్ణ సంభాషణలు సమకూర్చగా శ్రీ చక్రవర్తి శ్రవణానందకరమైన సంగీతం సమర్పిస్తున్నారు. కెమెరా జి. కె రాము, ఎడిటింగ్ అంకిరెడ్డి, కళ కుదరవల్లి నాగేశ్వరరావు. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ డి. కోటేశ్వరరావు; అసో సియేట్ డైరెక్టర్ అప్పారావు.

దర్శకత్వం: కె. విశ్వనాధ్. బి.యస్సీ

నిర్మాత: పి. రాఘవరావు.

విడుదల: జ్యోతి.

## జీ వి త ం

కొందరికి పడ్డించిన విస్తరి 'జీవితం' మరికొందరికి మెతుకు మెతుకు పై పోరాటం 'జీవితం' కొందరికి ఇంద్ర ధనస్సులా కనిపిస్తుంది 'జీవితం' మరి కొందరికి ప్రతి క్షణం ప్రాణసంకటం 'జీవితం' కొందరికి నందనవనమైన 'జీవితం' మరికొందరికి ముళ్ళ కిరీటం. తరచిచూస్తే జీవితమే ఒక కన్నీటికడలి. మౌనంగా భరించేవారు కొందరైతే బాహాటంగా బాధ అనుభవించేవారు మరి కొందరు.

మానవ జీవితంయొక్క వివిధ పరి ణామాలకు అద్దంపట్టి చూపించే చిత్రం శ్రీధర్ ప్రొడక్షన్స్ వారి "జీ వి త ం" నిర్మాతలు శ్రీ సూర్యచంద్రరావు. గిరి బాబులు ప్రముఖ దర్శకులు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో అపూర్వంగా చిత్రిస్తున్న చిత్రం "జీవితం". ఆంధ్ర ప్రదేశ్ ఔట్‌డోర్‌లో చిత్రీకరించవలసిన రెండు పాటలు, కొద్ది ప్యాచ్‌వర్కు మినహా మిగతా చిత్రం పూర్తయింది.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి పి. ఆనందారామం వ్రాసిన 'ప్రేమసూత్రం' నవల ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రతి జీవితానికి ఒక ప్రతిబింబం

నటీనటులు: శోభన్‌బాబు కృష్ణం రాజు కె. వి చలం, శారద, జయంతి నిర్మల, విజయభాను మొదలగువారు.

సాంకేతిక నిపుణులు: మాటలు భమి డిపాటి రాధాకృష్ణ, సంగీతం రమేష్ నాయుడు, కెమెరా జే. సత్యనారాయణ. కూర్పు కె గోపాలరావు ఆర్ట్ మోహన అసోసియేట్ డైరెక్టర్ కె. రాఘవేంద్ర రావు.



శ్రీధర్ ప్రొడక్షన్స్ "జీవితం"లో శోభన్‌బాబు, జయంతి.

---

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు.

నిర్మాతలు: సూర్యచంద్రరావు. గిరిబాబు.

విడుదల: లక్ష్మీ ఫిలింస్.

## "రామరాజ్యం"

రామా విజేతా వారు నాలుగవ కానుకగా సమర్పిస్తున్న "రామరాజ్యం" చిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తి అయినాయి. ఇక ప్రేక్షకులకి, రామరాజ్యానికి మధ్య అడ్డు ఎడిటింగ్, రీ రికార్డింగ్ మాత్రమే. వీటిని కూడా పూర్తి చేయించుకుని సాధ్యమైనంత త్వరలో ఆంధ్ర ప్రేక్షక లోకానికి అందించడానికి నిర్మాత శ్రీ కె. ఎ. ప్రభాకర్ సర్వసన్నాహాలు చేస్తున్నారు.

కళాత్మకము, రసాత్మకము, సంగీతాత్మకంగా అభ్యుదయ దర్శకులు శ్రీ

కె బాబూరావు. రూపొందించిన యీ చిత్రం మామూలు తరహా చిత్రాలకు భిన్నమైన యితివృత్తంలో తెలుగు చలన చిత్ర కళారంగంలోనే ఒక వినూత్నమైన మార్గాన్ని తొక్కి, పాతకు స్వస్థి చెప్పి నవ్యతకు నీరాజనాలు అర్పించనున్నది. ఒక విధంగా దర్శకులు బాబూరావు అభ్యుదయానికి మార్గదర్శకులు కానున్నారు.

ఈ చిత్రంలో జగ్గయ్య, రంగారావు, గుమ్మడి, చంద్రమోహన్, రాజబాబు, అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి, నూతన నటుడు శరత్‌బాబు, సావిత్రి, చంద్రకళ, రోజారమణి తదితరులు నటిస్తున్నారు.

మాటలు: భమిడిపాటి. సంగీతం: ఘంటసాల. కెమెరా: మాధవ్ బుల్‌బులే. దర్శకత్వం: కె. బాబూరావు. నిర్మాత: కె. ఎ. ప్రభాకర్. రిలీజ్: లక్ష్మీ ఫిలింస్.

విశ్వభారతి ప్రొడక్షన్స్ వారి

'ప్రొడక్షన్ నెం-1'

హైదరాబాద్ సారధీ స్టూడియోలో ఆంధ్ర ప్రేక్షకుల-హృదయాధినేత, నట సామ్రాట్ పద్మశ్రీ నాగేశ్వరరావు కథా నాయకుడుగా విశ్వభారతివారు నిర్మిస్తున్న సముజ్వల సాంఘిక చిత్రం మూడు షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది.

---

## జ్యోతి సరాగమాల పోటీ (4) విజేతల జాబితా

### వింత దంపతులు

1. పి. బి. సుందరరెడ్డి, విజయవాడ 2. జి. రామచంద్రయ్య, తిరుపతి, 3. ఎస్. సత్యనారాయణ, పిఠాపురం 4. డి. సత్యనారాయణమూర్తి, పిఠాపురం 5. కె. మురళి, కాకినాడ 6. ఎం. సుబ్రహ్మణ్యం, తిరుపతి 7. కె. సీతారామయ్య, తెనాలి 8 ఎం. ప్రభాకరరావు అరసవిల్లి.

### శభాష్ పాపన్న

1. జె. ఆర్. ఎస్. శాస్త్రి, నంద్యాల 2. వై. ఆదిశేషయ్య, విద్యానగర్ 3. జి. బ్రహ్మానందశాస్త్రి, విశాఖపట్నం 4 కె. సాయిబాబు, నడిగుంటపాలెం 5. బొడ్డు రమణి హైదరాబాదు. 6. జి తమ్మిరాజు, పిఠాపురం 7. హెచ్. మునివెంకటప్ప, తిరుపతి 8. ఆర్. గోపాలరావు, కాకినాడ 9. పి. ఎం. పి. నారాయణరావు, నెల్లూరు 10. కె. జి. స్వర్ణకుమార్ భీమవరం

### కలవారి కుటుంబం

1. ఉషామహేశ్వరి, విజయనగరం 2. బి ఆర్. విజయలక్ష్మి, బెల్గాం 3. వై. కె మూర్తి, విజయవాడ 4. పి. జయలక్ష్మి, హైదరాబాదు.